# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూలై 6, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III సంబరు -- 5

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 15

**TUESDAY, THE 6th JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- III No. - 5**

15 - Ashada , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పదకొండవ రోజు )

మంగళవారము, జూలై 6, 2004

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**6-7-2004**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. సభా కార్యక్రమము

---------

## సభా కార్యక్రమము

**MR.SPEAKR:** I have received three Adjournment Motions i.e. first one given notice of by Sri N.Narsimhaiah and others regarding agitation by the SC, ST and BC students for want of new admissions in their hostels due to less number of seats and lack of facilities and insufficient financial aid - is disallowed. Second one given notice of by Sri G. Kishan Reddy regarding agitation among the farmers for non-supply of seeds on subsidy and lack of sufficient rains thereby they are put to huge losses - is disallowed and third one given notice of by Sri Ch. Rajeshwara Rao and others regarding hardships faced by the farmers due to severe prevailing drought conditions in the State - is also disallowed. I request all of you to please come in a different, so that I will definitely allow you to speak.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్) : అధ్యక్షా, మాది ఒక చిన్న సబ్‌మిషన్. దయచేసి ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రి గారు సభలోనే వున్నారు కాబట్టి సభ ద్వారా ప్రభుత్వానికి నోటీసు వెళుతుంది, ప్రయోజనం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : అధ్యక్షా, అనావృష్టి పరిస్థితులు రాష్ట్రాన్ని కుదిపి వేస్తున్నాయి. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాలుగు సంవత్సరాల క్రితం నిర్ణయించిన సీట్లు బి.సి. కులానికి చెందిన పిల్లలకు సరిపోవడం లేదు. వీరందరూ వ్యవసాయ కుటుంబాలకు, వ్యవసాయ కూలీలకు సంబంధించిన వారని తమరికి కూడా తెలుసు. దాదాపు ఏ ఫాంలో వచ్చినా మీరు అలౌ చేయడం లేదు. దయచేసి ఈ ఇష్యూలో రెండు నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : I request you to please come in a different form, I will allow you to speak.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు ధరలు ఎంతగా పెరిగాయో ఆర్థిక మంత్రిగారికి తెలుసు. ఇది చాలా ప్రధానమైన సమస్య.

మిస్టర్ స్పీకర్ : ఈ చర్చకు మీరు వేరే ఫాంలో వస్తే నేను అనుమతిస్తాను. ఈ రోజుకు అజెండా ఆల్‌రెడీ ఫైనలైజ్ అయింది. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం వుంది. ఈ రోజు బడ్జెట్ పైన, డిమాండ్స్ పైన చర్చ వుంటుంది. తరువాత 304 నోటీస్‌లు వున్నాయి. దయచేసి కూర్చోండి. ప్రధానమైన సమస్య కనుకనే మీరు వేరే ఫాంలో రండి, నేను మిమ్ములను ఎలౌ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ ఇష్యూ పైన ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

MR. SPEAKER : You please come and meet me in my chambers. We will find a way out to solve the problem. నేను ఇది చర్చకు వచ్చే విధంగా చూస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, బి.సిల మీద ప్రత్యేక చర్చ ఈ సభలో జరగాలి. సమస్య మీద సభలో చర్చ జరగడం కోసం మీరు అనుమతించాలి.

మిస్టర్ స్పీకర్ : ఇది ప్రశ్నోత్తరాల సమయం. ప్రతి రోజూ 10,15 నిమిషాల సమయం దీనికే పోవడం వలన ప్రశ్నోత్తరాలకు సమయం సరిపోక ఇబ్బంది అవుతుంది. ముఖ్యమైన ప్రశ్నలు పోతున్నాయి. ఓజ్షీఛీజూడ్ఠుజ్పు డౌఊు ట్ఙు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య కనుక దీనిపై ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. రాష్ట్రంలో కరువు వచ్చినందువలన పిల్లలు చదువుకోలేకపోతున్నారు. దయచేసి మా బాధను అర్థం చేసుకోండి. ఒకే ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. ప్రభుత్వం నుండి ఈ సమస్యకు సంబంధించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి అంతకంటె మాకేమీ

అవసరం లేదు. ప్రజలకు వున్న సమస్యలలో ఇది చాలా ముఖ్యమైనది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు చాలా మంది వున్నారు.

శ్రీ ఈ. దయాకర్ రావు (వరదన్నపేట): అధ్యక్షా, రాష్ట్రంలో కరువుకి సంబంధించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : వ్యవసాయ రంగముపై డిమాండ్స్ వున్నందున వాటిపై చర్చ కొనసాగుతుంది. మీరు మాట్లాడవచ్చు. I told you already. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన సమస్య కావున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. మీరు చెప్పింది నేను వింటాను.

MR. SPEAKER : Kindly take your seat. ఈ రోజు వ్యవసాయ రంగానికి సంబంధించిన డిమాండ్స్ వున్నాయి. దానిలో మాట్లాడండి. వ్యవసాయ రంగము గురించి మాట్లాడండి. Demands are very important. బడ్జెట్ ఎలొకేషన్‌లో మాట్లాడే అవకాశం వుంటుంది. I wil inform you. మీరు వేరే ఫాంలో రండి నేను అనుమతిస్తాను. దయచేసి కూర్చోండి. I will find a way out to solve the problem. ఇక్కడ మనం ప్రొసీజర్స్ ప్రకారం నడవాలి. నోముల నర్సింహయ్య గారు, డిమాండ్స్‌లో ప్రతి ఒక్క శాఖపై చర్చ జరుగుతుందనే విషయం మీకు బాగా తెలుసు. ముఖ్యంగా take it up there. బడ్జెట్ వేరే, స్టేట్‌మెంట్ వేరే అంటే ఇబ్బంది అవుతుంది. ఎజెండా చాలా వున్నందున దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, దయచేసి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : ప్రతిరోజూ 15,20 నిముషముల పాటు We are loosing the time. 9.30 కాగానే సింగిల్ సప్లిమెంటరీస్ వున్నాయి. మరలా వీటన్నింటిని పోస్ట్‌పోన్ చేయడమవుతుంది. మీ అవసరాన్ని, మీ అభిప్రాయాన్ని మీరు తెలిపారు. మీ అందరికీ నేను చెప్పేదేమిటంటే I will find a way out to solve the problem. అడ్జెర్న్‌మెంట్ మోషన్‌లో మీరు వస్తే చర్చకు అనుమతించము. ఈ సమస్య పరిష్కారానికి వేరే మార్గంలో రండి నేను అనుమతిస్తాను. This is not proper. If this is the situation, then I will have to re-look at the Adjournment Motions because every day you are wasting the important time of the House.

ఉ.8.40

మిస్టర్ స్పీకర్: ఈ విధంగా రోజూ మన టైం వేస్ట్ అవుతుంది. క్వశ్చన్ అవర్ చాలా ముఖ్యమైనదని నేను చెబుతున్నాను. Question Hour has to be completed. ఉ. 9.30 కాగానే మళ్లీ సింగిల్ సప్లమెంటరీస్ ఉంటాయి. వాటిని మళ్లీ పోస్ట్‌పోన్ చేయడం. ఇదంతా బాగుండదు. This is not good . Each Member has its own priority. We have to go by the procedure. We have to complete the business already decided.

శ్రీ నోముల నర్శింహయ: అధ్యక్షా, నా సబ్‌మిషన్ ఒక్కటే సార్. మీరు నాకు మైక్ ఇవ్వకపోయినా ఫరవాలేదు. ఒక్కటి వినండి సార్.

MR. SPEAKER: I am sorry. This is not done. Please take your seats. We will finalize it. కరువు పైన, అడ్మిషన్స్ పైన, సబ్సిడీల పైన ఎలా డిస్కస్ చేయాలనేది we will find a way out for this and bring it to the notice of the House. Please take your seats.

(అంతరాయం)

I have to get on the Question Hour. Your point is well taken, your point is well made. ఇప్పటికే మనం పది నిమిషాలు కోల్పోయాము. ఇది మంచి పద్ధతి కాదు. ప్రతి ఒక్క సమస్య ఇక్కడ ఇంపార్టెంట్. అది ముఖ్యమైనది, ఇది ముఖ్యమైనది కాదు అనేది లేదు. అన్ని సమస్యలు చర్చించాలి, వాటిని ఒక పద్ధతి ప్రకారం చర్చించాలి, రూల్స్ అండ్ ప్రొసీజర్ ద్వారా చర్చించాలి.

(అంతరాయం)

You have to come in a right form.

శ్రీ ఇ.దయాకర్ రావు: అధ్యక్షా, ఇది రైతుల యొక్క సమస్య.

మిస్టర్ స్పీకర్: అది కూడా ముఖ్యమైనదే అని నేను చెబుతున్నాను కదా!

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, ఆత్మహత్యలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్: ఈరోజు అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి, వాటిలో మీ డిమాండ్స్ ఏమైనా ఉంటే చెప్పండి. రెండు గంటలయితే డిమాండ్స్ స్టార్ట్ అవుతాయి. This is not proper. Please take your seats.

శ్రీ నోముల నర్సింహయ్య: ఒక్క నిమిషం సార్.

MR. SPEAKER: I am sorry, I can't allow.

(అంతరాయం)

Rule is applicable for everyone, procedure is applicable for everyone. ఎవరికీ ఎగ్జెంప్షన్ లేదు. క్వశ్చన్ అవర్ తీసుకుందాం. I will find a way out for this. మీరు అడిగిన దానిని ఏ విధంగా చర్చించాలో మార్గాన్ని చూపించి మీకు సలహా ఇస్తాను.

(అంతరాయం)

Kindly take your seats.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈరోజు అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి. ప్రస్తుత విషయం అగ్రికల్చర్ డిమాండ్స్ మీద మాట్లాడదగిన అంశం. దయచేసి వాళ్లను అప్పుడు మాట్లాడమనండి. ప్రభుత్వం కూడా రైతాంగానికి తోడ్పడాలని తీవ్రమైన ఆలోచనలో ఉంది తప్ప తప్పించుకొని వ్యవహించాలని కాదు. మరొక రోజు అయితే ఆలస్యం ఉంది, ఇంకొక ఫార్మ్‌లో రావాలి అనుకోవచ్చు. ఈరోజే డిమాండ్స్ ఉన్నాయి కాబట్టి దయచేసి వారు ఆలోచించి డిమాండ్స్ మీద మాట్లాడమనండి. తప్పకుండా గవర్నమెంట్ వైపు నుండి సరైన సమాధానం కూడా వస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఒక్క విషయం.

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, మీరు ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థుల అడ్మిషన్స్ గురించి ఏదైతే మాట్లాడాలనుకుంటున్నారో దాని గురించి నా దగ్గరకు రండి, I will find a way out for this. I will definitely allow it.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: Kindly take your seats. ఎట్లాగో ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి కదా!

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.చే కన్సల్‌టెంట్ల నియామకం

ప్రశ్న నెం.81(266)

సర్వశ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట), ధర్మాన కృష్ణదాస్(నర్సన్నపేట్), సామినేని ఉదయభాను(జగ్గయ్యపేట), తాడిసెట్టి వెంకటరావు(గుంటూరు-11), ఎరాసు ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు) – గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్రంలోని తమ ఆస్తులను అమ్మడానికి కన్సల్‌టెంట్లను నియమించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి?

**రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి)**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, ఆర్.టి.సి యాజమాన్యం వారు రాష్ట్రంలో ఉన్న ఖాళీ స్థలాలను, వారికి విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు సిటీలలో ఉన్న మూడు వందల కోట్ల స్థిరాస్తులను అమ్మాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా స్థిరాస్తులను అమ్మితే ఆర్.టి.సికి ఉన్న గుడ్‌విల్ కూడా పోయి ఇంకా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఆర్.టి.సి నష్టాలలో ఉందని, ప్రభుత్వం లాభల బాటలోకి తీసుకురావాలనే ఆలోచనతో ఉన్న తరుణంలో ఆస్తులను అమ్మడం సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. అవసరమైతే ఎల్.ఐ.సి, వేరే ఇతర సంస్థలలో తక్కువ వడ్డీతో ఆర్.టి.సిని లాభాలలోకి తీసుకురావాలి. అంతేకాకుండా మినీ బస్సులను తీసుకొని ఇన్వెస్ట్‌మెంట్‌ని పెంచి, అవసరమైతే సిబ్బందిని కూడా పెంచాలి తప్ప కన్సల్టెంట్ ద్వారా

ఆస్తులను అమ్మాలని నిర్ణయించడం సరైన పద్ధతి కాదు. ఉన్న ప్రధాన కార్యాలయాన్ని కూడా అమ్మాలని నిర్ణయించడం జరిగింది. దీనికి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి: అధ్యక్షా, ఆస్తులను అమ్మడానికి కన్సల్టెంట్‌ను నియమించారా! అంటే మంత్రి గారు నో అని చెప్పారు. కోట్లాది రూపాయలున్న ప్రయారిటీస్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి ఉంది. ఉదాహరణకి రాణిగంజ్‌లో 3.5 ఎకరాలు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ అండ్ క్వార్టర్స్‌కి 13.95 ఎకరాలు, విశాఖపట్నంలో 1.85, ఎన్.టి.ఆర్ బస్‌స్టాండ్‌కి 1.15, గౌలీగూడాకి 4.5 , హాస్పిటల్‌కి 0.03, విజయవాడ లో 5 ఎకరాల 30 సెంట్లు ఈ విధంగా కోట్లాది రూపాయల ల్యాండ్స్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఉన్నాయి. వీటిని అమ్మడానికి కన్సల్టెంట్స్‌ని పెట్టారా అంటే లేదని మంత్రి గారు చెప్పారు, సంతోషం. స్థలాలు అన్యాక్రాంతం జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? డెవలప్‌మెంట్ పర్పస్‌కి ఉపయోగించుకోకపోతే వేరే రకంగా ఉపయోగించుకోడానికి ఏమైనా ఆలోచనా ఉందా! కన్సల్టెంట్‌ని నియమించి ఉంటే, ఏ బేసిస్ మీద నియమించారు? చాలా చోట్ల ఇటువంటి ప్రయారిటీస్ ఉనాయి. 30 ఏళ్లు 40 ఏళ్లు లీజ్‌కి ఇస్తున్నారు. మల్టీప్లెక్స్‌లు కట్టాలని, కొంతమంది లాభం చేయాలనే ఉద్దేశ్యంతో కన్సల్‌టెంట్స్‌ని పెట్టి ఉంటే వారిని ఏమి చేయదలచుకున్నారు?

శ్రీ ఎం.ఏ. గఫూర్(కర్నూలు): అధ్యక్షా, ల్యాండ్స్‌ని అమ్మడానికి కన్సల్టెంట్స్‌ని పెట్టారా అంటే లేదని మంత్రి గారు జవాబు చెప్పారు. కాని, కన్సల్టెంట్స్‌ని పెట్టారని, వారు అమ్ముతున్నారని ప్రచారం జరుగుతుంది. అమ్మడానికి కాదని ప్లీ తీసుకుంటే లాంగ్‌టర్మ్ లీజ్ మీద ముప్పై సంవత్సరాలు లీజ్‌కి కొన్ని ప్రయారిటీలను సెలక్ట్ చేసారని కొంత మంది వ్యక్తులను సిక్ చేసారని తెలియవస్తుంది. అది వాస్తవమా! ఆ రకంగా లాంగ్‌టర్మ్ లీజ్‌కి ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా, ఆర్.టి.సికి ఉందా?

శ్రీ సిహెచ్. వెంకట్‌రెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, ఆర్.టి.సి ఆస్తులను అమ్మడానికి ఎలాంటి ప్రతిపాదన లేదని మంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం. ఆర్.టి.సి బస్ స్టాండ్స్, డిపోలు పబ్లిక్ ప్లేసెస్‌లో, కూడలిలో ఉన్నాయి. ఇవి అన్యాక్రాంతం అవుతున్నాయి. చాలా చోట్ల ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఇట్లాంటి చోట్ల వాటిని కాపాడడానికి, ప్రయారిటీస్‌ని సంస్థ ద్వారానే స్వాధీనం చేసుకోడానికి ఫినిషింగ్ కాంపౌండ్స్ లాంటివి పెట్టుకొని, షాపింగ్ కాంప్లెక్సులను కట్టడానికి, ఆర్.టి.సి సంస్థలను రక్షించుకోడానికి ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉందా!

శ్రీ జె. రత్నాకర రావు(బుగ్గారం): అధ్యక్షా, గత ప్రభుత్వంలో మా దగ్గర పోలీస్ క్వార్టర్స్ కట్టే ప్లేసులో ఒక బి.జె.పి కార్యకర్తకు పెట్రోల్ పంప్ శాంక్షన్ చేసి ఇవ్వాలని చెప్పారు. మేము అక్కడ అబ్జెక్షన్ పెడితే ఆర్.టి.సి స్థలంలో నుండి ఒక ఎకరం 75 ఏళ్లు, 99 ఏళ్లు లీజుకు ఇవ్వమని చెప్పారు. దానిని ఏమి చేశారు?
ఉ.8.50.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డిః అధ్యక్షా, ఆర్‌టిసి ఆస్తులను అమ్మే ప్రసక్తే లేదని నేను స్పష్టంగా చెప్పాను. గౌరవ సభ్యులు ప్రతాపరెడ్డిగారు ఐదు స్థలాల గురించి చెప్పారు. ఏడు స్థలాలను ఐడెంటిఫై చేసి వాటిని అన్యాక్రాంతం కాకుండా విలువైనటువంటి , వాణిజ్యమునకు అనువైన స్థలాలనే ఉద్దేశ్యంతో రాణిగంజ్, ముషీరాబాద్, వైజాక్, ఎన్‌టిఆర్ బస్ స్టేషన్, సిబిఎస్ బస్ స్టేషన్, తార్నాకా, విజయవాడలను బిఒటి స్కీమ్ క్రింద అభివృద్ధి చేయాలని తద్వారా అన్యాక్రాంతం కాకుండా ఉండడానికి , ఆదాయాన్ని పెంచడానికి వీలు పడే విధంగా కన్‌సల్టెంట్సును నిమించడం జరిగింది. ఆరుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. క్వాలిఫైడ్ కన్‌సల్టెంట్సును నియమించడం జరిగింది. టెండర్లలో దేశ వ్యాప్తంగా పాల్గొన్నారు. రాణిగంజ్‌కు సంబందించి 30 మంది పాల్గొంటే దానిలో ఆర్కిటెక్ట్స్ అసోసియేషన్ సికింద్రాబాదువారికి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ క్వార్టర్స్, ముషీరాబాద్‌ను క్యాపిటల్ ఫార్చ్యూన్ ఆర్కిటెక్ట్స్ వారికి వైజాక్‌కు సంబందించి జోసఫ్ జార్జ్ కేరళ వారికి, ఎన్‌టిఆర్ బస్ స్టేషన్‌ను, జోసఫ్ జార్జ్, కేరళ వారికి, సిబిఎస్ ను జోసఫ్ జార్జ్ కేరళ వారికి, తార్నాకాను శక్తి అసోసియేట్స్ చెన్నై వారికి ఇవ్వడం జరిగింది. విజయవాడకు సంబందించి

టెండర్ డ్రాప్ చేయడం జరిగింది. దీనిలో ఎవరికీ సందేహం ఉండవలసిన అవసరం లేదు. డెవలప్ చేసిన తరువాత చక్కని కాంప్లెక్సు, రాణిగంజ్‌లో సినిమా థియేటర్, సముదాయం, షాపర్స్ స్టాప్‌లాంటి సముదాయం కట్టడానికి అనువైన సముదాయమని నివేదిక సమర్పించడం జరిగింది. ఎంటర్ ప్రెన్యూర్స్ ఐదుగురు ఆసక్తి కనపరిచారు. ఇతర చోట్ల కూడా అదేవిధంగా పిలవడం జరిగింది. వీటి విషయంలో త్వరలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆస్తులను అమ్ముతామనే అనుమానం ఎవరికి ఉండవలసిన అవసరం లేదు.

శ్రీ జె.రత్నాకర్ రావుఃపెట్రోల్ బంక్ గురించి చెప్పారు. పెట్రోల్ లేదని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దానిలో అమ్మము కాని లీజుకు ఇస్తామని అంటున్నారు. పలుకుబడి కలిగిన వ్యక్తులు వాటిని చేజిక్కించుకున్నారని తెలిసింది. కర్నూలులో ఒక ఇంపార్టెంట్ ప్లేస్ ఉంది. అది ఆర్‌టిసికి సంబంధించింది. అక్కడ అంబేద్కర్ భవనం కట్టారు. దానిని లీజుకు ఇచ్చారని ఆక్రమించడానికి చూస్తున్నాను. లీజును క్యాన్సిల్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డిః మీరు కన్‌సల్టెంట్సును పెట్టారు. ఏ బేసిస్ మీద వారిని పెట్టారు. కండిషన్సు ఏమిటి? ఎలా సెలెక్ట్ చేశారు? ఏ రకంగా ఎన్ని సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు? టైమ్స్ అండ్ కండిషన్స్ ఏమిటి? 35 ఎకరాల ల్యాండ్ అన్నారు. అక్కడ విలువ చాలా ఎక్కువ ఉంది. లాంగ్ లీజుకు తీసుకొంటే కన్‌సల్టెంట్సుకు ఈజీ. లాంగ్‌లీజుకు తీసుకుంటే ఎంటర్‌ప్రెన్యూర్‌కు మంచిది. ఏ విధంగా సెలెక్ట్ చేశారు? మీరు కొంతమందిని సెలెక్ట్ చేశారు. ఆర్‌టిసికి ఏమి బెనిఫిట్ వస్తుంది?

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డిః ఎంటర్ ప్రెన్యూర్స్‌ను సెలెక్ట్ చేయడం జరగలేదు. రిపోర్టు ఇచ్చే స్థాయిలో ఉంది. ఆందోళన చేయవలసిన అవసరం లేదు. పక్షపాతం లేకుండా వ్యవహరిస్తాము. సందేహించవలసిన అవసరం లేదు. శాసనసభ్యులు సహకరిస్తే మీరు కోరినట్టుగా న్యాయం జరుగుతుంది.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః ఆర్‌టిసి ల్యాండ్ లీజుకు తీసుకున్నామని అంటున్నారు.

శ్రీ ఎస్.సంతోష్‌రెడ్డిః ఎవరికీ లీజుకు ఇవ్వలేదు. ఇస్తే తొలగిస్తాము.

## శ్రీకాకుళం జిల్లా మందసకు వంశధార కాలువను పొడిగించుట

ప్రశ్న నెం .82(110)

శ్రీ శ్యామ్‌సుందర్ శివాజీ (సోంపేట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుతం పలాస వరకు వున్న వంశధార కాలువను మందస మండలానికి పొడిగించే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

ఆ. అయితే, వాటి వివరాలేమిటి?

**ముఖ్యమంత్రి తరఫున భారీనీటిపారుదల శాఖామాత్యులు(శ్రీ పొన్నాల లక్ష్మయ్య)ః**

అ. అవునండీ.

ఆ. గ్రావిటీ ద్వారా నీటి సరఫరా సాధ్యపడదని, 20 .170 మీటర్ల ఎత్తు తోడబి పోయవలసి ఉంటుందని గమనించడమైంది. 20.170 మీటర్ల ఎత్తుకు నీటిని తోడిపోయడానికి అయేగ ఆర్థిక భారం, ఆర్థిక స్వావలంబనలను లెక్కకట్టడమవుతున్నది.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ:అధ్యక్షా, మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. మొదటి ప్రశ్నకు అవునండి అన్నారు. ధన్యవాదాలు. రెండవ సమాధానానికి సంబందించి విభేదిస్తున్నాము. గ్రావిటీ ద్వారా పెద్దయెత్తున లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలిస్తామని అంటున్నారు. గ్రావిటీ ద్వారా చేయడానికి స్పష్టంగా అవకాశం ఉంది. ఇన్‌వెస్టిగేషన్ జరిపించినప్పుడు స్థానిక రైతులను పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం ఉంది. గ్రావిటి ద్వారా సక్సెస్‌ఫుల్ అవుతుందనే విశ్వాసం మాకుంది. దీనికి రీ ఇన్‌వెస్టిగేషన్ చేస్తారా? టైమ్ బౌండ్ కార్యక్రమంగా తీసుకొని చేస్తారా? శ్రీకాకుళం జిల్లాకు వంశధార ఒక్కటే మాకు అవకాశం ఉంది. స్థానిక రైతాంగం సూచనలను పరిగణనలోనికి తీసుకొని టైమ్ బౌండ్ కార్యక్రమం చేస్తారా?

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): శ్రీకాకుళం జిల్లాకు ప్రధానమైన సాగునీరు వంశధార . అయితే దానికి వస్తున్న నీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము. ఈ రోజుకు సుమారుగా 722 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళుతుంది.

ఉ. 9.00

అధ్యక్షా, రాష్ట్రం అంతటా కరువుగా వుంది. కృష్ణలో కానివ్వండి,గోదావరిలో కానివ్వండి నీటిచుక్క లేదు. వంశధారలో వున్న నీటిలో నుండి ఈనాడు 722 క్యూసెక్స్ నీరు సముద్రంలోకి పోతోంది. ఆ నీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే గౌరవసభ్యులు శివాజీగారు చెప్పినట్లుగా మందస వరకు మాత్రమే కాకుండా యిచ్ఛాపురం వరకు కూడా ఆనీటిని తీసుకువెళ్లవచ్చు. మందస వరకు నీరు వంశధార ఎడమ కాల్వ ద్వారా వెళ్లేది. దీనికి డిజైన్ చేసేటప్పుడు ఒక లక్షా 48 వేల ఎకరాలకు నీరు యివ్వవలసిన అవసరాన్ని దృష్టిలో వుంచుకొని డిజైన్ చేశారు. మొదట డిజైన చేసిన లక్షా 48 వేల ఎకరాలకు యివ్వడంలేదు కనుక పొడిగించడం సాధ్యపడదని తదుపరి నిర్లక్ష్యం చేశారు. చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రు. 5 కోట్లు తెచ్చి ఎడమ కాల్వ లైనింగ్ కూడా చేసి డిజైన్ చేశారు. లక్షా 48 వేల ఎకరాలకు గత సంవత్సరం వరకు పూర్తి స్థాయిలో నీరు యివ్వడం జరుగుతుంది కాబట్టి యింకా నీరు యివ్వడానికి సాధ్యపడుతుంది. దీన్ని పర్యవేక్షణ చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గానికి సంబంధించి యిన్వెస్టిగేషన్ జరుగుతోంది. హరిశ్చంద్రాపురం నియోజకవర్గంలో సారవకోట , జలమూరు, కోటబొమ్మాళి మండలాల దగ్గర గ్రావిటీ ద్వారా ఎడమ కాల్వకు ఒక పిల్ల కాలువను తవ్వితే , కోటబొమ్మాళి, సారవకోట, జలమూరు మండలాలలోని 4 వేల ఎకరాలకు నీటి సదుపాయం ఏర్పడుతుంది. దీనికి ఎక్కువ డబ్బు కూడా ఖర్చు కాదు. ఒక కోటి రూపాయలతో నాలుగు వేల ఎకరాలకు గ్రావిటీ ద్వారా నీరు యివ్వడానికి అవకాశం వుంది . గత ప్రభుత్వ హయాంలో యిన్వెస్టిగేషన్ కూడా జరిగింది.

మిష్టర్ స్పీకర్: మీరు సూటిగా ప్రశ్నలు అడగండి. ఇది పద్ధతి కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మంత్రిగారిని కోరేది ఏమంటే సారవకోటమండలంలోని అడ్డపనస దగ్గర గ్రావిటీ ద్వారా కాల్వను త్రవ్వితే సారవకోట, కోటబొమ్మాళి, జలమూరులలోని 4 వేల ఎకరాల భూమికి నీటి సౌకర్యం ఏర్పడుతుంది. ఇన్వెస్టిగేషన్ జరుగుతూ వున్నందున త్వరితగతిన పూర్తి చేస్తే 4 వేల ఎకరాలకు నీరు యివ్వడానికి అవకాశం వుంది. పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ (ఇచ్ఛాపురం) : అధ్యక్షా, కొత్త శాసనసభ్యుడిని. నాకు ఈ అవకాశం యిచ్చారు. ఏదయినా పొరబాటు వుంటే క్షమించండి. గౌరవ శాసనసభ్యులు శివాజీగారు వేసినప్రశ్నకు మంత్రిగారు యిచ్చిన సమాధానంలో నీరు మందస వరకు తీసుకుపోతామని చెప్పారు. మందస సోంపేట నియోజకవర్గం క్రిందకి వస్తుంది. మా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఒరిస్సా బార్డర్‌లో వుంది. గత 52 సంవత్సరాలుగా ఎటువంటి ప్రాజెక్టులు గాని, సాగునీటికి సంబంధించి ఎటువంటి ప్రయత్నం కాని చేయకపోవడం శోచనీయం . మందసవరకు వచ్చే కాలువను యిచ్ఛాపురం వరకు పొడిగించి, యిచ్ఛాపురం ప్రజలకు నీరు అందించవలసిందిగా కోరుతున్నాను. గత 22 సంవత్సరాలుగా చూస్తున్నాము. శ్రీకాకుళం హెడ్‌క్వార్టర్స్‌కు పెద్దలు వస్తే వంశధార, నాగావళి అని అంటున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి వస్తే బహుధా, అలకభద్ర అంటున్నారు. కవిటి మండలం తీసుకుంటే మొరామొరిగడ్డ, రంగాలగడ్డ, కంచరి మండలం తీసుకుంటే గోవిందసాగరం, సుంకిలి , ఈ ప్రాంతాలలో యిప్పటివరకు ఏమీ చేపట్టలేదు. ఇది కూడా మంత్రిగారు అవగాహన చేసుకొని,సాగునీరు విషయంలో నిర్లక్ష్యం చేయబడిన యిచ్ఛాపురం నియోజకవర్గానికి సహాయం చేయాలని కోరుతున్నాను. నిరుపేదలైన మైనారిటీస్ యిక్కడ ఎక్కువగా వున్నారు. ఒరియా పీపుల్ ఎక్కువ మంది వున్నారు. అందువల్ల యిచ్ఛాపురం నియోజకవర్గాన్ని పరిగణనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి కూడా వచ్చి, అక్కడి వాస్తవాలను తెలుసుకొని కొత్త ప్రపోజల్ యిస్తే బాగుంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అప్పయ్యదొర (టెక్కలి): అధ్యక్షా, 1961లో వంశధారకు సంబంధించిన ఎగ్రిమెంట్ ఒరిస్సాకు ఆంధ్రప్రదేశ్‌కు మధ్య జరిగింది. ఆ ఎగ్రిమెంట్ ప్రకారం మొత్తం నదిలోని ఏవరేజ్‌ఫ్లో 115 టియంసి కాగా అందులో 57 .1/2 టియంసి మనకు, 57.1/2 టియంసి ఒరిస్సావారికి వస్తుంది. అయితే మొదటి స్టేజ్‌లో 1 లక్షా 48 వేల ఎకరాలు, రెండవ స్టేజ్‌లో 1 లక్షా 7 వేల ఎకరాలు, మొత్తం 2 లక్షల 53 వేల ఎకరాల కోసం యిది డిజైన్ చేయబడింది. తమకు ఈ సందర్భంగా ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. కేవలం 25 టియంసి నీరు మాత్రమే అందులో నుండి ఉపయోగపడుతోంది, రెండవ స్టేజ్ అయ్యేటప్పటికి. మిగతా 22 టియంసి వాటర్ వృధాగా సముద్రంలోకి పోతోంది. ఇచ్ఛాపురానికి వెళ్లాలంటే లిఫ్ట్ యిరిగేషన్ పెడితే తప్ప, 21 అడుగులు ఎత్తు మళ్లిస్తే తప్ప వీలుపడదు అని మంత్రిగారు చెప్పారు. ఇది డిజైన్ చేసిన వారు, పట్నాయక్ అనే ఇంజనీర్ ఏమి చెబుతున్నారంటే గ్రావిటేషనల్ ఫోర్స్ ద్వారా వాటర్ తీసుకుపోవచ్చునని చెప్పారు. వారితో నేను మాట్లాడాను. ఇన్వెస్టిగేషన్‌లో లోపం వున్నందున డైరెక్ట్‌గా కాకుండా కొంచెం రౌండ్ ఎబౌట్‌గా వెళ్లవలసి వుంటుంది. అందువల్ల కొంత అడిషనల్ ఎమౌంట్ అవుతుంది తప్ప గ్రావిటేషనల్ ఫోర్స్ ద్వారా తీసుకుపోవచ్చునని డిజైనర్ చెప్పారు. శివాజీగారు చెప్పినట్లుగా రైతుల యొక్క కన్సెంట్ తీసుకొని చేయవచ్చు. గ్రావిటేషనల్ ఫోర్స్ ద్వారా ఎలా పోతుందనేది రైతులకు కరతలామలకం . దీనికోసం యిన్వెస్టిగేషన్ చేయిస్తారా?

శ్రీమతి బి. సత్యవతి(ఆమదాలవలస): వంశధార కాల్వ నీరు సద్వినియోగం కావాలంటే నీటిని నాన్‌సీజన్‌లో నిల్వ చేయాలి. హీరాకుండ్ దగ్గర సెకండ్ స్టేజ్‌లో రిజర్వాయర్ కట్టాలి. అందువల్ల వంశధార సెకండ్ స్టేజ్‌కి సార్థకత ఏర్పడుతుంది. సంబంధిత మంత్రిగారు, ప్రభుత్వం పరిశీలించి , త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులుం శివాజీగారు గ్రావిటీ ద్వారా సాధ్యపడుతుందనే మాట చెబుతున్నారు. ఇదివరకు మందస వరకు కేవలం లిఫ్ట్ యిరిగేషన్ ద్వారానే సాధ్యపడుతుందని, అది కూడా మూడు లిఫ్ట్‌ల వల్ల సుమారు 4 వేల ఎకరాలకు నీరు అందుతుందని, మొదటి లిఫ్ట్‌లో 6.47 మీటర్స్ కొత్త ట్యాంక్, కొత్త ఊరికి చెరువు నింపడానికి, రెండవ లిఫ్ట్ 9.49 మీటర్స్‌తో కోటిసాగరం ట్యాంక్ నింపడానికి, ఆతరువాత 4.2 మీటర్స్‌తో సుంకిలోడు ట్యాంక్ నింపడానికి, ఈ రకంగా చేస్తే తప్ప 4 వేల ఎకరాలకు నీరు అందే అవకాశం లేదని చెప్పడం జరిగింది . గౌరవసభ్యులు గ్రావిటీద్వారా సాధ్యపడుతుందని, అక్కడి రైతులను సంప్రదించాలని, రిటైర్డ్ ఇంజనీర్‌ను సంప్రదించాలనే మాట ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారు. అందులో అభ్యంతరం

ఏమీ లేదు.  ఇచ్ఛాపురం కాన్‌స్టిట్యుయెన్సీ వరకు సాధ్యమవుతుందని, ప్రయత్నం చేస్తారా అని సభ్యులందరూ అడుగుతున్నారు. గ్రావిటీ ద్వారా సాధ్యపడేదీ, లేనిదీ ప్రభుత్వం తప్పకుండా  యిన్వెస్టిగేషన్ చేయించి మూడు మాసాల వ్యవధిలో రిపోర్టును తమకు అందజేస్తామని, ఆ తరువాత సాధ్యాసాధ్యాల మీద చర్చించుకోవచ్చునని, బడ్జెట్‌లో నిధుల కేటాయింపు అనేది తర్వాతి ప్రక్రియ అని తెలియజేస్తున్నాను.  మొట్టమొదట మూడు మాసాల వ్యవధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేస్తామని చెబుతున్నాను. అచ్చన్నాయుడు గారు వంశధార ఎడమ కాల్వ పైన సారవకోట మండలం అడ్డపనస దగ్గర పిల్ల కాల్వను ఏర్పాటు చేస్తే సారవకోట, జలమూరు, కోటబొమ్మాళి  మండలాలకు గ్రావిటీ ద్వారా నీరు అందుతుందని చెబుతున్నారు.  కోటి రూపాయల దాకా ఖర్చవుతుందని వారే చెబుతున్నారు.ఈ విషయంలో కూడా యిన్వెస్టిగేషన్ పూర్తి చేసి వివరాలను సభ్యులకు అందజేస్తాము.  ఇది కూడా అతి త్వరలో పూర్తి చేస్తాము.  ప్రభుత్వం నీటిపారుదల రంగానికి, వ్యవసాయానికి ప్రాధాన్యత యిస్తున్నందున తప్పకుండా చేపడతాము.  శ్రీమతి సత్యవతి గారు హీరా మండలంలోని రిజర్వాయర్ గురించి ప్రస్థావించారు.  స్టేజ్ – 2 లోని ఫేజ్ –1 లో ఈ కార్యక్రమాలు మొదలయినాయి.  ఫేజ్ వన్ పూర్తి చేసే ప్రక్రియలో ప్రభుత్వం వుంది.  బడ్జెట్ కేటాయింపులు కూడా చేశామనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కళావెంకట్రావు(వనుకూరు):  అధ్యక్షా, స్టేజ్ వన్, స్టేజ్ టు కి సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు చేస్తామని మంత్రిగారు సమాధానం చెప్పారు.  ఇవి ఫుల్‌ఫిల్ చేయాలంటే ఒక విషయం వుంది.  106 ఎకరాలకు సంబంధించి ఒరిస్సా ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి మధ్య చర్చలు పెండింగ్‌లో వున్నాయి.  ఒకసారి యన్. టి. రామారావు గారు, రాజీవ్ గాంధి గారు చర్చించిన తరువాత , రాజీవ్ గాంధి గారు డన్ అని చెప్పారు.  ఆ విషయం పరిష్కరిస్తే గాని వంశధార పూర్తిగా ఉపయోగంలోకి రాదు.  మంత్రిగారు ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

డాక్టర్ పొన్నాల లక్ష్మయ్య:  అధ్యక్షా, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.  చర్చలు జరుగుతున్నాయి.  ఈలోపే స్టేజ్ టు లో ఫేజ్ వన్ కార్యక్రమాలు  ప్రారంభం చేశామనే విషయం గౌరవసభ్యులకు తెలుసు.  త్వరలో ఒరిస్సా ప్రభుత్వంతో మరొకసారి చర్చించి , తుది రూపం తీసుకొని ఫేజ్ టు లో మొదలుపెట్టే అవకాశం వుందని తెలియజేస్తున్నాను.

ఉ.9.10

## నెల్లూరు జిల్లాలో ఇ–సేవా కేంద్రాలు

L.A.Q-83(185-Q)

SRI ANAM VIVEKANANDA REDDY(Nellore), ANAM RAMANARAYANA REDDY(Rapur)- Will the Hon'ble Chief Minister be pleased to state:

a. The number of districts in which the Government has taken action to improve the efficiency of e Seva centres?

b. The number of e Seva centres that were established in the municipalities of Nellore district?

ON BEHALF OF CHIEF MINISTER(SRI PONNALA LAKSHMAIAH) :

a. 253 e Seva centres were planned to be establiished in all districts coveridng all (117) municipalities, of which 208 centres are already functional.

To improve the efficiency of e Seva centres, efforts are being made to:

i) Enhance the scope of e Seva with increased number of Government Departmental & other services,

ii) Increase the counters to reduce the waiting time wherever necessary and

iii) Create awareness among the public for wider use through publicity etc.

b. In Nellore district 3 centres are operational as against 5 sanctioned in Nellore, Kavali and Gudur municipalities.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఈ సేవ అనే దాన్ని , ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి అనుసంధానం చేసి ,ఒకే సెంటర్‌లో ప్రతి సమాచారం అందించేందుకు ప్రయత్నించాలి. ఇది ఈసేవ కార్యక్రమం ఉద్దేశమని మా అభిప్రాయం . మన రాష్ట్రంలో నాలెడ్జ్ సొసైటీని తీసుకురావాలి. కానీ ఈసేవ ప్రోగ్రామ్ మాత్రం ఎవరి నాలెడ్జ్ లేకుండా ఒకే వ్యక్తికి అప్పగించడం జరిగిందనే విషయం వాస్తవమేనా? మొట్టమొదటిగా ఈసేవ, స్మార్ట్ గవర్నెన్స్, కార్డ్, ఫాస్ట్ , ఇవన్నీ వినడానికే ది బెస్ట్. ఇంప్లిమెంటేషన్‌లో ఏ కార్యక్రమం లేకుండా పోయింది ఈరోజు. దేనికీ నోట్స్ లేదు, పేపర్‌లెస్ అని అన్నారు. రికార్డ్‌లెస్ అట. ఇలాంటి పరిస్థితుల్లో వుందండీ. ముఖ్యంగా మునిసిపాలిటీస్ విషయం వచ్చినప్పుడు , రాష్ట్రంలో 117 మునిసిపాలిటీస్‌లో ఏర్పాటు చేసిన ఈసేవ కేంద్రాలలో సిటిజన్స్ ఛార్ట్ అనేది ఒక ప్రాముఖ్యమైన విషయం . ఆ విషయాలు ఎక్కడా లేవు. అదేవిధంగా రికార్డ్ లేదు. రికార్డ్ గల్లంతయిన విషయం అందరికీ తెలుసు. ఎటువంటి నిబద్ధత లేని పరిణామం ఈనాడు పురపాలకసంస్థల్లో వుంది. ఈ సేవా కేంద్రాలలో భూమి రికార్డులు వుండాలి. గత రెండు, మూడు సంవత్సరాలుగా జరిగిన విషయాలేవీ లేవు. జిల్లా మ్యాప్స్, పట్టణాల మ్యాప్స్ కూడా లేవు. వసూళ్లు రికార్డ్ ఈనాటివరకు అప్‌గ్రేడ్ చేయలేని పరిస్థితి ఈసేవా కేంద్రాల్లో వుంది. డెవలప్‌మెంట్ వర్క్స్ కూడా యిందులో లేవు. జిల్లా అంతటా అనుసంధానం చేయవలసిన రెవిన్యూ రికార్డ్స్, ల్యాండ్ రికార్డ్స్, ట్యాక్స్ పేయర్స్ రికార్డ్స్, డెవలప్‌మెంట్ విషయంలో కానివ్వండి, ఆర్‌టిసి విషయంలో, ఎడ్యుకేషనల్ విషయాలలో గత రెండు ,మూడు సంవత్సరాలుగా వున్న పరిస్థితి యిది. ఈసేవ ద్వారా 61 రకాల సేవలను అందిస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇప్పటివరకు అందిస్తున్న సేవలు ఏవయినా వున్నాయా అంటే సినిమా టికెట్స్ బుకింగ్, అందుకు రు. 5 తీసుకుంటున్నారు. ఆర్‌టిసి, రైల్వే బుకింగ్ ప్రజలకు అవసరం లేని పరిస్థితి వుంది. ఎవరూ ఈసేవా కేంద్రాలకు పోవడం లేదు. కరెంట్ బిల్ కలెక్టింగ్ సెంటర్స్ క్లోజ్ చేయడం వల్ల ఆ బిల్స్ పేమెంట్‌కు ఈ కేంద్రాలను ఉపయోగించుకుంటున్నారు. ఎయిర్‌టెల్, ఐడియా బిల్స్ ఈ కేంద్రాల ద్వారా కట్టుకుంటున్నారు. తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వ కార్యాలయాలలో రోజూ వచ్చే అర్జీలను, అభ్యర్థనలను, వీటన్నింటిని శ్కానింగ్ చేయడానికి , ఇంటిగ్రేట్ చేయడానికి ఎప్పటిలోగా చేస్తారు? అదే విధంగా వుండే పరిస్థితి ఈరోజు వుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈసేవా కేంద్రాలను నిర్వహించే బాధ్యతను ఎవరికైనా అప్పగించారా? ఏ నిబద్ధతతో, ఏ ప్రమాణాలతో అప్పగించడం జరిగిందనేది మీ ద్వారా అడుగుతున్నాను.

మిష్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో క్వశ్చన్స్ మాత్రమే అడగండి. స్పీచెస్ వద్దు .

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: వీటన్నింటిని ఎప్పటిలోగా చేస్తారు? పంచ్ కార్డ్ సిస్టం ఆఫీసులలో తీసుకురావడం జరుగుతుందా? ఒక్క ఈసేవ కేంద్రం కట్టడానికి రు. 25 లక్షల దాకా ఖర్చవుతుంది. వాటిలోపల వుండే ఫర్నిచర్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇవన్నీ ప్రభుత్వమే సమకూరుస్తుందా లేక కొత్తగా వచ్చిన నిర్వాహకులు చేపట్టడం జరిగిందా?

శ్రీ పి. రంగనాయకులు(హిందూపూర్): అధ్యక్షా, గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రతిష్టాకరంగా చేసిన ఈసేవా కార్యక్రమాలు హిందూపూర్ నియోజకవర్గంలో మూడు వున్నాయి. వినియోగదార్లు చాలామంది ఈయొక్క ఈసేవా కేంద్రాలకు వచ్చి తమ బిల్స్ పే చేస్తున్నారు. మొన్న మా నియోజకవర్గానికి వెళ్లి ఈసేవా కేంద్రాలను దర్శించినప్పుడు చాలా రష్‌గా వున్నాయి. అక్కడ వున్న 3 ఈ సేవాకేంద్రాలలో ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి.

వినియోగదారులకు అనుకూలంగా వుండడం కోసం , రష్ లేకుండా ప్రయోజనకరంగా వుండడం కోసం ఏర్పాటు చేసిన ఈసేవా కేంద్రాలలో కావలసిన ఉద్యోగాలను భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ.9.20

శ్రీ పి. వెంకట్రామయ్య (బందరు): అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఇ-సేవ కేంద్రాలు కేవలం కరెంట్ బిల్లులు కట్టుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి అనేది వాస్తవం . గతంలో కరెంట్ ఆఫీసుల్లో కట్టించుకునే వారు. గతంలో బై మంత్లీ ఉంటే ఇప్పుడు నెలా నెలా కట్టించుకుంటున్నారు. బై మంత్లీ ఉన్నప్పుడూ రూ. 50 లేట్ ఫీ కట్టించుకునేవారు, ఇప్పుడు నెల వారీ బిల్లులు ఇస్తున్నప్పుడు కూడా 50 రూ.లు కట్టించుకుంటున్నారు. కాబట్టి ఈ లేట్ ఫీజు బాధను తప్పించుకునేందుకు చివరి రెండు రోజుల్లో రద్దీగా ఎక్కువగా ఉంటున్నది. మచిలీపట్నంలో రెండే రెండు సెంటర్స్ ఉన్నాయి. 21-6-2004వ తేదీ రాత్రి పదుకొండున్నరకు సుమారు వేయి మంది వినియోగదార్లు బిల్లులు కట్టేందుకు గుమికూడటంతో లాఠీ ఛార్జ్ చేయడం జరిగింది. మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను, ఇ-సేవ కేంద్రాలతోబాటు పాత పద్ధతి ప్రకారం కరెంట్ ఆఫీసుల్లో కూడా బిల్లులు కట్టించుకునే పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టి, ప్రజల ఇబ్బందులను తొలగించమని కోరుతున్నాను.

SRI NADENDLA MANOHAR(Tenali): Mr. Speaker Sir, it is a known fact that all e Seva centres are intended to provide better facilities and timely delivery of services. But, recently, if you have noticed – I would like to bring to the notice of the Hon'ble Minister – that most of the firms which are providing employees to the e Seva centres are paying less salaries than what has been promised in the agreement. For instance, computer operators have to be paid a salary of Rs.5,000 – 5500. Instead they are paying only Rs. 2,500. The Government should consider this because the quality of the services has come down. I would like to know what are the criteria for identification of new e Seva centres, especially in the rural areas that they are proposing to start.

శ్రీ నోముల నరసింహయ్య : ఒక సూచన చేస్తాను సార్.

మిస్టర్ స్పీకర్ : మీరు క్వశ్చన్‌ను జనరలైజ్ చేయకండి. చాలా మంది సభ్యులు అడిగారు. Let the Hon'ble Minister give reply.

శ్రీ నోముల నరసింహయ్య : చిన్న సజెషన్ మాత్రమే సార్ ...

మిస్టర్ స్పీకర్ : ఓ.కే.నరసింహయ్యగారు మాట్లాడండి .

శ్రీ నోముల నరసింహయ్య : అయ్యా సార్, మీకు ఇబ్బంది పెట్టి అడగవలసిన పరిస్థితి ఉంది. సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు. వారు గమనించాలని కోరుతున్నాను. గత ముఖ్యమంత్రి ఇ-సేవ తప్ప ఏ సేవ వద్దన్నారు. ఇ-సేవ కేంద్రాల్లో విద్యుత్ బిల్లులు కట్టాలంటే పది రూపాయలు పే చేయవలసి వస్తుంది. అట్లాగే రెవిన్యూ వాళ్లనూ అడుగుతున్నారు పే చేయమని. మనకు వెల్ ఎస్టాబ్లిష్డ్ సిస్టమ్ ఉంది. అటువంటప్పుడు, when there is possibility, మన రెవిన్యూను మనం తీసుకునేటప్పుడు లాఠీఛార్జ్ చేసే పరిస్థితి వరకు తీసుకొని వెళ్లడం శోచనీయం . మన ఉద్యోగస్తులు తమ పని తాము చేయకుండా, నిరంతరం మధ్యవర్తుల మీద ఆధారపడితే ఎప్పుడో మనల్ని వాడు ముంచుతాడు. అక్కడ జవాబుదారీతనం లేదు. దయచేసి ఈ సిస్టమ్‌ను మొత్తం కిల్ చేయకుండా అదనంగా సౌకర్యాలు కల్పించండి. ఇంకొక సూచన, కట్టంగూరులో వికలాంగులకు ఇచ్చారు. వారంలోనే దానిని మూసేసి, డబ్బులన్నీ తీసుకొని పోయాడు. కాబట్టి సిస్టమ్ మొత్తాన్ని మానిటర్ చేయండి ఎట్లా చేస్తే బాగుపడుతుందో. ముఖ్యమంత్రిగారు దీని మీద కాన్‌సన్‌ట్రేట్ చేసి, ఏ సందర్భంలో అయినా

కొంత మానిటర్ చేయించండి. ఇ-సేవ కేంద్రాల వల్ల అటు నిరుద్యోగులకు, ఇటు వినియోగదారులకు ఉపయోగపడాలి, అదే విధంగా మన ఆఫీసులు కూడా స్ట్రెంథన్ కావాలి.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, ఇ-సేవ కేంద్రాలు వినియోగదారుల సౌలభ్యానికి ఉపయోగపడాలి. అంతేగాని వినియోగదారులపై ఆర్థికంగా భారం కాకూడదు. నేను మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడిగేది--ఇ సేవ కేంద్రాల నిర్వహణ బాధ్యత అంటే దానికి కావలసిన ఆర్థిక వనరులు సంబంధిత శాఖ సమకూరుస్తుందా లేక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తుందా? ఎందుకంటే ఇప్పుడే నరసింహయ్యగారు సూచించినట్లుగా మీరు ఇ-సేవ కేంద్రాలను ఏర్పాటు చేసిన తరువాత డిపార్టుమెంట్స్ తరపున ఉండే రెగ్యులర్ కలెక్షన్ సెంటర్స్‌ను మూసేశారు. అది విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలు కానివ్వండి, మున్సిపల్ ట్యాక్స్ చెల్లింపుల బిల్లులు కానివ్వండి ఏదైనా కానివ్వండి ఈవేళ వినియోగదారుడికి ప్రస్తుతం ఉన్న సౌకర్యంతోబాటు, అదనపు సౌకర్యం కల్పిస్తే ఎవరైతే ఈ అదనపు సౌకర్యాన్ని వినియోగించుకొంటారో వాళ్ల మీద మీరు ట్యాక్స్ వేయండి. అలా చేయకపోవడం వల్ల ఇ-సేవ కేంద్రాలను వినియోగదారులు ఉపయోగించుకున్నా, ఉపయోగించుకోకపోయినా, రిసీట్స్ మొత్తం కౌంట్ చేసి ఇ-సేవ కేంద్రాలకు డిపార్టుమెంట్‌లు పే చేయడం జరుగుతున్నది. దీని వల్ల ఇ-సేవ కేంద్రాల నిర్వాహకులకు ఆర్థికంగా లాభం చేకూరడానికి ఉపయోగపడుతున్నది తప్ప వాస్తవానికి వినియోగదారులకు అదనంగా తోడ్పడం లేదు. దీనివల్ల సంబంధిత శాఖపై ఆర్థికంగా అధిక భారం పడుతున్నదని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

డా.దగ్గుబాటి వెంకటేశ్వరరావు(పర్చూరు) : అధ్యక్షా, ఇ-సేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం మంచి ఉద్దేశ్యమే అయినప్పటికీ దీనిలో జరుగుతున్నటువంటి వ్యవహార సరళి మాత్రం అది అంత ఉపయోగకరంగా లేదనే మాట వాస్తవంగా కనపడుతున్నది. తరువాత, ఇ-సేవ కేంద్రాలను ఇచ్చేటప్పుడు టెండర్లు ఏమైనా పిలిచారా? ఏ సంస్థకు ఇచ్చారు? ఈ సంస్థ మళ్లీ ఎవరికైనా సబ్ కంట్రాక్టు ఇస్తున్నదా? ఒక్కొక్క ట్రాన్సాక్షన్‌కు ఎంత వసూలు చేస్తున్నారు? నాకు తెలిసినంతవరకు ఒక్కొక్క ట్రాన్సాక్షన్‌కు రూ.6 లు వసూలు చేస్తున్నారు. తిరిగి టెండర్లు ఇచ్చేటప్పుడు అందరినీ పిలిచి, దీనికి ఇంత డబ్బు అవుతుందా అని విచారించి, టెండర్లు పిలుస్తారా? ఒక్కొక్క ఇ-సేవ కేంద్రం ఏర్పాటుకు మనం కంప్యూటర్లు కానివ్వండి, బిల్డింగ్ కానివ్వండి మొత్తం అన్నీ గవర్నమెంట్ సమకూరుస్తున్నది. ఈ విధంగా ఒక్కొక్క సంస్థకు ఎంతెంత, ఏ విధంగా సమకూర్చిందో మంత్రివర్యులు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు ఆనం వివేకానందరెడ్డిగారు ల్యాండ్ రికార్డ్సు విషయం, తరువాత ఆర్గనైజేషన్ విషయం అడిగారు. ప్రతి జిల్లాలో కూడా ఈ ఆర్గనైజేషన్ స్ట్రక్చర్ ఉంది. దీనికి అడిషనల్ డైరక్టర్‌గా జాయింట్ కలెక్టరును నియమించడం జరిగింది. అట్లాగే డిప్యూటీ తాహశీల్దారు, టెక్నికల్ ఇంజనీర్ ఇన్ ఐ.టి. టెక్నాలజీ వీళ్లంతా అవుట్ సోర్సింగ్ నుండి ఉన్నారు. మిగతా వాళ్లను గవర్నమెంట్ డిపార్టుమెంట్స్ నుండి తీసుకోవడం జరుగుతున్నది. ఇకపోతే, ఇప్పటివరకు 61 సర్వీసులు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ప్రస్తుతానికి 25 సర్వీసులను మాత్రమే ఇ-సేవా కేంద్రాల ద్వారా ఆఫర్ చేయడం జరుగుతున్నది. అట్లాగే సిటిజన్స్ ఛార్టర్ గురించి అడిగారు. ఆ విషయంలో ఈ సెంటర్లు కట్టుబడి ఉన్నాయి. ల్యాండ్ రికార్డ్సు, మిగతా సర్టిఫికేట్ల జారీ, వాల్యుయేషన్ తదితర సేవలన్నీ వచ్చే సంవత్సరం నుండి అంటే వచ్చే కాలం లోపలే ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. తప్పనిసరిగా చేసే అవకాశం ఉంది. అట్లాగే హిందూపూర్ నియోజకవర్గానికి సంబంధించి మూడు ఇ-సేవా కేంద్రాలున్నాయి, అందులో చాలా ఖాళీలు ఉన్నాయి, వాటిని భర్తీ చేయమని రంగనాయకులుగారు కోరారు. ఈ విషయంలో తప్పనిసరిగా చర్య తీసుకోబడుతుంది. అట్లాగే కొన్ని ఇ-సేవా కేంద్రాల్లో బిల్లుల చెల్లింపు చివరి రోజుల్లో చాలా రద్దీగా ఉంటున్నాయి, వినియోగదారులకు inconvenience అవుతున్నదనే మాట చెప్పారు. ఇది ఆయా ప్రాంతాల్లోని వినియోగదారుల ట్రాన్సాక్షన్స్ బట్టి ఉంటుంది. అందుకుగాను తప్పనిసరిగా అవసరమైన చోట ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఎక్కువ మందిని నియమించే విధంగా పరిశీలన చేస్తాము.

ఉ.9.30

ఇ–సేవా న్యూ సెంటర్సు గురించి నాదెండ్ల మనోహర్ గారు అడిగేరు. ప్రభుత్వం తరపున మండలానికి ఒక కేంద్రం చొప్పున పెట్టాలని ప్రతిపాదన ఉంది. ఇది పరిశీలనలో ఉంది. ట్రాన్సాక్షన్సు పెరిగే కొద్దీ పబ్లిసిటీ వల్ల వినియోగదారులకు చైతన్యం కలిగి ఈ సెంటర్సును ఎక్కువగా వినియోగించుకునే పరిస్థితి, ఆ ప్రకారంగా వాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుంది. వినియోగదారుల మీద భారం లేకుండా చూడాలన్న మాట చెప్పారు. నిజమే. అయితే ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి ఈ ఇ–సేవా సెంటర్లు. ఇంకా ఎన్నో సర్వీసుల కొరకు వీటిని ఉపయోగించుకోవలసిన పరిస్థితులలో ఒక స్టేజి వచ్చేక తప్పనిసరిగా వినియోగదారుల మీద ఏ మాత్రం బర్డెన్ లేకుండా ఉంటుంది. ఇది ప్రారంభ దశ కాబట్టి కొంత భారం ఉన్న మాట వాస్తవమే.

అట్లాగే దీనిని 6 జోన్లుగా విభజించడం జరిగింది. జోన్–1లో విజయనగరం, విశాఖపట్నం; జోన్–2లో ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా; జోన్–3లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు ; జోన్–4లో రాయలసీమ జిల్లాలు; జోన్–5లో ఆదిలాబాదు, కరీం నగర్, వరంగల్; జోన్–6లో మెదక్, నల్గొండ, నిజామాబాదు ఉన్నాయి. ఉదాహరణకి –the cost per transaction varies from Rs.6.5 to Rs.8.5, depending upon the area and the number of transactions. ఆయా జోన్సులో ఎక్కువ ట్రాన్సాక్షన్సు అయితే కాస్టు వేరియేషను 5.1 పైసల నుంచి 5.95 పైసల వరకూ వచ్చే అవకాశం ఉంది. ఇది విరివిగా కొనసాగాలి అంటే, డిపార్టుమెంటు సర్వీసులు ఏవైతే ఉన్నాయో వాటిని విరివిగా వాడుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. ఇప్పటి వరకూ ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఇ–సేవా సెంటర్సు ఏ బేసిస్ మీద ఇచ్చారని అడిగేరు. వీటికి 3 సర్వీసు ప్రొవైడర్సు సిఎంఎస్, యుటిఐఎల్ మరియు సిసిఎస్ అనే 3 కంపెనీలు ఈ కేంద్రాలను ఆపరేట్ చేస్తున్నాయి. దీనికి ప్రభుత్వం తరపున బిల్డింగ్స్, సివిల్ స్ట్రక్చర్సుకి 230 ఇ–సేవా సెంటర్సుకు ఇప్పటి వరకూ రూ.27 కోట్ల 60 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఇ–సేవా సెంటర్సు సైట్ ప్రిపరేషన్‌కు దాదాపు రూ.11 కోట్ల 50 లక్షలు ప్రభుత్వం ఏర్పాటు చేయగా, టెక్నికల్ పార్టనర్సు రూ.23 కోట్లు వెచ్చించి, ఇ–సేవా సెంటర్సులో పని చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనా సిబ్బందికి ప్రోత్సాహకాలు

ప్రశ్న నెం. 84 (350)

సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి, పల్ల వెంకట రెడ్డి(మునుగోడు), గొడ్డేటి దేముడు(చింతపల్లి), రమావత్ రవీంద్రకుమార్ (దేవరకొండ) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. ఇంటర్మీడియెట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనా సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

బి. అయితే, వాటి వివరాలు ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ పి. వెంకటేశ్వరరావు) :**

ఎ మరియు బి : లేదండీ. అయితే, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను సత్కరించేందుకు 1979-80 సంవత్సరం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఏర్పాటు చేయడమయింది. ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయునికి బంగారు పూతతో కూడిన వెండి పతకాన్ని, ప్రశంసా పత్రం, రూ.1000 నగదు అవార్డును ఇవ్వడమవుతుంది.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ విద్యా రంగంలో విపరీతమైన పోటీ పెరిగింది. మనం కూడా చూస్తున్నాము. అయితే జూనియర్ కళాశాలల్లో పని చేసే లెక్చరర్సుకి సంబంధించి ఈ సంవత్సరం అయితే విద్యా వాలంటీర్సును రెన్యువల్ చేయలేదు. అందులో పని చేసే ఉపాధ్యాయులను ప్రోత్సహించడం గురించి మంత్రి గారు 1979-80 నుంచి చేస్తున్నారన్నారు. గత సంవత్సరం ఎంత మందికి ఈ ఉత్తమ అవార్డు ఇచ్చారు? జాబితా ఉందా? దీని మీద ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇస్తున్నారా? సవివరమైన సమాధానం ఇవ్వండి.

శ్రీ పల్ల వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈవేళ జూనియర్ కాలేజీలు అనేవి చాలా ప్రధానమైనవి. వాస్తవంగా ప్రభుత్వం కొంత నిర్లక్ష్య ధోరణితో ఉండటం వల్ల ప్రైవేటు కాలేజీలకు ప్రోత్సాహం పెరుగుతోంది. దీనిని మనం డిస్కరేజ్ చేసి, ప్రభుత్వ కాలేజీలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అయితే ఈవేళ ఇంత ఖర్చుతో పేద వాళ్లు చదువు కోలేని పరిస్థితి ఉంది. చాలా నియోజకవర్గాలలో ముఖ్యంగా మునుగోడులో ప్రభుత్వ కాలేజీ ఒకటి ఉంది. అక్కడ కూడా బిల్డింగు లేదు. సిబ్బంది లేదు. ఆ రకంగా ప్రోత్సహించడానికి సిబ్బందికి ప్రోత్సాహకాలు ఇవ్వడం, పభుత్వ కాలేజీలకు ఎకామిడేషను ఇవ్వడం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఉపాధ్యాయులు గాని, బోధనేతర సిబ్బంది గాని 10 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న వారున్నారు. అంటువంటి వారికి ప్రోత్సాహం లేదు. జీతాలు కూడా కంటింజెంట్‌గా ఇస్తున్నారు. నా నియోజకవర్గం కూనవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 10 సంవత్సరాల నుంచి రికార్డు అసిస్టెంటు, అటెండరు, స్వీపరు లకు నెలకు కేవలం రూ.500 మాత్రమే ఇస్తున్నారు. వాళ్లను పెరమనెంటు చేసి వారికి జీతాలు పెంచే అవకాశం ఉందా?

శ్రీ రమావత్ రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రిపరేషన్ జరుగుతోంది. మా దేవరకొండ నియోజక వర్గానికి సంబంధించి, నియోజకవర్గ పరిధిలో ఒక జూనియర్ కాలేజీ మాత్రమే ఉంది. దీనిలో జూనియర్ కాలేజీ, హైస్కూలు రెండూ రన్ అవుతున్నాయి. అందువల్ల అక్కడున్న విద్యార్థులకు చాలా అసౌకర్యంగా ఉండటం జరుగుతోంది. జూనియర్ కాలేజీలో ఒకొక్క క్లాసులో, ముఖ్యంగా ఇంటర్మీడియెట్‌లో 50 నుంచి 60 మంది వరకూ పిల్లలున్నారు. ఎకామిడేషను లేకపోవడం వల్ల బెంచీలు లేక కొందరు కింద, మరికొందరు బెంచీల మీద కూర్చోవడం వల్ల పిల్లలలో అనేక విభేదాలు వస్తున్నాయి. చాలా అసౌకర్యానికి గురవుతున్నారు. కాబట్టి ఈ హైస్కూలును గాని, జూనియర్ కాలేజీని గాని సెపరేట్ చేసి కొత్త బిల్డింగు కట్టడానికి ప్రతిపాదన ఉందా? లేకపోతే హైస్కూలును ఉదయం పూటకు షిఫ్టు చేసి, సాయంకాలం జూనియర్ కాలేజీని నడపడానికి వీలుంది. నా నియోజకవర్గం దేవరకొండకు సంబంధించి ఈ విధంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీమతి పడాల అరుణ (గజపతినగరం): అధ్యక్షా, జూనియర్ కాలేజీలలో వొకేషనల్ ట్రైనింగ్ టీచర్సు చాలామంది ఉన్నారు. వీళ్లను రెగ్యులర్ చేసే ఉద్దేశ్యం ఏదైనా ప్రభుత్వానికి ఉందా? ఈ వొకేషనల్ సెంటర్సును మేమే చేశామని మాకు తెలుసు. ఇంతవరకూ వారు రెండు, మూడు సంవత్సరాలు పని చేశారు. ఆ రోజులలో టీచర్సు కావాలని కాంట్రాక్టు బేసిస్ మీద తీసుకున్నాం. ఇప్పటికి 2 ఏళ్లు అయిపోయాయి. వాళ్లను రెగ్యులర్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? వొకేషనల్ ట్రైనింగ్

టీచర్సు చాలా వర్కు చేస్తున్నారు. వాళ్లను డెప్యుటేషను మీద గాని, రెగ్యులర్ చేయడం గాని చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని మంత్రి గారికి అడుగుతున్నాను.

శ్రీ కె. మురళీ మోహన్ (ఎచ్చెర్ల): అధ్యక్షా, మా ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల, లావేరు మండలాలకు జూనియర్ కాలేజీలు ఇవ్వడం జరిగింది. వాటికి ఇప్పటి వరకూ బిల్డింగులు లేవు. కాబట్టి ప్రభుత్వాన్ని కోరేది ఎంత త్వరగా ఈ కాలేజీలకు బిల్డింగులు కడితే అంత మంచిదని, విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెట్టిపేట్): అధ్యక్షా, ప్రభుత్వ పరంగా మండలాలలో ప్రైవేటు కాలేజీలున్న చోట ప్రభుత్వం జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయడం లేదు. దీనివల్ల పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం ఉండటం లేదు. మంత్రి గారిని కోరుతున్నాను, ఎక్కడైతే గవర్నమెంటు కాలేజీలు లేవో అక్కడ మండలానికి ఒక ప్రభుత్వ కాలేజీని ఇస్తే పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం ఉంటుంది. మా నియోజకవర్గంలో జన్నారం మండలంలో గవర్నమెంటు కాలేజీ లేకపోవడం వల్ల పేద విద్యార్థులకు, గిరిజనులకు చదువుకునే అవకాశం లేకపోతోంది. ప్రభుత్వపరంగా జన్నారంలో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ 9 . 40

శ్రీ జి ముకుంద రెడ్డి (పెదపల్లి): అధ్యక్షా, నా నియోజకవర్గం పెద్దపల్లిలో కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గత సంవత్సరం ప్రారంభించారు . ఈ కళాశాల ప్రస్తుతం ఉన్న హైస్కూలులో ప్రారంభించినందున షిఫ్ట్ సిస్టం అమలు జరుగుతున్నది . ఈ విధానం వలన ఆ హైస్కూలు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు . అందువలన జూనియర్ కళాశాలకు ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీసిహెచ్ రాజేశ్వర రావు: అధ్యక్షా, ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల బోధనా సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా ? ప్రభుత్వం ప్రోత్సహించవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది . చాలా కాలం తరువాత బోధనా సిబ్బంది, ఉపాధ్యాయులలో తమ కళాశాల విద్యార్థులకు మంచి పేరు రావాలని , మంచి మార్కులు రావాలనే ప్రయత్నం జరుగుతున్నది . రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 15, 26 జనవరి జాతీయ దినోత్సవాల సందర్భంగా అప్పుడు బహిరంగ సభ జరిగే సందర్భాలలో ఇటువంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను గౌరవించే పద్ధతి పెడితే దానిపై పెద్ద ఖర్చు ఉండదు . జాతీయంగా, రాష్ట్రవ్యాప్తంగా వారిని గౌరవించినట్లుగా అవుతుంది కాబట్టి ఈ సలహాపై ప్రభుత్వం శ్రద్ధ వహించి పాటిస్తారా ?

(Interruptions from Sri Ch.Ramakrishna Reddy)

MR.SPEAKER: Time is a constraint. He will try to satisfy all your queries.

శ్రీ పి . వెంకటేశ్వర రావు : స్పీకర్ సర్, ఈ ప్రశ్న వేసిన దానికి, వారు ఇప్పుడు అడుగుతున్న దానికి సంబంధం లేదు . అయినా వీలున్నంతవరకు సమాధానం చెబుతాను . వెంకట రెడ్డిగారు , గత సంవత్సరం ఎంతమందికి మంజూరు ఇచ్చారు అన్నారు . గత సంవత్సరం రు 40 వేలు ఉంటే దానిని ఇప్పుడు రు 1,20,000 లుగా పెంచి, టీచర్ల సంఖ్యను కూడా పెంచి, నగదుతో పాటు గోల్డ్ కోటెడ్ ప్లేట్ ఇవ్వడానికి ఎంత వీలయితే అంత పెంచుతాము . లెక్చరర్ల అపాయింట్‌మెంట్ గురించి, కాలేజెస్‌లో ఫర్నిచర్ లేదని చాలామంది బిల్డింగు లేదని అడిగారు . ప్రభుత్వ కళాశాలలు ఒక పర్టిక్యులర్ ఏరియాలో

ఇవ్వాలంటే అక్కడ బిల్డింగు ఇస్తేనే కాలేజ్ ఇచ్చే పరిస్థితి ఈ రోజు ప్రభుత్వంలో ఉంది . కానీ ప్రతి మండలకేంద్రంలోనూ ఒక కాలేజ్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదించిన దానికోసం మండలానికి ఒక కాలేజ్ లేదా ఆ మండలంలో వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి చేయడం జరిగింది . ఆ రకంగా ఇంకా 79 కాలేజ్‌లు మండలాలలో రావాలి . మిగతా వాటికి ఇవ్వడం జరిగింది . మండలానికి ఒక కాలేజ్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చిన తరువాత కాలేజ్ బిల్డింగు లేకపోయినా, లోకల్‌గా వచ్చిన ఎంఎల్‌ఏలు గానీ , ప్రజా ప్రతినిధులు గానీ ముందుకు వచ్చి కాలేజ్ రన్ చేస్తాము . సబ్‌సెక్వెంట్‌గా బిల్డింగు ఇస్తాము, ప్రస్తుతం హైస్కూలు బిల్డింగులో నడుపుతామని వచ్చిన ప్రతిపాదనల మీద హైస్కూలు బిల్డింగులో ఆరోజు ఇచ్చారు . బిల్డింగు కట్టిన తరువాత జూనియర్ కాలేజ్ శాంక్షన్ చేస్తామని ప్రభుత్వం చెప్పినా, వాళ్లు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఆ రకంగా ఆ రోజు ఇచ్చింది . ఇప్పుడు లోకల్‌గా వున్న మేనేజ్‌మెంట్ ఆ కాలేజ్‌లను భరించాలి గానీ ప్రభుత్వం కాలేజ్ బిల్డింగు కట్టాలంటే, ఎక్స్‌టెన్షన్ చేయాలంటే ఉపయోగపడుతుంది కానీ ప్రభుత్వం కాలేజ్‌లు కట్టించే ప్రశ్న ఉత్పన్నం కాదు . అరుణగారు కాంట్రాక్టు లెక్చరర్లు ఉన్నారు వారికి రిగ్యులరైజ్ చేస్తారా అని అడిగారు . వాళ్ల గవర్నమెంట్ ఈ రకంగా పెంచి చాలామందిని రెగ్యులరైజ్ చేయకుండా కాంట్రాక్టు లెక్చరర్లను పెంచుకుంటూ వచ్చి 1994 నుండి రెగ్యులరైజ్ చేయకుండా, కొత్త లెక్చరర్లను అపాయింట్ చేయకుండా పార్ట్‌టైం లెక్చరర్లను, కాంట్రాక్టు లెక్చరర్లను పెంచుకుంటూ వచ్చి, ఈ రోజు పెద్దసంఖ్యలో కాంట్రాక్టు లెక్చరర్లు అయ్యే పరిస్థితి ఉంది . రెగ్యులర్ అనే పరిస్థితి లేకుండా పోయింది . ఏది ఏమైనా ప్రభుత్వం దీనిమీద తీవ్రంగా పరిశీలిస్తున్నది . త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాము . 9వ తేదీ ప్రశ్న ఉంది . దానిపై సవివరంగా మనవిచేస్తానని చెబుతూ, సభ్యులంతా కాలేజ్ బిల్డింగులు లేవని అంటున్నారు . ఆ రోజు ప్రభుత్వానికి హామీ ఇచ్చి కాలేజెస్ ఏర్పాటు చేసుకున్న వారిని అడుగుతున్నాను . మీ ఏరియాలలో బిల్డింగు కట్టించే ఏర్పాటు చేస్తే తప్పకుండా ఆ తరువాత ఇవాల్సిన ఫర్నిచర్ విషయం పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ ః ఇంకా ప్రశ్న ఉంటే డిమాండ్లలో మాట్లాడండి .

## రాఘవేంద్రస్వామి మఠం భూముల దురాక్రమణ

L.A.Q.No.85(294)

Sri Earasu Prathap Reddy, Y.Sai Prasad Reddy (Adoni), K.Chennakesava Reddy (Yemmiganur), Duddilla Sridhar Babu (Mantheni) and Katasani Ramabhupal Reddy(Panyam) - Will the Minister for Endowments be pleased to state:

a) whether it is a fact that some unsocial elments have grabbed the lands belonging to Sri Raghavendra Swami Mutt, Mantralayam, and
b) if so, the action taken by the Government in this regard?

**MINISTER FOR ENDOWMENTS (SRI M.SATYANARAYANA RAO):**

a) Yes Sir.
The land bearing D.No.57/13 and in D.No.57/14 of Kurnool Town and District to ana extent of 65 1/2 sq.ft. and 374 sq.ft. respectively belonging to Sri Raghavendra Swamy Mutt, Mantralayam have been grabbed by Smt.T.Venkata Lakshmamma and T.Siva Reddy of Kurnool.
b) The Manager, Sri Raghavendra Swamy Mutt, Mantralayam has fileld an O.P.No.332/2000 against the land-grabbers in the District and Sessions Judge-cum-Special Tribunal under Land Grababing (Prohibition) Act, Kurnool. Final Orders of the Court are awaited. The matter is sub-judice in the said Court.

శ్రీ ఇ ప్రతాపరెడ్డి ః  అధ్యక్షా, వందల  ఎకరాల  భూమి మంత్రాలయం మఠానికి ఉంది .  ఇందులో కర్నూలులో వున్న సంఘవ్యతిరేక శక్తులు  ఆ కృష్ణ చేస్తే దానిపై కోర్టుకు వెళ్లామని చెబుతున్నారు .  మంత్రిగారు సబ్ జుడీస్‌లో ఉందని  అన్నారు చాలా సంతోషం .  సర్వే నెం . 224 మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామికి చెందిన  60 .25  ఎకరాలు గత కొన్ని  సంవత్సరాల నుండి  ఒక మాజీ ఎంఎల్‌ఏ, ఆయన బంధువులు  నామినల్ రెంట్  పేచేస్తూ,  రిగేటెడ్ ల్యాండ్ రు  10,  15 వేలకు కొన్ని సంవత్సరాలు లీజుకు  తీసుకుని దానిని సబ్ లీజుకు  ఇచ్చి సుమారు రు  3 లక్షలు వసూలయితే  మఠానికి  రు  20, 25 వేలు కడుతుంటే, దానిపై  యాజిటేషన్ జరిగింది .  జరిగిన తరువాత  స్లైట్‌గా రు  35 వేలు చేసి  ఫైనల్‌గా  రు  1 లక్ష చేశారు .  ఈ రోజు రు  3  లక్షలు కలక్ట్ చేస్తూ రు  1 లక్ష మఠానికి కడుతున్నారు .  దీనిపై  మఠం మేనేజర్‌ను వివరణ అడిగితే, వేలంపాట పెట్టాము .  అనివార్య కారణాలు, ప్రెషర్స్ వలన పోస్ట్‌పోన్ చేశామని చెప్పారు .  మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . మంత్రాలయం మఠం భూములను  ఆక్షన్‌కు తీసుకుని వస్తారా ?  రాష్ట్రంలో వున్న  దేవాలయాలన్నింటికీ  చాలా విలువ కల భూములు  ఉన్నాయి .  ఇప్పుడు ఇరిగేట్ కావడం వలన  డిమాండ్ పెరిగింది .  కండబలం, ఇన్‌ఫ్లుయెన్స్ ఉన్నవారు  నామినల్ రెంట్ పేచేస్తూ వేలాది ఎకరాలు కబ్జాపెట్టుకుని  సాగు చేస్తున్నారు .  కాబట్టి రాష్ట్రంలో వున్న దేవాలయ భూములను వేలం పెట్టి దేవునికి న్యాయంగా రావలసిన  వాటికై చర్య తీసుకుంటారా ?  ఈ సర్వే నెం  224  భూములకు  ఆక్షన్ పెడతారా లేదా ?

శ్రీ ఎం సత్యనారాయణ రావు ః  అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు  ఈ మఠానికి చెందిన  భూములే కాదు .  మా డిపార్ట్‌మెంట్‌కు  సంబంధించిన  భూములు మొత్తం  ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని వేల కోట్ల  విలువైన భూములు ఆక్యుపేషన్‌లో వున్నాయి .  ఈ ల్యాండ్ గ్రాబింగ్‌పై చర్యలు తీసుకుంటున్నాము .  పార్టీ రహితంగా  శాసనసభ్యులందరకూ నేను  ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను  .  దేవుని భూములు  దుర్వినియోగం కాకుండా  చూడాలని నేను చాలా పట్టుదలగా వున్నాను .  ముఖ్యమంత్రిగారు నాకు  ఈ పోర్ట్‌ఫోలియో అందుకే ఇచ్చినట్లు కనిపిస్తున్నది .  ముఖ్యమంత్రి గారి నుండి  గౌరవసభ్యుల వరకు  నా మనవి ఏమిటంటే,  దయచేసి నాపై ప్రెషర్ తీసుకుని రాకండి .  తప్పకుండా చర్య తీసుకుంటాను .  దేవుని సొమ్ము ఇతరులకు కాకుండా దేవునికే  వచ్చే ప్రయత్నం తప్పకుండా చేస్తానని మీద్వారా హామీ ఇస్తున్నాను .
ఉ.9.50

## మిర్యాలగూడ, కె.ఎస్.ఎం.డిగ్రీ కళాశాలను స్వాధీనం చేసుకొనుట

ప్రశ్న నెం.86 (320)

సర్వశ్రీ  జె.రంగారెడ్డి  (మిర్యాలగుడ),  నోముల  నర్సింహయ్య,  పాటూరు  రామయ్య(గిద్దలూరు),  తమ్మినేని వీరభద్రం(ఖమ్మం), సున్నం రాజయ్య, ఎం.అబ్దుల్ గఫూర్, కట్టా వెంకట నర్సయ్య(మధిర), కొలక లక్షణమూర్తి(నాగూర్), మస్కు నరసింహ (ఇబ్రహీంపట్నం)– గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) పేద వర్గాలకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు దీర్ఘకాలికంగా కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలను స్వాధీనం చేసుకోవడం లేదా వాటికి సహాయక గ్రాంట్‌ను అందించడానికి ఏదేని ప్రతిపాదన వుందా ?

బి) అయితే, నల్గొండ జిల్లా, మిర్యాలగూడలోని కె.ఎస్.ఎం.డిగ్రీ కళాశాలలను స్వాధీనం చేసుకోవడానికి ఏదైనా ప్రతిపాదన వుందా ?

సి) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి ?

**ఉన్నత విద్యా శాఖా మంత్రి ( శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు )ః**

ఎ)	లేదండీ

బి)	లేదండీ

సి)	ప్రభుత్వానికి అందువల్ల ఆర్థికపరంగా అదనపు భారం పడుతుంది. అంతే కాకుండా సర్వీసు విషయాలలో సమస్యలు కూడా ఏర్పడతాయి.

శ్రీ జె.రంగారెడ్డి : అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు గౌరవ ఉన్నత విద్యాశాఖా మంత్రిగారి సమాధానం చాలా బాధాకరంగా వుంది. 'లేదండీ, లేదండీ, దానివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుంద'ని చెప్పారు. 'అవునండీ, అవునండీ' అంటూ అధికారంలోకి వచ్చి ఇప్పుడు 'లేదండీ, లేదండీ', అంటే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. మిర్యాల గూడ చాలా పెద్ద రెవిన్యూ డివిజన్. దగ్గరలో 50 కిలో మీటర్ల దూరంలో ప్రభుత్వ పరంగా ఎక్కడా ఒక్క డిగ్రీ కాలేజ్ కూడా లేదు.

మిర్యాలగూడ, చలకుర్తి, నక్రేకల్లు ప్రాంతాలకు చెందిన ఎస్.సి./ఎస్.టి. వర్గాలకు చెందిన పిల్లలు చాలా మంది ప్రభుత్వ కాలేజ్ లేక చదువుకోలేకపోతున్నారు. దీని విషయంలో, 1981లో ఒక ఎడ్యుకేషన్ సొసైటీని ఏర్పాటు చేసి, ఆ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికి కోటి రూపాయల ఆస్థులు ఆ కళాశాలకు వున్నాయి. అయితే కొన్ని మాత్రమే ఎయిడెడ్ పోస్టులను ఇవ్వడం జరిగింది. ఎప్పటి నుంచో పెద్ద ఉద్యమం కూడా నడిపించడం జరిగింది. గత ప్రభుత్వం ఆ కాలేజ్‌ను స్వాధీనం చేసుకుని నడిపిస్తామని చెప్పారు, కాని వారు హామీని ఇచ్చి దానిని అమలు చేయలేదు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

ఈ ప్రభుత్వం ఇప్పటికైనా సరే ఆలోచించి, అది పెద్ద రెవిన్యూ డివిజన్, మొత్తం ట్రైబల్స్ వున్నారు కాబట్టి దానిని స్వాధీనం చేసుకోవడానికి నిర్ణయం తీసుకోవాలి. ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానాన్ని మాత్రం మా ప్రాంత ప్రజలు అర్థం చేసుకునే పరిస్థితి లేదు. అది చాలా ముఖ్యమైన కాలేజ్. ఇప్పటికి రెండు సార్లు కాలేజ్ సొసైటీ పరంగా రిజల్యూషన్ పాస్ చేసి పంపించడం జరిగింది. మేము కాలేజ్‌ను నడపలేము, మా మీద భారం పడుతోంది కాబట్టి ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోమని కోరడం జరిగింది.

స్వచ్ఛందంగా అనేక మంది చందాలు వసూలు చేసి నడిపించడం జరుగుతోంది. లెక్చరర్లకు శాలరీలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. దానికి కావలసిన బిల్డింగ్స్, లైబ్రరీ వంటివి అన్నీ సమకూర్చుకోవడం జరిగింది. ప్రభుత్వం మీద వారు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. 'లేదండీ' అనే సమాధానం కాకుండా, 'ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది, నడిపిస్తుంది' అనే హామీని ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : సర్, 1988వ సంవత్సరంలో యాక్ట్ 22/88ను తీసుకు రావడం జరిగింది. 1977 వ సంవవత్సరంలో మొదలు పెట్టిన కాలేజీలు కాని, 1985 వ సంవత్సరం లోపల ఎయిడెడ్ సెక్షన్స్ వచ్చిన వాటిని ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలుగా తీసుకోవడం జరిగింది, ఆ తరువాత తీసుకోవడం జరగలేదు, వాటికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందడానికి అర్హత వుండదు. 1988 వ సంవత్సరంలో కాలేజీని మొదలు పెట్టామని చెబుతున్నారు. ఆ ప్రకారంగా చూస్తే, యాక్ట్ 22 ప్రకారం ఎయిడ్ వచ్చే అవకాశం లేదు.

ఎయిడెడ్ డిగ్రీ కాలేజ్, మిర్యాలగూడలో ప్రస్తుతం బి.ఎ./బి.కాం. సెక్షన్స్‌కు గ్రాంట్ ఇన్ ఎయిడ్ వుంది. మిగతా సైన్స్ సెక్షన్స్ అన్ ఎయిడెడ్‌లో వున్నాయి. యాక్ట్ 22/88 పరిధిలో వుండడం వల్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందడానికి అనర్హత వుంది. ఆ కాలేజ్ వారు 5-11-95 నాడు కళాశాల యాజమాన్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిందిగా కోరుతూ రిజల్యూషన్ పాస్ చేసి, ఆ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కాకపోతే, వారు నిబంధనలకు వ్యతిరేకంగా కార్పస్ ఫండ్‌లో వున్న రు.2.30

లక్షల మొత్తాన్ని చూపించి, కంప్యూటర్స్ కొనుక్కోవడానికి ఆంధ్ర బ్యాంక్, మిర్యాలగూడ నుంచి రుణాన్ని పొందడం జరిగింది. ఆ మొత్తంతో కంప్యూటర్లు కొనుక్కోవడం జరిగింది. అన్ ఎయిడెడ్ సెక్షన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల ఖర్చును దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం వారు దానిని స్వాధీనం చేసుకోవడం సాధ్యం కాదని చెప్పడం జరిగింది.

కాలేజ్ యొక్క ఆస్థుల మీద కాలేజ్ యాజమాన్యం ఎటువంటి ప్రతిఫలం కోరదని, ప్రస్తుతం మేము ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇస్తున్నామనే ఒక హామీ పత్రాన్ని అడిగితే వారు దానిని ఇన్ టైమ్‌లో సబ్మిట్ చేయకపోవడం వల్ల ఆ రోజు పాస్ చేసిన రిజల్యూషన్‌ను ప్రభుత్వం తిరస్కరించడం జరిగింది. ఆ రోజు మంత్రిగా వున్న ఉమా మాధవరెడ్డి గారు, ఆ నాటి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి అడిగిన మీదట అప్పుడు ఆర్.జె.డి. గారికి వ్రాయడం జరిగింది. దరిమిలా ఆర్.జె.డి. గారి నుంచి రిపోర్ట్ ఏమీ రావడం జరగలేదు. తిరిగి ఫిబ్రవరి నెలలో యాజమాన్యం వారు కొత్తగా రిజల్యూషన్‌ను పాస్ చేసుకోకుండా పాత రిజల్యూషన్‌నే జత పరిచి ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోమని కోరడం జరిగింది.

ఈ ప్రతిపాదన వారి నుంచి వచ్చిన తరువాత లాస్ట్ వీక్ ఆర్.జె.డి. గారికి రిపోర్ట్ పంపించమని వ్రాయడం జరిగింది. ఎయిడెడ్ సెక్షన్స్‌లో వున్న అన్నిటినీ తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. అన్ ఎయిడెడ్ సెక్షన్స్‌ను తీసుకొనే విషయంలో యాక్ట్ 22/88 పరిధిలోకి వచ్చే వాటిని తీసుకోవడం జరగదు. గౌరవ సభ్యులు అడిగిన దానికి సంబంధించి, ఇంతకు ముందు ఏవైతే సెక్షన్స్ వున్నాయో, వాటిని తీసుకోవడానికి తప్పకుండా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## కార్పోరేటు ఆసుపత్రుల వ్యవహారశైలి

ప్రశ్న నెం.87(344)

డా. జి.కుతూహలమ్మ (వేపంజేరి), సర్వశ్రీ ఎస్.ఉదయభాను, వి.వసంతకుమార్(ఉంగుటూరు), కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) రాష్ట్రంలో పనిచేస్తున్న కార్పోరేటు ఆసుపత్రులు అవసరం లేని వివిధ టెస్ట్‌లను నిర్వహిస్తూ, అమాయకులైన రోగులను మోసం చేస్తున్న విషయం వాస్తవమేనా ?

బి) ఆ ఆసుపత్రులు టెస్ట్‌ల కోసం రోగుల నుండి ఎక్కువ మొత్తాలను ఛార్జ్ చేస్తూ, కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ?

సి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి ( శ్రీ కె.రోశయ్య ):**

ఎ మరియు బి) టెస్ట్‌లను నిర్వహించడానికి, ఇతర వైద్య, ఆరోగ్య చికిత్సలకు కూడా కార్పోరేటు ఆసుపత్రులు అధిక ఛార్జీలు విధిస్తున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు.

సి) వివిధ డయాగ్నస్టిక్ టెస్ట్‌లు, ఇతర సేవల కోసం వారు తీసుకుంటున్న ఛార్జీల విషయంలో వారు ప్రైవేటు ఆసుపత్రుల పని తీరును క్రమబద్ధీకరించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ (2002), రిజిస్ట్రేషన్ క్రమబద్ధీకరణ చట్టం క్రింద నియమ నిబంధనలు రూపొందించడానికి ప్రభుత్వం నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

శ్రీ ఎస్.ఉదయభాను : అధ్యక్షా, కార్పోరేటు ఆసుపత్రులలో అవసరం వున్నా లేకపోయినా అన్ని రకాల టెస్ట్‌లు చేయించి అమాయక ప్రజల నుంచి డబ్బు దండుకుంటున్న విషయం వాస్తవం కాదా ? అదే విధంగా సి.జి.హెచ్.ఎస్. పేరిట చిన్న రోగాలకు

కూడా కాస్ట్‌లీ టెస్ట్‌లు చేయించి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న విషయం వాస్తవం కాదా ? ఇటీవల ఒక కార్పొరేట్ హాస్పిటల్‌లో ఒక పేషెంట్ చనిపోయేంత వరకూ కూడా అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా మోసం చేసి, చనిపోయిన వ్యక్తికి సుమారు 4 రోజులపాటు చికిత్స చేసి, వారి దగ్గర నుంచి అనేక రకాలుగా డబ్బు గుంజిన విషయం వాస్తవమా, కాదా ? ఈ విధంగా కార్పొరేట్ ఆసుపత్రులు అన్ని చోట్లా, రాష్ట్రం మొత్తం మీద విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్నం నగరాలలో మోసాలు జరుగుతున్నాయి. వీటి మీద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఒక వ్యక్తి మరణించిన తరువాత కూడా వైద్యం చేసి మోసగించిన విషయానికి సంబంధించి నా దగ్గర సమాచారం లేదు. అయితే ఒక్క విషయం వాస్తవం. ఛార్జెస్ ఎబ్‌నార్మల్‌గా వుంటున్నాయని, గవర్నమెంట్ ఎక్కడైతే రీ-ఎంబర్స్‌మెంట్ చేస్తోందో, అక్కడ కూడా సక్రమంగా జరగడం లేదని, సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ క్రింద వున్న పేమెంట్స్ విషయంలో కూడా కొన్ని ఆరోపణలు రావడం, సి.జి.హెచ్.ఎస్. క్రింద అంతకు ముందు పర్మిట్ అయిన ఆసుపత్రులు ఆరోపణలకు గురైన తరువాత వాటిని తొలగించడం, ఇవన్నీ వాస్తవం.

అందుకనే ప్రభుత్వం 2002లో ఒక చట్టాన్ని తీసుకొచ్చింది. చట్టాన్ని, అటువంటి ఆసుపత్రుల పనితీరును రెగ్యులేట్ చేయాలనే భావనతో తెచ్చింది కాని, దానికి అనుగుణంగా రూల్స్ ఫ్రేమ్ కాలేదు. రూల్స్ ఫ్రేమ్ కానంతవరకూ ఈ చట్టం అమలు జరుగుతున్నట్లుగా చెప్పలేము. అసలు ఒరిజినల్‌గా ఈ కార్పొరేట్ ఆసుపత్రులు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎక్సైజ్ డ్యూటీ లేకుండా ఎక్విప్‌మెంట్‌ను పెద్దఎత్తున విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు. అటువంటి ఎగ్జెంప్షన్ పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రికమండేషన్ కావాలి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రికమండ్ చేసి ఎక్విప్‌మెంట్‌ను డ్యూటీ ఫ్రీగా ఇంపోర్ట్ చేసుకునే వారికి ఒక నిబంధన వుంది. 30 % ఓ.పి. పేషెంట్స్‌గా ట్రీట్ చేయాలని, 10 % మందిని ఇన్ పేషెంట్స్‌గా ట్రీట్ చేయాలని నిబంధనలు చాలా కాలంగా వున్నాయి.

ఉ.10.00

వీటి అమలు సవ్యంగా జరగడం లేదు. మిత్రులు ప్రశ్న వేశారు. దానికి సమాధానం వాటిని టైటెన్ చేయాలి. త్వరలో రూల్స్ ఫ్రేమ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. పనులు ఉన్నాయి. అవి ప్రభుత్వం గుర్తించి తగు చర్యలు వెంటనే తీసుకుంటుంది.

## సుల్తాను బజారులోని తకియా ఛున్నువియా వక్ఫ్ ఆస్థి

ప్రశ్న నెం: 80(V)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan(Yakutpura), Md. Muqtada Khan(Karwan) and Syed Ahmed Pasha Quadri (Charminar) - Will the Minister for Minorities Welfare be pleased to state :

a) Whether it is a fact that Wakf property belonging to Takia Chunnu Miyan at

Sultan Bazar, Hyderabad, has been encroached;

b) whether it is also a fact that inspite of the encroachers losing the case in High Court, the Wakf Board has not taken possession of the said property; and

c) if so, the reasons therefor ?

جناب محمد فریدالدین، وزیر اقلیتی بہبود ۔

(الف) جی ہاں جناب ۔

(ب) جی ہاں جناب۔

(ج) معزز ہائی کورٹ فیصلہ کے بعد وقف بورڈ آندھراپردیش مذکورہ جائیداد کا قبضہ حاصل کرنے کی کاروائی شروع کردی ہے اور جائیداد پر بنائے گئے ڈھانچوں کو منہدم کرنے کیلئے مجلس بلدیہ حیدرآباد سے رجوع ہوئے ' چونکہ یہ علاقہ حالات کے لحاظ سے حساس تھا نیز ڈھانچہ کو منہدم کرنے اور آراضی کاقبضہ دوبارہ حاصل کرتے وقت امن و ضبط کو برقرار رکھنے کیلئے مجلس بلدیہ حیدرآباد کے حکام مناسب پولیس فورس چاہتے تھے لہذا مذکورہ بالا جائیداد کا قبضہ حاصل کرنے میں کچھ تاخیر ہوئی ہے ۔ ریاستی وقف بورڈ آندھراپردیش مذکورہ جائیداد کواپنی تحویل میں لینے کیلئے مجلس بلدیہ حیدرآباد اور پولیس حکام کے ساتھ اس مسئلہ کو عاجلانہ حل کرنے کیلئے ربط میں ہے۔

جناب اکبرالدین اویسی ۔ محترم اسپیکر صاحب تکیہ چونو میاں پر ابھی مینارٹی منسٹر صاحب نے جواب دیا ہے یہ ایک وقف جائیداد ہے اس جائیداد پر جو قابض ہے وہ لوئیر کورٹ میں کیس ہارنے کے بعد یہ قابض دار ہائی کورٹ میں اپیل کی اور ہائی کورٹ نے اس اپیل کو مسترد کرتے ہوئے وقف بورڈ کے حق میں فیصلہ دیا ۔ ہائی کورٹ نے نہ صرف مسترد کردیا بلکہ اپنے فیصلہ میں کہا کہ جلد سے جلد اس جائیداد کو وقف بورڈ اپنے قبضہ میں لے۔ یہ فیصلہ سن1999ء میں آیا لیکن ابھی کو روبعمل نہیں لایا گیا ۔ قبضہ لینے کیلئے سابقہ حکومت سے کئی مرتبہ نمائندگی کی گئی لیکن پانچ سال کا عرصہ گزرنے کےبعد بھی آج تک وقف بورڈ اس جائیداد کو واپس نہیں لے سکا۔ منسٹر صاحب کہتے ہیں کہ یہ علاقہ حساس ہے ۔ میں حکومت کو یہ کہنا چاہتا ہوں 20 دن پہلے میرے حلقہ چندرائن گٹہ علاقہ میں انڈومینٹ ڈپارٹمنٹ کی زمین پر گھریں بنائے گئے تھے اُن کو توڑ کرانڈومینٹ ڈپارٹمنٹ زمین اپنے قبضہ میں لے لیا ۔ اس طریقہ سے میں منسٹر صاحب سے گزارش کرتاہوں کہ جلد سے جلد اس جائیداد کو پولیس کی مدد حاصل کرتے ہوئے وقف بورڈ اپنے قبضہ میں لے لیں ۔ یہ جائیداد کروڑہا روپیے کی ہے اسکا تحفظ ضروری ہے تاکہ اس جائیداد سے اقلیتوں کی فلاح وبہبود ہوسکے ۔

جناب محمد فرید الدین ۔ یہاں اس کیس میں جوہوسکتا ہے مجلس بلدیہ کے عہدیداروں او پولیس عہدیداروں کوہدایات دے دی گئی ہیں اس جائیداد کو حاصل کرنے کے لئے وقف بورڈ کی ممکنہ مدد کرے اور میں اس ایوان کو تیقن دیتا ہوں کہ جلدسے جلد اس جائیداد کو حاصل کرنے کے لئے پوری پوری کوشش کروں گا ۔

---

## బలహీన వర్గాల గృహ నిర్మాణానికుద్దేశించిన నిధుల మళ్లింపు

ప్రశ్న నెం: 89(274)

సర్వశ్రీ నల్లాడి కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు), శ్రీమతి వాకిటి సునితా లక్ష్మారెడ్డి(నరసాపూర్), కుందూరు పెద్ద కొండారెడ్డి(మార్కాపూర్), జంగా కృష్ణమూర్తి(గురజాల), జలగం వెంకటరావు (సత్తుపల్లి) – గౌ.న ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గత సంవత్సరం నిర్మాణం చేసినట్టి బలహీనవర్గాల గృహాలను ఇందిరా ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి గ్రామోదయ యోజన క్రింద నిర్మాణం చేసిన గృహాలుగా చూపిన విషయం వాస్తవమేనా?

ఆ) మ్యాచింగ్ గ్రాంటును మంజూరు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వం క్రొత్తగా రూ.127 కోట్లను పొంది, వాటిని ఇతర పనులకు మళ్లించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే అందుకు గల కారణాలేమిటి?

**ముఖ్యమంత్రిగారి తరపున సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) లేదండి, అయితే, స్థాయిని పెంచిన ఇందిరా ఆవాస్ యోజన క్రింద ప్రస్తుతం ఉన్న కచ్చా, పక్కా గృహాలకు మరమ్మత్తులను చేపట్టడానికి బదులుగా ప్రభుత్వం ఆర్.పి.హెచ్ పద్ధతిలో క్రొత్త గృహాల, నిర్మాణాన్ని చేపట్టింది. ప్రధానమంత్రి గ్రామోదయ యోజన క్రింద క్రొత్త గృహాల నిర్మాణాన్ని ఆర్.పి.హెచ్ పద్ధతిపై వారు చేపట్టడమయింది.

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి వి. సునితాలక్ష్మారెడ్డి: మొదటి ప్రశ్నకు సమాధానం మాత్రం లేదంటూనే , స్థాయిని పెంచిన ఇందిరా ఆవాస్ యోజన క్రింద ప్రస్తుతం ఉన్న కచ్చా, పక్కా గృహాలకు మరమ్మత్తులను చేపట్టడానికి బదులుగా ప్రభుత్వం ఆర్.పి.హెచ్ పద్ధతిలో క్రొత్త గృహాల, నిర్మాణాన్ని చేపట్టిందని అన్నారు. ఇందిరా ఆవాస్ యోజన క్రింద లబ్ధిదారులకు ఉచితంగా ఇళ్లు ఇవ్వాలి. అలా ఇవ్వకుండా ఆర్.పి.హెచ్ క్రింద కన్వర్ట్ చేసి లబ్ధిదారుల నుండి కోట్లాది రూపాయలు కలెక్ట్ చేసుకొన్న మాట వాస్తవం అవునా, కాదా? రెండవప్రశ్నకు లేదండిఅని చెప్పారు. పేపర్లలో పెద్ద పెద్ద అక్షరాలతో హెడ్‌లైన్స్‌లో వచ్చింది. దొంగ బిల్లులు రు.125 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులు తెచ్చుకొని బాబూ సర్కార్అనే అతడు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కొంత నిధులు కేటాయించి ఈ గృహ నిర్మాణ పథకాలను చేపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించవలసిన మార్జిన్ గ్రాంటును కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను దుర్వినియోగపరుస్తూ , వేరే పథకాలకు మళ్లిస్తూ, ఈ గృహ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. దీనితో ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు రాకుండా అన్యాయం జరుగుతోంది. ముఖ్యంగా మేము అంటున్న మాట కాదు. రు.125 కోట్లు దుర్వినియోగం జరిగిందని మేము చెప్పింది కాదు. కాగ్ రిపోర్ట్ లాస్ట్ టైమ్ బడ్జెట్‌లో

క్లియర్‌గా వెల్లడించారు. రాష్ట్రం గృహ నిర్మాణ పథకాల క్రింద గతంలో నిర్మించిన ఇళ్లను కేంద్ర ప్రభుత్వ ప్రాతిపదిక పథకాలపై ఐ.ఏ.వై., పి.యం.ఆర్.వై పథకాల క్రింద నిర్మించారు. అన్నీ దొంగ లెక్కలు చూపించారు. కేంద్రం నుండి రు.127.27 రాష్ట్ర ప్రభుత్వం కాజేసింది. దారి మళ్లించిందని క్లియర్‌గా కాగ్ రిపోర్ట్‌లో వెల్లడించారు. ఈ విషయాలపై మంత్రిగారు ఏ విధంగా స్పందిస్తారో?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: 1998-99లో కేంద్ర ప్రభుత్వం అప్‌గ్రేడేషన్ స్థాయిన పెంచడం, పాత ఇళ్లను మరమ్మత్తు చేయడానికి పథకం ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రానికి వచ్చే ఐఏవై పథకాల్లో ఉన్న డబ్బులు 20 శాతం అప్‌గ్రేడేషన్‌కి ఖర్చు పెట్టాలి. ఒక్కో ఇంటికి రు.10,000తో మరమ్మత్తు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. కానీ అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడేషన్ క్రింద ఐఏవైకి 20 శాతం డబ్బు ఉందో, దానితో కచ్చా, పక్కా ఇళ్ల నిర్మాణం చేపడితే అది దుర్వినియోగం అవుతుందని రు.10,000లతో ఇల్లు పూర్తి కాదు. కాబట్టి దీని స్థానంలో ఆర్.పి.హెచ్ ప్యాట్రన్‌తో పక్కా ఇళ్లను కడితే బాగుంటుందని భావించడం జరిగింది. కాబట్టి ఈ రు.10,000లను ఒక్కో ఇంటికి ఆర్‌పిహెచ్ శాతం రు.10,000 రుణం, రు.7,000 సబ్సిడీ, షేర్ అమౌంట్ రు.500 మొత్తం రు.17,500. రు.10,500 సబ్సిడీ దానిని రు.7,000గా తీసుకొని హడ్‌కో నుండి రుణం తీసుకొని ఆర్‌పిహెచ్‌లో కొత్త ఇళ్ల నిర్మాణం చేయడం అయింది. అందులో దుర్వినియోగం జరగలేదు. రెండవ ప్రశ్నకు ప్రధానమంత్రి గ్రామోదయ పథకం కూడా కేంద్ర ప్రభుత్వం మొత్తం లబ్ధిదారునికి రు.20,000తో ఇల్లు కట్టించాలనీ, అందులోరాష్ట్ర ప్రభుత్వం షేర్ 70 శాతం, కేంద్ర ప్రభుత్వం షేర్ 30 శాతం మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. తరువాత దానిని రుణంగా తిరిగి కట్టవలసిన అవసరం ఉంటుంది రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రధానమంత్రి గ్రామోదయ పథకంలో రు.20,000తో ఇళ్లు కట్టించకుండా, ఎక్కువ ఇళ్లు తీసుకురావాలనే ఆలోచన అనుకోండి, లేదా ఆ సబ్సిడి డబ్బు ఆర్.పి.హెచ్‌లో వాడాలనే ఉద్దేశ్యంతో ఉండింది.

ఉ.10.10

ప్రభుత్వం ఆ 20వేల రూపాయలు ఏదైతే ఉందో, వాటిని ఒక్కొక్క ఇంటికి రూ.7వేల చొప్పున సబ్సిడీగా వాడుకొంది. 10వేల హడ్కో నుంచి ట్యాప్ చేసి ఇళ్ల నిర్మాణం చేయడం జరిగింది. దీంట్లో దుర్వినియోగం కాలేదు. దయచేసి అర్థం చేసుకోవాలి.

వాల్మీకి అంబేద్కర్ ఆవాజ్ యోజన పథకం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి మూడు సంవత్సరాల్లో రూ.1,26,51,044లు వచ్చింది. ఈ డబ్బు తప్ప వేరే రూ.127లక్షలు రాలేదు. ఈ డబ్బు వాల్మీకి అంబేద్కర్ ఆవాజ్ యోజన పథకం క్రింద వాడుకోవడం జరిగింది. అ డబ్బు దుర్వినియోగం కాలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీమతి వి.సునితా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు దుర్వినియోగం కాలేదని అంటున్నారు. మరి 'కాగ్' సమర్పించిన రిపోర్టు తప్పా. దీని విషయమై సమగ్ర విచారణ జరిపించి, ఇంకా కొంత మంది లబ్దిదారులకు, లాభం చేకూరే విధంగా చర్యలు తీసుకొంటారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, 1999-00 సంతవ్సరంలో అప్‌గ్రేడేషన్ స్కీమ్ క్రింద వచ్చిన నిధుల్లో, ఆ సంవత్సరం ఆర్.పి.హెచ్. ప్యాట్రన్‌లో ఇళ్లు కట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం వద్ద కొంత జాప్యం జరిగింది. ఆ సందర్భంలో కేంద్రం నుండి వచ్చు నిధులను ఆక్టోబరులోపు 60% వాడుకోకపోతే, ఫరథర్ రిలీజ్ రాదని, అప్పుడు ఉన్న ప్రభుత్వం, గతంలో ఆర్.పి.హెచ్. క్రింద కట్టే ఇళకు ఈ అప్‌గ్రేడేషన్ పథకంలో చూపెట్టి రిలీజ్ చేయడం జరిగిందే తప్ప దుర్వినియోగం కాలేదని సభ్యురాలు అర్థం చేసుకోవాలి.

## ప్రభుత్వ గ్రంథాలయాలను ఆధునీకరించుట

ప్రశ్న నెం. 90( 303)

శ్రీమతి ఉమా మాధవ రెడ్డి (నందిగామ) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ) జిల్లా గ్రంథాలయాలు డిజిటల్ గ్రంథాలయాలకి మార్చడం, విలువైన సమాచారాన్ని మైక్రో ఫిల్మ్‌లో భద్రపరచడం ద్వారా గ్రంథాలయాలను ఆదునీకీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

ఆ) గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను పటిష్టపరచే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

ఇ) అయితే, వాటి వివరాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి ):**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) 2004–05లో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రంధాలయాలను పటిష్టపరిచేందుకు, పుస్తకాలు, స్టోరేజి మెటీరియలు కొనుగోలు, సరఫరా నిమిత్తం, భవనాల నిర్మాణం కోసం రూ.50 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. విజ్ఞాన సమాజాన్ని ఏర్పాటు చేసే కృషిలో భాగంగా విభిన్న వయో వర్గాల వారికి అధ్యయన విషయాలను సమకూర్చడం ద్వారా ప్రస్తుతమున్న గ్రంథాలయ వ్యవస్థను పటిష్టపరచాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి :– అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో 'అవునండి' అన్నారు. చాలా సంతోషం. ఈనాడు ప్రపంచమంతా సాంకేతిక రంగంలో ముందుకు పోతున్న తరుణంలో ఈ విధంగా ప్రాచీన గ్రంథాలను డిజిటల్ గ్రంథాల రూపములో భద్రపరచడం మంచి పరిణామం. మన దేశంలో ఎన్నో గ్రంధాలు ఉన్నాయి. వీటిని డిజిటల్ గ్రంధాలుగా చేయడం వ ల్ల భావితరాల వారు ఉపయోగించుకొనే అవకాశం ఉంటుంది. మన రాష్ట్రంలో ఎన్ని గ్రంధాలను ఈ విధంగా మార్చాలని అనుకొంటున్నారు. ఇప్పటి వరకు ఎన్ని గ్రంధాలను ఈ డిజిటల్ గ్రంధాలుగా మార్చడం జరిగింది. మిగినవాటిని ఎప్పటి లోపు మరుస్తారని అడుగుతున్నాను.

ఈ గ్రంథాలయాలన్నింటిని డిజిటల్ గ్రంథాలయాలుగా మార్చడానికి రచయితలు అభ్యంతరాలు తెలిపుతున్నారా? తెలిపితే, ఈ పుస్తక రచయితలకు ఉండే యాజమాన్య హక్కులకు భగం వాటిల్లకుండా ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు. డిజిటలైజేషన్ చేసిన గ్రంధాలను ఉపయోగించడానికి రాష్ట్రంలోని ఎన్ని గ్రంధాలయాలను కంప్యూటరీకరించి, కంప్యూటర్లను, ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పించారో చెప్పాలి. ఇప్పటి వరకు ఎన్ని గ్రంధాలయాల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. గ్రంధాలయాల పటిష్టం కోసం రూ.50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. ఇంకా చాలా మండలాల్లో, గ్రామాల్లో గ్రంధాలయాలను ఏర్పాటు చేయాలి. కాబట్టి ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. నిధులను పెంచే అవకాశం ఏమైనా ఉందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :– అధ్యక్షా, సభ్యురాలు డిజిటల్ గ్రంధాలయాల గురించి అడగడం జరిగింది. డిజిటలైజేషన్‌లో భాగంగా రాష్ట్రంలో ఉన్న 22 జిల్లా గ్రంధాలయాల్లో, 7 ప్రభుత్వ గ్రందాలయాలను రాజా రామ్మోహనరాయ్ గ్రంధాలయ ఫౌండేషన్

కల్పిత వారి ఆర్థిక సహాయంతో కంప్యూటర్స్ ద్వారా ఆధునికీకరించడానికి ప్రతిపాదించడం జరిగింది. సిటీ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాద్ వారు 2002 నాటికి కంప్యూటరీకరణ చేసి, పాఠకులకు కంప్యూటర్ ద్వారా సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్, కరీం నగర్, ఒంగోలు, కర్నూలు, మచిలీపట్టణం, కడప మరియు విశాఖపట్టణాల్లోని 8 జిల్లా కేంద్ర గ్రంథాలయాలు, మరియు రాజమండ్రి, గుంటూరు, వరంగల్ మూడు ప్రాంతీయ గ్రంథాలయాలు కంప్యూటరీకరణ కొనసాగుతోంది. మిగిలిన 15 జిల్లా గ్రంథాలయాల్లో నాలుగు ప్రాంతీయ గ్రంథాలయాలు రాబోయే నాలుగు సంవత్సరాల్లో కంప్యూటరీకరణ దశల వారీగా జరుగుతోందని తెలియజేస్తున్నాను.

ఈ కంప్యూటర్ యుగంలో, హై టెక్ యుగంలో, మైక్రో ఫిల్మ్‌లో సమాచారం భద్రపరచడం పాత పద్ధతిగా గోచరిస్తోంది. అందువల్ల రాష్ట్రంలో పబ్లిక్ గ్రంథాలయాల్లోని సమాచారాన్ని పఠనసామాగ్రిని డిజిటల్ ఫామ్‌లో, సి.డి. ల రూపంలో భద్రపరచడం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు కార్నిజ్ మెల్, పిట్స్‌బర్గ్, అమెరిక వారి సౌజన్యంతో నిర్వహించి, యూనివర్శల్ డిజిటల్ గ్రంథాలయం ప్రాజెక్టులు అందుబాటులో ఉన్న సమయంలో వినియోగించుకోవాలని ప్రతిపాదించడమయింది. యూనివర్శల్ డిజిటల్ గ్రంథాలయాల్లో రెండు స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. (1) రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం (2) సిటీ కేంద్ర గ్రంథాలయం, ఇవి హైదరాబాద్ లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం అన్ని భాషల్లో ని పది మిలియన్ పేజీల పఠనా సామాగ్రిని స్కాన్ చేయడం, దానిని వెబ్‌లో పెట్టడం, స్కాన్ చేసిన సామాగ్రిని సి.డి. గా మార్చి మొదటి దశలో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాల్లోనూ, తదుపరి రాష్ట్రంలో ముఖ్యమైన గ్రంథాలయాలను డిజిటల్, సిడి గ్రంథాలయాలుగా చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

కాపీ రైట్స్‌కి సంబందించిన పుస్తకాల గురించి అడిగారు. కాపీ రైట్స్ లేని గ్రంథాలను, ఇప్పటికే డిజిటలైజ్ చేయడం జరిగింది. స్వచ్ఛందంగా కాపీ రైట్ ఇచ్చిన రచయితల గ్రంథాలను డిజిటలైజ్ చేయడానికి త్వరలో చర్యలు తీసుకొంటామని సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

2004-05లో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రంథాలయాలను పటిష్టపరిచేందుకు, పుస్తకాలు, స్టోరేజి మెటీరియల్ కొనుగోలు, సరఫరా నిమిత్తం, భవనాల నిర్మాణం కోసం రూ.50 లక్షల మొత్తాన్నే కేటాయించారని అది చాలదని సభ్యురాలు చెప్పారు. గత ప్రభుత్వం కేవలం పది లక్షల రూపాయలు మ్యాచింగ్ గ్రాంటు క్రింది పంపి రాజా రామ్మోహనరాయ్ సంస్థ వారు అంతే మొత్తంలో గ్రాంటు పొందడం జరిగింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం 50లక్షల రూపాయల కేటాయిస్తూ, మ్యాచింగ్ గ్రాంటుగా చూపించి, వారి వద్ద నుండి మరొక 50లక్షల రూపాయలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Now I will take up postponed Questions.

## పనికి ఆహార పథకంలో అవకతవకలు

ప్రశ్న నెం. 7(130)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి), పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), ఆనం రామనారాయణరెడ్డి, ఎం. వెంకటరమణ (తిరుపతి) - గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలో పనికి ఆహార కార్యక్రమం అమలులో అవకతవకలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా ?

బి) అయితే, ఈ అవకతవకలకు బాధ్యులైన అధికారులు,అధికారేతరులను ప్రభుత్వం గుర్తించిందా?

సి) అయితే, వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్యల ఏమిటి ?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి ):**

ఎ) అవునండి.
బి) అవునండి.
సి) సంబంధిత వ్యక్తులపై చర్యను ఇప్పటికే తీసుకోవడమయింది.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి :- అధ్యక్షా, ఇటువంటి ప్రశ్న మేము గత అసెంబ్లి సమావేశంలో ఆనాటి మంత్రిగార్ని అడిగితే, ఆ ప్రశ్నకు సమాధానం, ఈ ప్రశ్న సమాధానానికి ఎంత వ్యత్యాసం ఉందంటే, ఆనాటి అవినీతి కార్యక్రమాలకు, ఈనాడు నిజాయితీ పరుల కార్యక్రమాలకు ఉన్నంత తేడా ఉంది.
ఉ.10.20

(అంతరాయం )

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా,

( అంతరాయం )

వినండి అన్నా, కాస్త వినండి అన్నా.

( అంతరాయం )

పచ్చి బియ్యం సంగతి తొందరలోనే తెలుస్తుంది . ( టిడిపి సభ్యులను ఉద్దేశించి ) మనం పచ్చి బియ్యం తిన్నాము. ఆ విధంగా పచ్చి బియ్యం తిని అరగక ఏమిటన్నా ఇది? ఇదే ప్రశ్న గతంలో వస్తే అటువంటివి ఏవీ జరగలేదని సమాధానం వచ్చింది. ఈ రోజు అన్నీ ఉన్నాయని సమాధానం వచ్చింది. ఇక దీనిని నీతి పరుల రాజ్యం అంటామా? ఇంక ఏమటాం అని మీ ద్వారా సభలో సభ్యులను అడుగుతున్నాను. పనికి ఆహార పథకాన్ని, అందులో వచ్చిన బియ్యాన్ని చెన్నైకు తరలిస్తూ ఉంటే పట్టుక ని, పోలీసు స్టేషన్‌కు అప్పజెప్పిన వాళ్లం మేము. ఇవే కాకుండా , ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలలో సైతం, అలాగే విజయవాడలో సైతం దొంగ బిల్లులు వేశారు. అదే కాదు ఆరోజు మొత్తం రాష్ట్రం అంతటా ఎన్నో దొంగబిల్లులు వేసినటువంటి పరిస్థితి ఉంది. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి దానికి అసలు అంతమే లేదు. ఆ విధంగా వారి ఇష్టానుసారంగా పనికి ఆహారం పథకం బియ్యాన్ని , ఇష్టం వచ్చినట్లు దొంగ బిల్లులు వేసుకుని తీసుకున్న విషయం మీ ద్వారా సభా దృష్టికి తీసుకు వస్తున్నాను.

నేను రాజుల సొమ్ము రాళ్లపాలు అవుతుందన్న విషయాన్ని విన్నాను. కానీ ఈ రోజు చూస్తున్నాను. వారి విషయం చూసినట్లైతే ' వాజ్‌పేయ్ గారు ' పంపించిన పనికి ఆహార పథకం బియ్యం ★★* నేను ఈ సభకు మనవి చేస్తున్నాను. దాదాపు నెల్లూరు జిల్లాలో .....

(తెలుగు దేశం పార్టీ తరఫు గౌ. సభ్యులందరూ నిలుచుని అంతరాయం కల్పించారు. )

ఏమిటండీ ఇది?

---

* An aserisk before the name indicates confirmation by the Member.

MR. SPEAKER: Any thing unparliamentary will be expunged from the records. మీరు ప్రశ్న అడగండి.   వివేకానంద రెడ్డి గారూ మీరు నేరుగా ప్రశ్న అడగండి.

( అంతరాయం )

మీరు ప్రశ్నను సూటిగా అడగండి.  I will come to you. Please sit down.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :  అధ్యక్షా,  దాదాపు రూ. 150 కోట్ల విలువగలిగిన బియ్యంలో రూ. 100 కోట్లు విలువ గలిగినవి అక్రమంగా చెన్నైకు తరలించబడ్డాయి.   చేసిన పనులకు డబుల్ ఎంట్రీ వేసి , కూలీలకు చేరవలసిన బియ్యాన్ని కంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు  ఖాయం అయిపోయిందనడం మాత్రం అతిశయోక్తి కాదు.  నెల్లూరు జిల్లాలోని పనికి ఆహార పథకం బియ్యం పరుల హస్తగతం అయిపోయాయని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

MR. SPEAKER: Every body, please sit down. Let me clarify one thing. Any thing unparliamentary will not go on record. You ask the supplementaries.

(Hon'ble Members resumed their seats)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :  అధ్యక్షా, నాకు అభ్యంతరం లేదు. అన్‌పార్లమెంటరీ ఉంటే  తీసి వేయండి .   డిడిఆర్‌సి లో సమావేశం జరిగితే మేము దాదాపు రెండు గంటలపాటు  ఆ నాటి మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి గారిపై ఎన్నో ఎలిగేషన్స్ చేయడం జరిగింది.  దానిని సభ  దృష్టికి తెస్తున్నాను.  పనికి ఆహార పథకం కింద 21 టన్నుల  బియ్యానికి సంబంధించి దాదాపు ఆర్డర్స్ ద్వారా పరులకు వెళ్లపోయాయని చెప్పి మీకు తెలియజేస్తున్నాను.    ఆర్డర్ నెం . 6....128

(INTERRUPTIONS)

MR. SPEAKER: I will come to you. Let the Member finish his supplementaries.

(INTERRUPTIONS)

I am not allowing it. It has not gone on record. It is expunged.

(INTERRUPTIONS)

I will come to you. Let him complete, later I will give you opportunity.

శ్రీ  ఆనం వివేకానంద రెడ్డి :  అధ్యక్షా,  ఎస్.టి  సాల్ట్ లేక్, సాల్ట్ లేక్ సొసైటీకి సంబంధించిన పనికి ఆహార పథకం బియ్యం 21 టన్నులు , 430  మంది కూలీలు డైరెక్టుగా దింపిన విషయం మీకు తెలుసు.   అధ్యక్షా, నేను సాక్ష్యాలను చూపుతున్నాను. స్పెసిఫిక్‌గా కేసులు చెబుతున్నాను.  వాటి మీద మేము ఏమి అడుగుతామన్నది  మీరు వినాలి.  మేము తప్పు మాట్లాడితే మీరు తొలగించండి.  నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.   ఆ రోజు మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి గారికి మేము ఎంతగా మొర పెట్టుకున్నా , అరచి గలాభా చేసినా  ఆయన దాని గురించి పట్టించుకోలేదు.  ఈ విషయాన్ని  నేను మీకు తెలియజేస్తున్నాను. నెల్లూరు జిల్లాలో 427 లారీలను  పట్టుకున్నారు.   427 లారీలను పట్టుకోవడం జరిగింది.

( అంతరాయం )

DR. N. JANARDHAN REDDY: Speaker sir, point of order.

MR. SPEAKER: I will come to you. Please sit down. I cannot stop him. Let him complete. I will give you opportunity.

( అంతరాయం )

What is this? Please sit down. That is not the way. ఏమిటండీ ఇది? I am not allowing any body. Let him complete his supplementaries. I will come to you. Any thing unparliamentary will not go on record. Any thing defaming political party will be expunged. If any thing happened like that then the same will be expunged. What more do you want?

( అంతరాయం )

ఉ.10.30

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి, సప్లమెంటరీ ప్రశ్న అడుగుతున్నారు పూర్తికాగానే if there is any un-Parliamentary, I have made it clear, it will be expunged.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నేను ఇంకా ఏమి అడగను. ఈ విధంగా వీళ్లు బాధపడతారు అంటే నేను ఖచ్చితంగా, పాపం వాళ్లను ఇంత బాధ పెట్టి వుండను. అయిపోయిందేదో అయిపోయిందని గమ్మున ఉండేవాడిని, చాలా బాధ పడుతున్నారు. నిజంగా నాకు చాలా బాధ వేస్తుంది, నాకు చాలా దిగులువేస్తుంది, ఇంత బాధ పడుతున్నారు. ఇప్పుడైనాసరే మంచి చేద్దాము, నా మాట వినండి. నిజాయితి అయిన ప్రభుత్వాన్ని ప్రజలకు అందిస్తాము. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వాన్న నిఖాల్సు అయిన ప్రభుత్వాన్ని అవినీతికి దూరంగా ఉండేటటువంటి ప్రభుత్వాన్ని మనందరం కలసి అందిస్తాము. తప్పులను ఒకసారి చర్చించుకుందాము. గౌరవమైన సభ నుంచి ఒక మంచి సిగ్నేల్ని ప్రజలకు ఇస్తాము. నిజాయితీతో కూడుకున్నటువంటి ప్రభుత్వాన్ని ప్రజలకు ఇస్తాము, నమస్కారం .

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు.)

127 లారీలు పట్టుకున్నారు, మా నెల్లూరు జిల్లాలో అది పోలీస్ స్టేషన్ నుంచే డిక్లేర్ చేశారు. కనీసం 127 కేసులు ఉండాలి.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వదలి తమతమ స్థానాలలో కూర్చున్నారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్(మేడ్చల్): అధ్యక్షా, ఎట్‌లీస్టు మీకు ధన్యవాదాలు గొంతుచించుకున్న తరువతైనా మీరు మైక్ ఇప్పించారు. కొశ్చన్ అవర్ లోపట ఏదైనా ప్రశ్న వేసినప్పుడు అనుబంధంగా వారు ప్రశ్న అడుగుతున్నారు. సభ్యుడు పనికి ఆహారం పథకం గురించి క్వొశ్చన్ వేస్తూ ముఖ్యంగా మా పార్టీపైన ఒక విధమైన ఆరోపణ చేశారు.

(అంతరాయం)

ఇప్పుడు ప్రభుత్వం వాళ్ల చేతుల్లో ఉన్నది, ప్రభుత్వం వాళ్లదే, గతంలో కాని ఇంతకుముందు కాని ఏదైనా పొరపాట్లు జరిగివుంటే విచారించి శిక్షించే అధికారం వాళ్లకి ఉన్నది. పనికి ఆహారం పథకం రాష్ట్ర చరిత్రలోనే ఒక గవర్నమెంటల్ ప్రోగ్రామ్. ఇంత పెద్ద ప్రోగ్రామ్ ఇంత స్టార్టు పిరియడ్‌లో ఏదీ జరగలేదు. అంత పెద్ద ప్రోగ్రామ్ జరిగినప్పుడు ఏదైనా పొరపాట్లు ఉన్నట్లయితే ఆ పొరపాట్లను తప్పనిసరిగా విచారించమనండి . తప్పనిసరిగా దోషులు ఎవరైనా వుంటే వాళ్లని ఉరితీయమని చెప్పండి. మేము వద్దని అనడంలేదు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వాళ్లు ★★ అనేటటువ ంటి పదం వాడడం , దానిపైన మేము సీరియస్ అబ్జక్షన్ చేస్తున్నాము.

MR. SPEAKER: I have expunged.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మామూలుగా ఇక్కడ లైవ్ టెలికాస్టు పెట్టాము. లైవ్ టెలికాస్టు పెట్టి ఇక్కడ రికార్డ్సు నుంచి తొలిగిస్తున్నామని చెబుతున్నాము. జనరల్‌గా స్వీపింగ్ రిమార్క్సు చేసుకుంటూ గౌరవ సభ్యుడు పద్ధతి ప్రకారంగా మా పార్టీని డిఫేమ్ చేయడానికి ఉపయోగిస్తునటువంటి పద్ధతిపైన మీరు రూలింగ్ ఇవ్వాలని చెప్పి నేను కోరుతున్నాను. అదే విధంగా యనీ థింగ్ అండర్ పనికి ఆహారం పథకం లోపల ఏ ప్రాంతంలో ఎవరు ఎలాంటి నేరం చేసినా ఎంక్వైరీ చేయండి, ప్రభుత్వం మీ చేతుల్లో ఉన్నది. జుడిషియల్ ఎంక్వైరీ చేస్తారా? ఏ విధమైన ఎంక్వైరీ చేయించండి. అనవసరమైన విషయాలు మాట్లాడుకుంటూ, ★★* ఈరోజు పథకాన్ని మేము తీసుకొచ్చి కష్టపడి నిధులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని మేము ప్రయత్నం చేశాము తప్ప, ఎవర్నీ వెనుకవేసుకొచ్చే ప్రయత్నం మేము ఎన్నడు చేయలేదు. వందలమందిపైన యాక్షన్ తీసుకున్నాము.

మిస్టర్ స్పీకర్: దేవేందర్‌గౌడ్‌గారు చెబుతున్న అన్‌పార్లమెంటరీ పదాలను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, అధికారం వాళ్ల చేతుల్లో ఉన్నది, కావాలని ప్రజలలో తెలుగుదేశం పార్టీని స్వీపింగ్‌గా జనరలైజ్ చేసుకొని వారు మాట్లాడారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇది ఒక ప్రశ్నకు సమాధానంగా ఉత్పన్నమైన వాతావరణం . ప్రశ్న అందరికి తెలిసిందే, పనికి ఆహారం పథకం ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో జరిగేటటువంటి అవకతవకలు గురించి ప్రశ్న. ప్రశ్న దానికి సంబంధించినది. గౌరవ వివేకానందరెడ్డిగారు అనుబంధ ప్రశ్న వేస్తూ ఒక సామెత చెప్పి వాజిపాయ్‌గారు పంపించిన బియ్యం తెలుగుదేశం పార్టీ దొంగల పాలైంది అనే మాట అన్నారు.

(అంతరాయం)

అసలు ఒక అనుబంధ ప్రశ్న వేస్తే ఆ అనుబంధ ప్రశ్నకు మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారో వినే ఓపిక లేకపోయినట్లయితే ఎట్లా అండీ. అసలు ఏమి జరగలేదు, ఏమి చెబుతారో ఆగండి, ★★ లేరని చెబుతారో ఆగండి, మంచి మాట చెబుతాము అంటే అది వినేటట్టుగా లేరా? మీరు మంత్రులుగా పనిచేసినటువంటి వారు, ఇదే పద్ధతి, దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూవుంటే మేము అందరం కూడా సైలంట్‌గా కూర్చొన్నాము. వారు సమాధానం చెబుతున్నారు. వారి మాట వినేందుకు మీకు ఓపిక ఉండాలి,

(అంతరాయం)

---

* Expunged as order by the Chair

బియ్యం సంగతి కాకుండా ఇంకా ఏమైనా చెప్పమంటారా? ఒట్టి బియ్యం చాలదా? దీంట్లో ఒకటే ప్రశ్న వినలేక, తెలుగుదేశం పార్టీ వారి దొంగలు పాలైంది అన్నారు. వారు అభ్యంతరం తీసుకున్నారు. తమరు ఆలోచించవలసింది, అన్‌పార్లమెంటరీ అని తమరు అనుకుంటే తీసివేయవచ్చు, కాని దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ వారు గజదొంగల పార్టీ అన్నారు. అది సబబేనా, అది న్యాయమేనా, తెలుగుదేశం పార్టీని అంటే తప్పు, కాంగ్రేస్ పార్టీ అంటే గజదొంగల పార్టీ అని వాళ్లు ఒక మాట అన్నారు. దీని పైన విచారణ చేయండి, విచారణని వదిలిపెడతారని పొరపాటున ఎవరన్నా కలలు కంటూవుంటే పొరపాటు. రాష్ట్రానికి అప్రదిష్ట తెచ్చినటువంటి ప్రోగ్రాము, దేవేందర్‌గౌడ్‌గారు అనేక సార్లు లోపల, బయట కూడా ఒక మాట అన్నారు. మాసివ్ ప్రోగ్రామ్ 10 నుంచి 15 శాతానికి అవినీతికి ఆస్కారం వుంటుంది. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు శాసనసభలో దీనిలో 10 నుంచి 15 శాతం వరకు అవినీతి ఉండవచ్చు అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అజిత్‌సింగ్‌గారు రాష్ట్రంలో పరిశీలన చేసి 10 శాతం వరకు అవినీతి ఉండవచ్చు అన్నారు. అంతేకాదు ఇప్పుడు నేను కూర్చొన్న స్థానంలో అశోకగజపతిరాజు, రెవెన్యూ మంత్రిగా ఇది ఒక మాసివ్ ప్రోగ్రామ్ ఎప్పుడు జరగనటువంటి పెద్ద ప్రోగ్రామ్ అప్టు 10 నుంచి 20 శాతం వరకు ఉండవచ్చునని అన్నారు. రికార్డ్సు తిరగ వేయండి . నేను ఈ పర్సంటేజి జోలికి వెళ్లడం లేదు. తప్పులు జరిగాయని వారు కూడా అంగీకరించారు. నేను అడిగేది ఏమంటే తప్పులు జరిగినప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు. విచారించాలా ? అక్కరలేదా? తప్పు జరిగితే ఏమి శిక్ష వేశారు? నేను ఎన్నో సార్లు చెప్పాను, కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంగళగిరిలో కేవలం 12 బస్తాలు బియ్యాన్ని ఫుడ్‌గ్రైన్ డీలర్ దగ్గర రైస్ మిల్లర్ కొంటే 6 నెలలు కఠిన శిక్ష అనుభవించారు. వందల, వేల లారీలు, కోట్ల రూపాయాల ఖరీదు చేసేవి, డైరీ కూడా దొరికింది, ఎవరు అమ్మారు? ఎన్ని బియ్యం ఏ రేటుకు కొన్నారు? ఏ లారీలో వచ్చింది? అవి తిరిగి ఏ లారీలో, బాంబాయికి, కోయంబత్తూరుకు ఎలా పంపించారు? వివరాలు అన్నీ దొరికాయి, ఏమి చర్య తీసుకున్నారు.

ఉ.10.40

అధ్యక్షా, అసలు ఒక రైస్ మిల్లు అంటూ లేకుండా రైస్ మిల్లు పేరుతో 141 లారీల బియ్యాన్ని తీసుకెళ్లి డెలివరి ఇచ్చాడు, పేమెంట్ తీసుకున్నాడు. దానిపై మీరేమి విచారణ చేశారు? బియ్యం ధాన్యం అయ్యాయి, ధాన్యం బియ్యం అయ్యాయి. ఇట్లా అంటే ధాన్యం అయిపోతాయి, ఇట్లా అంటే బియ్యం అయిపోతాయి. అధ్యక్షా, ఇవన్నీ జరిగితే విచారణ చేయకుండా ఎట్లా ఉంటాము? విచారణ చేస్తాము. కొంచెం ఓపిక పట్టండి. వివేకానందరెడ్డిగారు ఒక మాట అన్నారు. ''మీరు అట్లా అనకండి'' అని వారు చెబుతారని నేను అనుకున్నాను. కొంచెం ఓపిక పట్టండి. ఒక మంచి మాట అన్పించుకుందాం. ఇది ఎవరి మీద కక్ష సాధించటానికి కాదు. వాస్తవాలు దేశానికి తెలియాలి. మాసివ్ ప్రోగ్రామ్, మాసివ్ ప్రోగ్రామ్ అని చెబుతున్నారు. ఇందులో మాసివ్ స్కేల్‌లో అవినీతి జరిగితే వదిలిపెట్టమని ఎవరైనా చెబుతారా? మీరు చెప్పరని నాకు తెలుసు. దేవేందర్‌గౌడ్‌గారు విచారణ జరపమని ముందుకు వచ్చారు. చాలా సంతోషం, వారిని అభినందిస్తున్నాను. ఎట్లా చేయాలో ఆలోచిద్దాం. ఒక్కో జిల్లాకు ఒకటి పెట్టాలా, మొత్తం జిల్లాలన్నింటికీ కలిపి ఒకటి పెట్టాలా అనేది ఆలోచిద్దాం. వెనుకటికి రావుగోపాలరావు ★★ *అని చెప్పినట్లు ఎట్లా చేయాలో ఆలోచిద్దాం. ఏవిధంగా చేయాలో జాగ్రత్తగా ఆలోచించి ఈ దోపిడీని అరికట్టటానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. గౌరవసభ్యులు ఉపప్రశ్న వేసేప్పుడు ఒక మాట అందులో తప్పితే, వారికి కష్టం కలిగించేట్లుగా మాట్లాడితే ఆ మాటను మీరు తీసివేస్తామని అన్నారు, తీసివేయండి. అదేవిధంగా దేవేందర్‌గౌడ్‌గారు అన్న మాటను కూడా తొలగించమని కోరుతున్నాను.

డా. ఎన్. జానార్దనరెడ్డి(నాగర్ కర్నూలు): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

---

* Expunged as order by the Chair

MR. SPEAKER: Janardhana Reddygaru, what is your Point of Order? The issue is very celear. As far as Food for Work irregularities are concerned supplementaries should be posed అని నేను చెప్పాను. If anything un-parliamentary rolls in from either side , that will be expunged. అలాగే మాట్లాడేప్పుడు మెంబర్స్ restraintగా ఉండాలని గతంలో చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. It is better if the Members kindly yield to the advice of the Chair and maintain restraint.

డా. ఎన్. జనార్దనరెడ్డి: నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని గొంతు చించుకున్నాను అధ్యక్షా.

(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం)

MR. SPEAKER: There is no Point of Order. He wants a clarification and I allowed it.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఒక్క క్లారిఫికేషన్ అడుగుతాను. రోజూ చుస్తున్నాము. నిన్న పేపర్లలో పెద్దపెద్ద అక్షరాల్లో వచ్చింది. హైదరాబాద్ అంతా పైరవీకార్లతో కిటకిటలాడుతోందని వచ్చింది. కానీయండి. కొంచెం వెయిట్ చేయండి.

MR. SPEAKER: Janardhana Reddygaru, you wanted a clarification. హౌస్ ఆర్డర్‌లోకి వచ్చేవిధంగా క్లారిఫికేషన్ అడగండి.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఈరోజు రోశయ్యగారు మాట్లాడుతూ 10%, 20%, 30% అంటూ ఏదేదో మాట్లాడుతూ ఉన్నారు. మిల్లులు లేకపోయినా సృష్టించామని అంటున్నారు. వారు ఈ రోజు అధికారంలో ఉన్నారు. నేను సూటిగా ఒక విషయం అడుగుతున్నాను. నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఒక్క నారాయణఖేడ్ మండలంలోనే కోట్లాది రూపాయలు కాంగ్రెస్‌వారు భోంచేస్తే 17 మంది సర్పంచ్‌లను సస్పెండ్ చేసిన విషయాన్ని వారి దృష్టిలోకి తీసుకువస్తున్నాను. భారతదేశంలోని ఏ ప్రభుత్వం చేయలేదు. ఏ ప్రభుత్వం చేయని విధంగా శాంక్షన్స్ అన్నీ ఇంటర్‌నెట్‌లో పెట్టించాము. కాంగ్రెస్‌వారు ఏదైనా కంప్లైంట్ చేస్తే ఆనాడు మేము విచారణ చేయలేదా? ఒక్క తెలుగుదేశం పార్టీ వారే పనులు చేశారా? అన్ని పార్టీలకు సంబంధించిన వారు ఆరోజు పనులు చేయలేదా? అధ్యక్షా, నిన్న శరద్‌పవార్‌గారు పార్లమెంట్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. రైతుల ఆత్మహత్యలపై ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వీరు ఇక్కడ 3000 మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆయన మాత్రం 200 మందే ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. వీరికి కేవలం గత ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోద్దామనే, మట్టి చల్లుదామనే ఉద్దేశ్యం తప్పించి మరొక ఉద్దేశ్యం లేదు.

MR. SPEAKER: What is the clarification you wanted Janardhana Reddygaru?

డా. ఎన్. జనార్దనరెడ్డి: వారేదే మంచి చేస్తారని అధికారం ఇస్తే ఈరోజువరకు సబ్సిడి విత్తనాలు కూడా ఇవ్వలేదు.

మిష్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారూ, మీరు కూర్చోండి. వివేకానందరెడ్డిగారు మీరు క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నేను చాలా శాంతంగా, ప్రశాంతంగా మాట్లాడేవాడిని. నన్ను ఇలా రెచ్చగొట్టటం ఏమీ బాగోలేదు. సర్, నేను ఒక్కసారి మాత్రమే అన్నాను. వివేకానందరెడ్డిగారు ఏదో అనకూడని మాట అన్నారని వారు అన్నారు. మీకు అది బాగోలేకుంటే తీసివేయండి. నేను మాత్రం ఒక్కసారే అన్నాను. మా దేవేందర్‌గౌడ్‌గారు ఎన్నిసార్లు ఆ మాటను అన్నారో గుర్తుచేసుకోవాలి. దానినిబట్టి మీ మీద వారికి ఉన్న కక్ష్య ఏమిటో అందరికీ అర్థమౌతోంది. మీ పార్టీ మీద కక్ష్య పెట్టుకుని

ఎన్నిసార్లు అన్నారో ఒక్కసారి అర్ధంచేసుకోవాలి. అధ్యక్షా, జనార్దనరెడ్డిగారు మాట్లాడుతూ పనులు ఒక్క తెలుగుదేశం వారమే చేశామా, కాంగ్రెస్‌వారు చేయలేదా అని అడిగారు. ఏమో సర్, మాకేమి తెలుస్తుంది సర్. అప్పుడు మేము అర ఎమ్.ఎల్.ఎ.లము. గత అసెంబ్లీలో హాఫ్ ఎమ్.ఎల్.ఎ.లుగా ఉన్నాము. మాకు పనులు చెప్పే శక్తిగాని, అధికారంగాని లేదు. అర ఎమ్.ఎల్.ఎ.లకు అర బస్తా కూడా మీరు ఇవ్వలేదు. మీకు ఇంతకంటే ఏమి చెప్పాలి? మీరింకా ఏదేదో అడిగారు. ఎంక్వైరీ కావాలంటే వేసుకోండని అన్నారు. ఇదే మాటను 15-11-02లో డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఇదే సభలో అడిగారు. "మీకు ధైర్యం ఉంటే సభాసంఘాన్ని వేయండి, మేము ఇవన్నీ ఋజువు చేస్తాము, ఒక మంచి మెస్సేజ్ ఇస్తాము, ఎకౌంటబిలిటి చూపిస్తాము" అని వారు అడిగితే మీరేమి చెప్పారో ఒక్కసారి గుర్తుచేసుకోమని సభ్యులకు తెలియచేస్తున్నాను. సర్, ఉరితీయమవంటున్నారు. ఉరితీస్తే ఒక మెంబర్ తగ్గిపోతాడేమో ఒక్కసారి ఆలోచించుకోండని కోరుతున్నాను. ఒక్కసారి వారు ఖచ్చితంగా ఆలోచించుకోవాలి.

మొట్టమొదటిసారిగా పనికి ఆహారం పథకం బియ్యాన్ని ఆనాటి ఫైనాన్స్ మినిష్టర్‌గారి సొంత నియోజకవర్గంలో పట్టుకున్నారు. అంతకంటే నేనేమీ చెప్పటంలేదు. మా జిల్లాలో 427 లారీలు పట్టుకున్నారు. అవి పనికి ఆహారం పథకం బియ్యమని పోలీసులు, రెవెన్యూ అధికారులు నోటిఫై చేసి పట్టుకున్నారు. ఇప్పుడు కేసులు ఉన్నాయంటే 427 కేసులు ఉండాలి. కనీసం 27 కేసులైనా ఉన్నాయేమో చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ స్కామ్‌గురించి, పనికి ఆహారం పథకం స్కామ్‌గురించి చెప్పాలంటే పొలిటీషియన్స్, అఫిషియల్స్, నాన్-అఫిషియల్స్ కలిసి చేసిన దారుణమైన దోపిడీ ఇది. నెల్లూరులోనే దాదాపు 40 రైస్ మిల్లుల మీద రైడ్ చేయటం జరిగింది. ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలో, ఆనాటి మాజీ మంత్రిగారి నియోజకవర్గంలో 40 రైస్ మిల్లులపై రైడ్ చేసి అందులో పనికి ఆహారం పథకం బియ్యం పట్టుకోవటం జరిగింది.

మిష్టర్ స్పీకర్: ప్రశ్న అడగండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నన్ను మీరు మొదటనుండి చూస్తున్నారు. మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చున్నాను. ఎప్పుడు లేవమంటే అప్పుడు లేచాను. ఎప్పుడు మాట్లాడమంటే అప్పుడు మాట్లాడాను. మీరు ఫలానాది మాట్లాడమంటే అదే మాట్లాడాను. ఫలానాది మాట్లాడవద్దంటే అది మాట్లాడలేదు. మీరే చూడండి సర్. నేను ఎంత ఒబిడియెంట్‌గా ఉన్నానో ఒక్కసారి ఆలోచించండి.

మిష్టర్ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, పనికి ఆహారం పథకంగురించి మనం తెలుసుకోవాలంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత యావత్ భారతదేశంలో జరిగిన అతి పెద్ద స్కామ్ ఏదైనా ఉందంటే అది ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన పనికి ఆహారం పథకమేనని నేను మనవిచేస్తున్నాను.

ఉ. 10.50

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంప్లీట్ చేయండి. ఇది క్వశ్చన్ అవర్ అండీ ఒక ప్రశ్న అడగడానికి ఇంత సేపైతే ఎలాగండీ? త్వరగా కంప్లీట్ చేయండి. ప్లీజ్.........

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అయిపోయింది సార్.......ఒకటి రెండు విషయాలు చెప్పి ముగిస్తాను సర్. అధ్యక్షా, ఇది ఒకమాసివ్ ప్రోగ్రామ్ అన్నారండీ. కాని నా దృష్టిలో ఇది మాసివ్‌గా జరిగిన ఒక దారి దోపిడీ అండీ. ఇటువంటి స్కామ్ ఎక్కడా

లేదండీ. అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఏమి జరిగిందంటే ఒక గీత వుంటే దాని పక్కన మరొక పెద్ద గీత గీసి ఇది దానికంటే పెద్దది అనే పరిస్థితి వచ్చింది. ఈ స్కామ్‌లో పట్టుబడిన లారీలనుకాని, సీజ్ చేసిన బియ్యాన్ని కాని అందుకు బాధ్యులైన వారిని కాని ప్రాసిక్యూట్ చేసే అవకాశముందా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నేను సంబంధిత మంత్రి గారిని కోరేదేమంటే కనీసం ఇప్పటికైనా ఇలాంటి వాటికి సంబంధించి ఒక అకౌంటబులిటీని ఫిక్స్ చేయకపోతే ఇలాంటి సంఘటనలు పునరావృతం అయి మంచి వారు కూడా చెడిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. కాబట్టి ఇలాంటి వాటిని ఆపాలని కోరుతున్నాను. పబ్లిక్ మనీతో ముడిపడిన ఇలాంటి కేసులన్నింటినీ కేస్ టు కేస్, విలేజ్ టు విలేజ్ ఎంక్వయిరీ చేయించడం కోసం ప్రభుత్వం ఏమైనా ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేపట్టే అవకాశముందా అని నేను మంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఇప్పటికైనా ఈ అవినీతి రావణ రేఖల్ని ఆపే ప్రయత్నం చేస్తున్నారా? ఇందులో అఫీషియల్స్ మరియు రాజకీయ నాయకులు ఈ రెండు వర్గాల వారు ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి వారిపై రెవిన్యూ రికవరీ యాక్ట్ పెట్టే అవకాశాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ పథకం క్రింద జరిగిన పనులన్నీ మనం చూడాలంటే ఒకటే పని చేయాలి. అదేమంటే ఒక బహిరంగ ప్రకటన ద్వారాఆయా గ్రామాలో ఈ పథకం కింద చేపట్టిన పనుల వివరాల గురించిఓపెన్ ఎంక్వయిరీ చేయించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

సర్, ఈ బియ్యం కేవలం చెన్నై మరియు కేరళ రాష్ట్రాలకు మాత్రమే పోయాయా, లేక ఇంకా ఎక్కడికైనా పోయాయా? ఎందుకంటే బియ్యం దొంగతనంతో పాటు ఆ తరువాత ఎక్స్‌పోర్ట్ కూడా చేయడం జరిగింది. ఈ విధంగా చేసిన పాపాల మూటఈ మధ్యకాలంలో పవిత్ర సాగర తీరం కాకినాడలో బయటపడింది. ఇటువంటివి ఇంకా ఏమైనా వున్నాయా? వాటిని కూడా ఎంక్వయిరీ చేయించాలి.

(అంతరాయం)

సర్, రేషన్ షాప్ డీలర్లకు దొంగ కూపన్లు ఇచ్చారు. ఇలాంటివి ప్రభుత్వం దృష్టికి వచ్చాయా అని అడుగుతున్నాను. ఈ డూప్లికేట్ కూపన్ల విషయంలో రేషన్ షాప్ డీలర్లకు ఏమాత్రం సంబంధం లేదు. ఇలాంటి సంఘటనలు మీ దృష్టికి వచ్చాయా అని అడుగుతున్నాను.అధ్యక్షా, ఈ పనికి ఆహార పథకం అనేది గత టీడీపీ ప్రభుత్వ కాలంలో అవినీతి ఆహార పథకంగా మారిపోయింది. దీనికి ఒక సభా సంఘం ద్వారా కాని లేకపోతే ప్రభుత్వ అధికారులతో ఒక కమిటీని వేసి కాని సమూలంగా విచారణ చేయించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు దీనికి ఏమి సమాధానం చెబుతారో విన్న తరువాత అవసరమైతే మాట్లాడడానికి మీకు అవకాశం ఇస్తాను. ప్లీజ్...... దయచేసి కూర్చోండి.

(మళ్లీ అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర రెడ్డి: అధ్యక్షా, దీనిలో అనేక అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని మొదటి ప్రశ్నలోనే జవాబు చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రానికి మొత్తం 54 లక్షల 70 వేలమెట్రిక్ టన్నుల బియ్యం వచ్చింది. ఒక లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం

ఖరీదు రమా రమి వంద కోట్ల రూపాయలవుతుందంటే మొత్తం ఎంతవుతుందో మీరే ఆలోచించుకోవచ్చు. మొత్తం 54 లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల బియ్యానికి రు. 5,470 కోట్ల రూపాయలవుతుంది. ఈ రు.5,470 కోట్లు కేవలం 40 శాతం రైస్ కాంపోనెంట్‌కు సంబంధించింది మాత్రమే. మిగిలిన 60 శాతం క్యాష్ కాంపోనెంట్‌గా వుంటుంది. ఈ క్యాష్ కాంపోనెంట్‌ను పూర్తిగా ఖర్చు పెట్టలేదు. ఈ బియ్యంలో ఇంకా 70 వేల టన్నులు మిగిలి వుంది. ఆనాడు రెవిన్యూ మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు కూడా దీనిలో20 శాతం మిస్‌యూజ్ అయ్యిందని ఒప్పుకున్నారు. ఆ సందర్భంలో మిస్ యూజ్ చేసిన ఆఫీసర్స్‌ను దోషులుగా నిర్ధారణ చేసి వారిని సస్పెండ్ కూడా చేయడం జరిగింది. మొత్తం ఎన్ని లారీలు పట్టుకున్నారన్న సమాచారం ఇప్పుడు నా వద్ద రెడీగా లేదు. నాకు తెలిసినంతవరకు ఇప్పటికే ఈ విషయంలో విచారణ జరిగింది కాబట్టి మరల విచారణ చేయవలసిన అవసరం లేదని నేను అనుకుంటున్నాను.

(మళ్లీ అంతరాయం)

ఎందుకంటే ఈ విషయంలో అనేక అవకతవకలు జరిగిన మాట వాస్తవమే. అందుకువిచారణ జరిగింది. దోషులను సస్పెండ్ చేయడం కూడా జరిగింది. కాబట్టి ఈ విషయంలో ఇంతకంటే అవసరం లేదు.

శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డిః అధ్యక్షా, ఈ కార్యక్రమంలోఅవకతవకలు ఒక్క ప్రాంతంలోనే కాదు రాష్ట్రంలోని మొత్తం 294 నియోజకవర్గాలలోని అన్ని మండలాలలో కూడా జరిగింది. ఉదాహరణకు మా సర్వేపల్లి నియోజకవర్గంలో ఇరిగేషన్‌కు సంబంధించి ఈ పథకం కింద జరిగినపనులను పరిశీలిద్దామని మొన్ననే సంబంధిత జేఈలను తీసుకొని వెళ్లి చూడగా అక్కడ కాలువ త్రవ్వకాలకు సంబంధించి బియ్యం మాత్రం ఖర్చు పెట్టారు కాని పని మాత్రం చేయలేదు.

ఉ.11.00

ఏమి పని చేశారని అడిగితే, గడ్డి కోశాం, బియ్యం ఇచ్చారని చెప్పారు. ఏమయ్యా, ఎందుకు చూడలేదు, ఎందుకు ఇచ్చారని అడిగితే, ఆ జె.ఇ. గారు ఏమి చెప్పారంటే మాకు పని చేసే సమయం కూడా ఇవ్వలేదు, నెలలో ముప్పై రోజులూ బిల్లులు చేయడానికే టైము సరిపోతోందన్నారు. ఒకే పనికి మూడు డిపార్టుమెంట్ల నుంచి బిల్లులు ఇచ్చిన పరిస్థితి వుంది. దీనికి సంబంధించి డీటెయిల్డ్ ఎంక్వైరీ వేయాలి. ఒక్కొక్క నియోజకవర్గంలో రూ. 10 నుంచి రూ. 15 కోట్ల బియ్యం ఇవ్వడం జరిగింది. దీంట్లో కనీసం 70 నుంచి 80 శాతం తినేయడం జరిగింది. 20 నుంచి 30 శాతం అధికారులు, 70 శాతం ప్రజాప్రతినిధులు తిన్నారు. బియ్యం పనులు రాక ముందు ఆనాడు వాళ్లందరూ కూడా సైకిళ్ల మీద తిరిగే వారు. కాని ఈరోజు వాళ్లంతా కార్లలో తిరుగుతున్నారు. కాబట్టి ఇకనైనా మీరు సైకిలు గుర్తు తీసేసి కారు గుర్తు పెట్టుకోండి, బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER : The Government has given its reply. అది గాకుండా ఫర్‌దర్‌గా ఏమైనా కావాలంటే ప్రభుత్వాన్ని అడగండి. స్పెసిఫిక్ ఇది ఇలా జరిగింది, అలా జరిగిందని చెప్పుకుంటూ పోతే సమయమంతా దానికే సరిపోతుంది. Any thing more than the Minister's reply, you can ask. Don't mention individual cases. It has been accepted that the irregularities have taken place.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తన సమాధానంలో కొంత వాస్తవం చెప్పడం జరిగింది. అధ్యక్షా, మీరు కూడా ఆనాడు కాంగ్రెస్ పార్టీ తరపున విప్‌గా వున్నారు, మనమంతా ఎన్ని దఫాలుగా ఈ విషయం గురించి ఆనాడున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించినా సరైన సమాధానం రాలేదు. దాని మీద ఎంతో ఒత్తిడి చేసినా కూడా ప్రభుత్వం సమాధానం చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. వాస్తవాలు వెల్లడి చేయడానికి అవకాశం రాలేదు ఆనాడు కూడా . గతంలో ఇటువంటి ప్రశ్న అడిగితే ఆనాడున్న పెద్దలు రెవెన్యూ మంత్రిగారు సమాధానం చెప్పినపుడు అప్పటికే రూ. 3600 కోట్ల బియ్యం ఈ రాష్ట్ర

నికి వచ్చింది. ఇది విస్తృత ప్రయోజనాల కోసం, పేద వర్గాల కోసం కేంద్రం నుంచి మేము కాబట్టి ఈ బియ్యం తెచ్చాం, ఈ దేశంలో ఇంకెవరికీ ఈవిధంగా ఇవ్వలేదు, అయితే 20 శాతం దుర్వినియోగం అయిన మాట వాస్తవమని ఆనాడు వారు ఒప్పుకోవడం జరిగింది. జరిగినటువంటి అవినీతికి ఆనాడు అధికార ముద్ర పడింది ఇదే శాసనసభలో . ఇటువంటి దురదృష్టకరమైన మెస్సేజ్ రాష్ట్రంలో క్రింది స్థాయిలోకి వెళ్లింది. దాన్ని ఆసరాగా చేసుకున్నారు. రూ. 5470 కోట్ల తర్వాత ఇంకా బియ్యం పెరిగితే, మొత్తం లెక్క చూపినపుడు ఆనాటికే రూ. 1000 కోట్ల పైనే ఈ రాష్ట్రంలో ఈ పనికి ఆహారం పథకం క్రింద దుర్వినియోగం జరిగిందని చెప్పడం జరిగింది. పత్రికలలో గాని, వివిధ అధ్యయన సంస్థలలో గాని దీని మీద చాలా క్షుణ్ణంగా రిపోర్టులు ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, నేను ఎవ్వరికీ ఆపాదించడం గాని, తప్పు పట్టడం గాని చేయడం లేదు . ఉన్నటువంటి వాస్తవాలు ఈరోజు ఈ సభకు తెలియజేయవలసిన అవసరం వుంది, ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియవలసిన అవసరం వుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో బియ్యం ధాన్యంగా మారిన సంఘటన మనకందరికీ తెలుసు . ఆనాడు బియ్యం ధాన్యంగా మారడానికి ప్రభుత్వంలో ఉన్న వారు ఎవరు ప్రయత్నం చేశారో పత్రికలలో కూడా వచ్చింది. పత్రికలలో రిపోర్టులు కూడా వచ్చాయి. బియ్యం లారీని విడిపించిన మంత్రి సుబ్బారాయుడు, అది కేబినెట్ మంత్రి ఆహారమని డిఎస్‌పి గారి స్టేట్‌మెంట్ – ఇవన్నీ కూడా మనం పత్రికలలో చూశాం . అయితే ఆనాడు ఈ విషయం పై ప్రభుత్వం రామకృష్ణయ్య గారి కమీషన్ వేసింది. రామకృష్ణయ్య గారి కమీషన్ ప్రభుత్వానికి తన రిపోర్టు కూడా సమర్పించడం జరిగింది. ఆ రిపోర్టులో ఉన్నదంతా చెప్పలేను గాని, రెండు మూడు వ్యాఖ్యాలు తమ ముందు ఈ సభలో పెట్టవలసిన అవసరం వుంది. 'To establish that the stocks meant for Food For Work Programme from a particular area are diverted or not diverted, a detailed field investigation is required"అని రిపోర్టులో చెప్పారు. ఈ రిపోర్టును ఆనాడున్న ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. ప్రభుత్వం వేసినటువంటి కమిషన్ అధికారి ఒక సీనియర్ అఫీషియల్ . ఆ రిపోర్టులో చెప్పిన విధంగా ఫీల్డ్ ఎంక్వైరీ జరిగిందా? జరిగితే ఏమి వాస్తవాలు బయటకు వచ్చాయి? ఎంత బియ్యం దుర్వినియోగం అయింది? ఎంతమంది దీంట్లో ఇన్వాల్వ్ అయ్యారు? ఇన్వాల్వ్ అయిన వాళ్లలో అధికారులున్నారా, రాజకీయ నాయకులున్నారా? ఆనాడున్న మంత్రులు, శాసనసభ్యులు ఇందులో ఇన్వాల్వ్ అయ్యారా? అనే వాస్తవాలు ప్రభుత్వం బయటకు తీసిందా? వాటన్నింటి గురించి చెప్పవలసిన బాధ్యత ఈ నాడు ఈప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

అధ్యక్షా, నేను పొరపాటు మాటలు మాట్లాడడం లేదు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు ఇతర సంస్థల నుంచి గ్రాంటుగా గాని, అప్పులుగా గాని తెచ్చుకుని అవి పేద వర్గాలకు ఉపయోగపడే విధంగా ప్రయత్నం చేస్తున్న విషయం మనకు తె లుసు . ఆరోజు డిఎఫ్ఐడి వాళ్లు సమర్పించిన ఒక నివేదిక మన ముందుంది, అందులోని రెండు, మూడు లైన్లు మీ ముందు చెప్పవలసిన అవసరం వుంది. 'The evidence presented in this paper shows how very generous allocation of rice to Andhra Pradesh which resulted largely due to the political leverage of the TDP with the Centre and it did provide abundant employment for their very poor. Although it could be argued that the Government of Andhra Pradesh till several birds with one stone by giving something to everyone, political allies, the poor, the local leaders and the Government Officials......"అని కామెంట్ చేయడం జరిగింది. ఇది కూడా పట్టించుకున్న పరిస్థితిలో ప్రభుత్వం లేదు. దీని మీద ఇప్పుడు ప్రభుత్వం వివరణ ఇవ్వవలసిన అవసరం వుంది. అలాగే బియ్యం రీసైక్లింగ్ కూడా జరిగింది. ఇచ్చిన బియ్యం తిరిగి తిరిగి మళ్లీ ఎఫ్‌సిఐ గోడౌన్స్‌కు చేరింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఈబియ్యం తిరిగి తిరిగి మళ్లీ ఎఫ్‌సిఐ గోడౌన్స్ కు చేరిందని పూర్తిగా ఆనాడు పత్రికలలో వచ్చింది. ఎఫ్‌సిఐ అధికారులు ఆనాడు దీని మీద ఒక రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి – అధికార పార్టీ సభ్యులు ఎక్కువ సమయం తీసుకుని ఉపన్యాసాలు చేస్తున్నారని, వారిని ఏవిధంగా అంత సేపు అనుమతిస్తున్నారని గౌరవ సభాపతితో వాగ్వాదం చేశారు. )

(ఇదే సందర్భంలో అధికార పార్టీ సభ్యులు కూడా లేచి – We want enquiry, We want enquiry అంటూ పదేపదే నినాదాలు చేశారు.)

MR. SPEAKER : Ramanarayana Reddy Garu, Please complete. This is Question Hour Do you want to add any thing more than the reply given by the Minister? ఎవరి convenience ప్రకారం వాళ్లు మాట్లాడుతున్నారు. దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. Please take your seat. నేను మినిష్టర్ గారిని పిలుస్తున్నాను, దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. మినిష్టర్‌గారూ, మీరేదైనా చెబుతారా? I have called Minister.

ఉ.11.10

(కాంగ్రెస్ సభ్యులు వి వాంట్ జస్టిస్ అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. I will come to you. మీకు కూడా అవకాశం ఇస్తాను. మీరు వెళ్లి కూర్చోండి. నేను చెబుతాను.

(అంతరాయం)

(టిఆర్ఎస్ సభ్యుడుశ్రీ ఎస్.రామలింగారెడ్డి ఉన్నమాటంటే ఉలుకెందుకు? బియ్యం దొంగఅంటే తడుముకోవడం ఎందుకు అనే ప్లే కార్డ్ సభలో ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్: రామనారాయణ రెడ్డి గారు కూర్చోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు, కాంగ్రెసు సభ్యులు వారి వారి సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు.)

ఇది పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్. సప్లిమెంటరీస్‌లో పేర్లు ఉన్న వారికి అవకాశం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను. అటు వైపు, ఇటు వైపు అంటే సమయం వృథా అవుతుంది. I have called the Minister. ప్రతిసారి ఇలా అంటే ఎలా? షార్ట్ డిస్కషన్ అంటే నాలుగు గంటలు మాట్లాడుతాము అంటారు. ఎలా? Ramnarayana Reddy Garu please take your seat. మీ ప్రశ్నలు మీరు అడిగారు. Government has given its reply. మీరు డిమాండ్ చేశారు. ఇన్ఫర్మేషన్ ఉంటే పాస్ ఆన్ చేయండి. Ramnarayana Reddy Garu what is your demand? Please complete. You do not go into the details.

SRI ANAM RAMNARAYANA REDDY: I have more information with me.

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి: కరువు ఉందంటే ఐదు నిమిషాలు మాట్లాడనివ్వలేదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః విషయం చెప్పకుండా క్వశ్చన్ అంటే ఎలా? ఇంకా చెప్పవలసినవి, ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసినవి కొన్ని విషయాలున్నాయి. కొన్ని మాత్రమే చెప్పాను. ప్రస్తుతం మంత్రిగారి వద్ద నివేదికలు లేవు కాబట్టి చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో ఎఫ్‌సిఐలో రీసైకిలింగ్ జరిగింది. ఎఫ్‌సిఐ వారు వ్రాసిన ఉత్తరాన్ని మీకు చెప్పాలనుకుంటున్నాను.. మెదక్ జిల్లా కలెక్టరుకు చెప్పడం జరిగింది. Signs of recycling of rice are found in respect of fifteen trucks totalling to 3,162 bags pertaining to different parties అని చెప్పి, రీ సైకిలింగ్ జరిగిందని ఎఫ్‌సిఐ అధికారులు చెప్పడం జరిగింది. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

MR.SPEAKER: If you have more information, you can pass it on to the Government. But it is not proper. You please take your seat.

(INTERRUPTIONS)

I am withdrawing the mike. You please take your seat. Nothing more. I am not allowing. If you want any more discussion on this, you please come in another form. I will allow.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డిగారు ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖలో............

(అంతరాయం)

MR.SPEAKER: I am sorry. If there is more information, you pass it on to the Government. You please take your seat. Chandrababu Naidu Garu, I have called the Leader of the Opposition. Ramnarayana Reddy Garu, please take your seat.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. I cannot ask if the House is not in Order.

MR.SPEAKER: Everybody has to cooperate with the Speaker. Everybody has to be cooperative. No, I am not allowing anybody. Please take your seat. This is not the way.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః మాకు అవకాశం ఇవ్వరా?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః సప్లిమెంటరీస్‌కు అవకాశం లేదా?

MR.SPEAKER: Government has been very clear. If there is anything more, you pass on the information to the Government. ప్రభుత్వం జవాబు చెప్పాలి.

(అంతరాయం)

వారి పేరు ఉందని అలౌ చేస్తున్నాను. Ramnarayana Reddy Garu, I have already given you ample time. You just put forward your demand and close it.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః రఘువీరారెడ్డిగారు మెంబర్‌గా ఉన్నప్పుడు, ప్రతిపక్షనాయకుడుగా రాజశేఖర్ రెడ్డిగారు అప్పటి ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. అనంతపురం జిల్లాలో కోట్లాది రూపాయలు బియ్యం దుర్వినియోగం అయ్యాయి. అది ఏమైందో తెలియదు. ఆ లేఖ ఇప్పటి వరకు వెలుగు చూడలేదు.

ఉ.11.20

అధ్యక్షా, ఆనాటి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ లీడర్‌గా, ఈనాటి ముఖ్యమంత్రిగా వున్న గౌరవనీయులు డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. 3,600 కోట్ల రూపాయల విలువైన బియ్యంలో దాదాపు 1,000 కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది. దీనిపైన చర్య తీసుకోండి. న్యాయ విచారణ జరిపించండి, నిగ్గు తేల్చండని కోరుతున్నాను. దానికి ఇంతవరకు సమాధానం లేదు. ఆనాడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున మేమంతా కలసి ఆనాటి గవర్నర్‌గా వున్న పెద్దలు డాక్టర్ రంగరాజన్ గారికి ఒక మెమొరాండం ఇచ్చాము. దానిలో వున్న ఒక విషయం మీ దృష్టికి తీసుకొని రావాలి. ఎందుకంటే మంత్రిగారు ......

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఇది పబ్లిక్ డాక్యుమెంట్, దీనిలో ఎటువంటి దాపరికం లేదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు పూర్తి చేయండి. ఆల్‌రెడీ 11.30 అయింది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఇందులో డాక్టర్ యన్. జనార్ధన రెడ్డి గారు, సివిల్ సప్లయిస్ మినిష్టరుగా వున్నప్పుడు accorded Food For Work Programme works to T.D.P. Workers ఆనాడు వున్న పెద్దలు తమ కార్యకర్తలకు ఈ పధకానికి సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేశారు.

( అంతరాయం )

MR. SPEAKER : This is not proper. Ramnarayana Reddy Garu, please take your seat. Wait for the Government reply. I am sorry. రామనారాయణ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. మీరు డిమాండ్స్ చెప్పారు. గవర్నమెంట్ జవాబు కొరకు చూడండి. మీ డిమాండ్ ఏమిటో చెప్పండి. మీరు డిమాండ్స్ చెబుతూ వెళుతున్నారు. వేరే ఫాంలో రండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ సందర్భంలో చాలా విషయాలు చెప్పాలి ఇక్కడ. మంత్రి కోడెల ఇంటిలో తుఫాను బియ్యం, చంద్రమోహన్ రెడ్డి రైసు మిల్లర్ల దగ్గర పట్టుకెళ్లిన బియ్యం అనేవి వున్నాయి. ఇలాంటివి విన్నారా?వీటన్నింటిలో తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న మంత్రుల భాగోతం కూడా వుంది.

( అంతరాయం )

MR. SPEAKER : I am sorry. I cannot allow any more. మీరు కోఆపరేట్ చేయకపోతే I am sorry, Krishna Rao Garu. I am not allowing any body. Veeranna Garu, please take your seat. మీరు అడిగేది మీరు అడిగారు, రిప్లయ్ కొరకు చూడాలి కాని ఈ విధంగా చేయరాదు. Please take your seat. You cannot go on like this. Please wait. This is question hour. You cannot go on like this. I am not permitting anybody. I will be forced to postpone the question. మీరు ఈ విధంగా చేయరాదు. మీరు కూర్చోండి. ఇది క్వశ్చన్ అవర్ కాబట్టి మీరు వేరే ఫాంలో రండి. I am sorry. What is this Ramnarayana Reddy Garu? What is your demand?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు పనికి ఆహారం బియ్యం పథకంలో దాదాపు వెయ్యి కోట్లరూపాయల దోపిడీ జరిగింది. మంత్రిగారి సమాధానంలో సరైన వివరణ రాని కారణంగా చాలా విషయాలు మంత్రిగారికి రీటరేట్ చెయ్యడానికి మీరు నాకు అవకాశం ఇవ్వడం లేదు. ఎవరెవరు ఎంతెంత తీసుకుంది, ఏఏ జిల్లాలలో ఎవరు ఎంతెంత, ఆనాడు వున్న ప్రభుత్వంలో ఏఏ మంత్రులు ఎంతెంత దోపిడీ చేసింది మొదలైన వాటికి సంబంధించిన వివరాలు చెప్పడానికి మీరు నాకు అవకాశం ఇవ్వడం లేదు. వీటి గురించి ఈ రాష్ట్రంలో వున్న ప్రతి ఒక్కరికీ తెలియజేయవలసిన అవసరముంది. అందుకని ఈ రోజు నేను మనవిచేసేది ఏమిటంటే ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి హైకోర్టు ద్వారా గాని లేక సిట్టింగ్ జడ్జి ద్వారా లేదా హౌస్ కమిటీ చేత ఎంక్వయిరీ చేయించాలి. దీనిలో వున్న వేల, కోట్ల రూపాయల కుంభకోణాన్ని వెలికి తీయండి. ఆనాడు వున్న తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలోని మాజీ మంత్రులను, వారి కార్యకర్తలను బయట పెట్టండి. రెవిన్యూ రికవరీ చేయండి. ఈ రాష్ట్రంలో వున్న .....

( అంతరాయం )

MR. SPEAKER : I am sorry. I am not allowing anybody. No more on this. This is Question Hour. You can come in a different form. Then I will allow for discussion.Janardhana Reddy Garu, I am not allowing any body. {ç³ÔZ²™èþ¢Æ>Ë çÜÐèþ$Äæý$…ÌZ ¯óþ¯èþ$ C…™èþMæü…sñý GÌo ^óþÄæý$yé°Mìü ÒË$Ìôý§æþ$. Nagam Janardhan Reddy garu I am sorry . I have called the Leader of Opposition. Please sit down. If you want discussion on this, come in a different form. I will definitely allow. లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడుతున్నారు. మీరు కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇప్పుడు మాకు అర్థం కానిది ఏమిటంటేఈ హౌస్‌లో మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలి లేదా రూలింగ్ ఇవ్వాలి. ఇది పోస్ట్‌పోన్డ్ క్వొశ్చన్. పోస్ట్‌పోన్డ్ క్వొశ్చన్‌పై ఒక్కొక్కరు ఉపన్యాసాలు చెప్పారు. ఇప్పటికే వన్ అండ్ ఆఫ్ అవర్, టూ అవర్స్ అయింది. ఈ రోజు ఇంకొక విషయమేమిటంటే మాపై ఆరోపణలు చేసినప్పుడు, వాటికి సమాధానం చెప్పడానికి మాకు సమయం ఇవ్వాలి. ఇప్పుడు మేము మైక్ కోసం మీతో గట్టిగా మాట్లాడాలో , లేక సమస్య పైన మాట్లాడాలో మాకు అర్థం కాని పరిస్థితి వుంది. రాష్ట్రం అంతటా లైవ్‌లో పోతుంది. ఇందులో దాపరికం ఏమీ లేదు. ఇప్పుడు జరిగింది ఏ విధంగా జరిగింది? మీరు నిస్సహాయులుగా గమ్మునే వున్నారా? లేకపోతే మాకు అవకాశం ఇవ్వలేకపోతున్నారా? మమ్ములను మాట్లాడవద్దంటారా? ప్రతిపక్షంగా వున్న మాపై వారు ఏ ఆరోపణలు చేసినా, ఏ బురద చల్లినా చల్లించుకోమంటారా? ఈ విషయాలపై మీరు క్లారిఫికేషన్ ఇవ్వగలిగితే చాలా బాగుంటుంది. తరువాత వాస్తవాలు మాట్లాడుకోవచ్చు. ఎందుకంటే మీకు కూడా తెలుసు. ప్రతి ఒక్కసారి మేము మాట్లాడినప్పుడు మీరు మైకు కట్ చేసి, రూల్స్ పొజిషన్ గురించి మాకు రిమైండ్ చేస్తున్నారు. ఎప్పుడైనా సరే పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌పై ఒకటిన్నర గంట ఎలా చేస్తారా? రాబోయే రోజులలో ఇదే మాదిరిగా క్వశ్చన్ జరిగేటప్పుడు ఉపన్యాసాలు ఎలా చేస్తారా? అది మీరు చెప్పండి. ప్రొసీజర్ చెప్పండి, తరువాత కావాలంటే మేము మాట్లాడుతాము. ఇటువంటి పరిస్థితి వుంది కనుక సత్‌సాంప్రదాయాలు సృష్టించకపోతే ఇప్పుడు వీరందరూ వచ్చి కూర్చున్నారు. నాకు ఏమీ

అభ్యంతరం లేదు. మీరు కూడా వారిని సపోర్టు చేస్తున్నారు. అవన్నీ కూడా మాకు తెలుసు. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన అవసరముంది.

( అంతరాయం )

రూలింగ్ పార్టీ వారు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో చూడండి. ఇక్కడ ఎవరూ భయపడడం లేదు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారితో 10 శాతం వర్క్సుపైన థరోగా వెరిఫై చేయించాము. దానిపైన చాలామంది సర్పంచ్‌లను రిమూవ్ చేయించి వారిపైన యాక్షన్ తీసుకున్నాము. ఫెయిర్ ప్రైస్ షాపుల పైన యాక్షన్ తీసుకున్నాము. మిల్లర్స్ పైన యాక్షన్ తీసుకున్నాము. వంద మంది అధికారుల పైన యాక్షన్ తీసుకున్నాము. కాంగ్రెస్ పార్టీ వారే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం రానీయకుండా చేయాలనుకుంటే వారి వల్ల కాలేదు. ఈ విషయాన్ని హైకోర్టులో వేశారు.
ఉ.11.30

అధ్యక్షా, అది వీలు కాలేదు. అదే విధంగా ఫుడ్ ఫర్ వర్క్ విషయంలో హైకోర్టులో పి.సి.సి కార్యదర్శి అమాష్ గారు ప్రజాభిప్రాయాల దృష్ట్యా హైకోర్ట్‌లో రిట్ ఫైల్ చేసారు. హైకోర్టు వారు కూడా పేపర్లలో వచ్చిన దానిని ఆధారం చేసుకొని రిట్ ఫైల్ చేయడం కరెక్ట్ కాదని అన్నారు.

(అంతరాయం)

MR. SPEAKER: Please sit down. I have to clarify lot of things today. అందరూ కూర్చోండి.

(అంతరాయం)

I sympathize with some of the Members.

(అంతరాయం)

Please take your seats. I have to set the records quick. అందరూ కూర్చోండి. నేను మాట్లాడిన తరువాత ........

(అంతరాయం)

We have lot of issues. I have to set the records quick. దయచేసి వినండి. ఈ క్వశ్చన్ స్టార్ట్ అయినప్పుడు .........

(అంతరాయం)

ఇది పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్.

(అంతరాయం)

When I am talking, you have to listen. ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

నేను మాట్లాడినతరువాత మీరు చెబుదురు గాని. I want to clarify. Please sit down.

(అంతరాయం)

Please take your seats. Let me clarify few things.

(అంతరాయం)

వెంకటరెడ్డి గారు కూర్చోండి. ఇది పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్. ఈ ప్రశ్న ఎందుకు పోస్ట్‌పోన్ అయిందంటే, ఉ. 9.30 తరువాత వచ్చింది.

(అంతరాయం)

When I am clarifying why do you want to intervene అండి? Leader of the Opposition has sought some clarification. ప్లీజ్ కూర్చోండి. అది ఈరోజు పోస్ట్ చేసారు. It has come up.

(అంతరాయం)

లీడర్ అఫ్ ది అపోజిషన్ క్లారిఫికేషన్ అడిగారు. నేను క్లారిఫై చేస్తున్నాను. ప్లీజ్ కూర్చోండి. ఇది కరెక్ట్ కాదు. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌ను ఈరోజు పోస్ట్ చేసి......

(అంతరాయం)

పోస్ట్ పోన్డ్ క్వశ్చన్ అంటే ప్రధానంగా ఉ. 9.30 తరువాత ఏవైనా ప్రశ్నలు వస్తే సింగిల్ సప్లిమెంటరీ వస్తుంది కాబట్టి క్వశ్చన్ ప్రాధాన్యతను బట్టి, మెంబర్ యొక్క రిక్వస్ట్‌ని బట్టి క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తాం. అదే పద్ధతిలో దీనిని పోస్ట్‌పోన్ చేశాం. వివేకానంద రెడ్డి గారు మాట్లాడుతూ అనేక రకమైన ఉప ప్రశ్నలు వేసి కొన్ని ఆరోపణలు చేసారు. ఒక రాజకీయ పార్టీని తప్పు పట్టారు. దానిని నేను ఎక్స్‌పంజ్ చేస్తూ పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌ను పాటించాలని వారికి మనవి చేస్తున్నాను. తెలుగుదేశం వైపు నుండి క్లారిఫికేషన్ కావాలంటే దేవేందర్ గౌడ్ గారికి అవకాశం ఇచ్చాను. దేవేందర్ గౌడ్ గారు కూడా ఈ విషయంపై మాట్లాడుతూ ఒక ఆరోపణ చేసారు. That remark also has been expunged. దాని తరువాత లిస్ట్‌లో 1,2,3,4 పేర్లు ఎవరివైతే ఉన్నాయో వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. దానిలో లీడర్ అఫ్‌ది అపోజిషన్‌కి అవకాశం వచ్చింది. వారికి అవకాశం వచ్చినప్పుడు వారు క్లియర్‌గా మా వైపు నుండి మాట్లాడుతున్నప్పుడు మైక్ ఎందుకు కట్ చేస్తారని అడిగారు. I want to clarify that. ఈ విధంగా డిఫరెన్సియేషన్ ఉండదని మనవి చేస్తున్నాను. దేవేందర్ గౌడ్ గారి రిమార్క్స్ కాని వివేకానంద రెడ్డి గారి రిమార్క్స్ కాని both have been expunged. మెంబర్స్ రిస్ట్రెయిన్‌గా ఉండాలని మనవిచేస్తున్నాను. ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు అల్లరి చేయడం సరైన పద్ధతి కాదు. This is applicable to everybody. నేను హౌస్‌ని ఆర్డర్‌లో పెట్టాలంటే ఎవరైనా సభ్యులు మాట్లాడేటప్పుడు అల్లరి చేయడం కరెక్ట్ కాదు. కాబట్టి అందరూ అది పాటించాలి. ఎవ్వరూ ఇరిటేట్ అవ్వవలసిన పని లేదు. You cannot get irritated, You have been restrained. This is applicable to everybody. సభ్యులు ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు, వేరే ఎవరైనా మాట్లాడాలనుకుంటే they draw the attention of the chair. Definitely, I will give an opportunity to everybody. ఒకరు మాట్లాడుతున్నప్పుడు మరొకరు విమర్శించం సరి కాదు.It should not be done. పార్లమెంటరీ ఎతిక్స్‌ను పాటించవలసిన అవసరం మనకు ఉంది, ఇష్యూస్ చాలా వస్తాయి, అవి ఇబ్బందికరంగా కూడా ఉండవచ్చు అయినా రిస్ట్రెయిన్డ్‌గా ఉండాలి. సమస్యను ఏ విధంగా టేకప్ చేయాలని ఆలోచిస్తే బాగుంటుంది. నా ఇంటెన్షన్ ఏమిటంటే ఎవరూ కూడా హర్ట్ కాకూడదు. My intention is to ensure that the business listed for the day has to be completed. That is the duty of the Speaker.

(అంతరాయం)

ఉ.11.40

Let us get into the subject. చంద్రబాబు నాయుడు గారు సబ్జెక్ట్‌లో ఉన్నారు. వారు పూర్తి చేస్తారు.

(అంతరాయం)

It has been highlighted. I am aware of each one's difficulties. I called Leader of the Opposition. తరువాత మినిస్టర్ గారు ఆన్సర్ చెబుతారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు ఒకసారి టైం చూసుకోండి. ఈ క్వశ్చన్ మీద ఎంత సేపు డిస్కస్ చేసారో ఒకసారి ఆలోచించండి. క్వశ్చన్ అవర్‌లో ఇది సబబేనా! ఇవన్నీ అనలైజ్ చేసి ప్రజలకు తెలియపరచండి, ప్రజలే అర్థం చేసుకుంటారు.

మిస్టర్ స్పీకర్: నిజమే, సమయం ఎక్కువ అయింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీ మీద మేము ఎందుకు మాట్లాడుతాం? మా హక్కులు హరించే పరిస్థితి వచ్చింది. మా హక్కుల కోసం మిమ్మల్ని రిక్వస్ట్ చేయవలసిన పరిస్థితి వచ్చిందంటే ఎంత దురదృష్టకరమో ఆలోచించండి. మా సెంటిమెంట్స్‌ని, ప్రజల అభిప్రాయాలను మీరు అర్థం చేసుకోవాలి. ప్రతిపక్షం యొక్క హక్కులను మీరు కాపాడకపోతే చాలా ప్రమాదం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదం. దీనిని మీరు ఆలోచించాలి, ఆలోచించి నిర్ణయం తీసుకోండి. మేము కాదనం. ఒక మంచి సాంప్రదాయాన్ని మనం పెట్టాం. ఎలక్ట్రానిక్ మీడియా ప్రజలకు వెళ్తుంది.

(అంతరాయం)

అధ్యక్షా, మీరే ఇందాక ఎక్కువసేపు మాట్లాడారు. మీరు మాట్లాడి, మమ్మల్ని మాట్లాడనివ్వకపోతే ఎట్లా?

(అంతరాయం)

MR. SPEAKER: I sympathize with the Members.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ విషయంలో ఆనాడు పేపర్లలో చాలా స్పష్టంగా వచ్చింది. మొత్తం 23,874 పనులయితే టి.డి.పి 11,705, కాంగ్రెస్ 7964, బి.జె.పి 2382, టి.ఆర్.ఎస్ 1236 అని ఆరోజు పేపర్లలో వచ్చింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆనాడు హైకోర్టుకి వెళ్లారు. ఎట్టి పరిస్థితులలో ఇది జరగనివ్వకుండా సి.బి.ఐకి రిఫర్ చేయాలని వారు ప్రయత్నం చేసారు. హైకోర్టు కూడా ఏ ఆధారం లేకుండా పేపర్లలో వచ్చిన దానిని తీసుకొని రావడం కరెక్ట్ కాదని చెప్పారు. ఈ విషయాన్ని మరచిపోవద్దని తెలియజేస్తున్నాను. ఈ పనుల పైన అప్పుడు ప్రతిరోజు చెప్పాను, ఎన్నికలలో కూడా చెప్పాను. మమ్మల్ని లిస్ట్ పంపించమంటే మొత్తం పనుల వివరాలన్నీ గాంధీ భవన్‌కి కట్ట కట్టి పంపించాను. ఒక్క పని కూడా తప్పు జరిగిందని మీరు చూపలేకపోయారు. రాజకీయంగా బురద జల్లే కార్యక్రమాలే తప్ప మరొకటి కాదు. ఇంతకు ముందు మేము ఎంక్వయిరీ చేశాం, మీరు ఏ ఎంక్వయిరీ చేస్తారో, ఆ ఎంక్వయిరీ చేయండి. జుడీషియల్ ఎంక్వయిరీ చేస్తారా, హౌస్ కమిటీ వేస్తారా, ఆఫీసర్స్‌ని పెట్టుకుంటారా? ఏ ఎంక్వయిరీ అయినా వేసుకోండి కాని బురద జల్లే కార్యక్రమాలు చేయొద్దని మనవి చేస్తున్నాను. రోశయ్య గారు మాట్లాడుతూ దమ్ముంటే దిక్కున్నచోట చెప్పుకోమని అన్నారు. నేను ఆ విషయం గురించి మాట్లాడదలచుకోలేదు. అనవసరంగా ఈ హౌస్‌లో బురదజల్లే కార్యక్రమాలు చెయ్యొద్దని చెబుతున్నాను. మీరు తప్పు చేస్తే వదలమని రోశయ్య గారు చెప్పారు, అలాంటి పరిస్థితులలో మేము లేమని చెబుతున్నాను. ఆ అవసరం రాదని, ఏ ఎంక్వయిరీకైనా మేము సిద్ధంగా ఉన్నాము. దేనికి భయపడేది లేదని చెబుతున్నాను. దయచేసి కాంగ్రెస్ పార్టీ మెంబర్స్‌ని రెచ్చగొట్టి బురద జల్లే కార్యక్రమాలు చెయ్యొద్దనిఅంటున్నాను. నిన్న మొన్న మేము చూశాం, ఇది ప్రారంభం మాత్రమే ఇంకా చాలా ఆరోపణలు చేస్తూ బురద జల్లే

కార్యక్రమాలు కంటిన్యూ అవుతాయన్నారు. అది మేము ఎప్పుడో ఊహించాం. ప్రభుత్వం మీ చేతిలో ఉంది కాబట్టి, మీరు ఏ చర్య తీసుకున్నా దానికి మేము భయపడమని చెబుతున్నాను. మేము న్యాయం చేసాం తప్ప, తప్పులుంటే ఏ ర్య అయినా తీసుకోమని, ఈ హౌస్ కాలాన్ని వృధా చేయకుండా బురద జల్లే కార్యక్రమాన్ని స్టాప్ చేయాలని చెబుతున్నాను. జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని అవసరమయితే సిట్టింగ్ జడ్జ్ ద్వారా చేయమని లేక హౌస్ కమిటీ వేయమని ఏ ఎంక్వయిరీ అయితే ఆ ఎంక్వయిరీ వేసి, దోషులు ఎవరైనా సరే, తెలుగుదేశం పార్టీ అయినా సరే, కాంగ్రెస్ పార్టీ అయినా సరే ఎవరయినా యాక్షన్ తీసుకోమని చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీకి ఒక అలవాటు ఉంది. అది గ్లోబల్ ప్రచారాలు చేయడం, అసత్య ప్రచారం చేయడం.

(అంతరాయం)

అధ్యక్షా, నేను జరిగింది చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మీరు పూర్తి చేయండి. Please get into the subject. సబ్జెక్ట్ కాకుండా వేరే అయితే I will withdraw the mike.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను చెప్పేది మీరు వినాలి. మూడు వేల ఆత్మహత్యలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ఉంది. నిన్న మంత్రి గారు ఇచ్చారు, 1999లో 151, 2000లో 34, 2001లో 62, 2002లో 36, 2003 జూన్ నాటికి 8 మందని ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినతరువాత 640 ఆత్మహత్యలు చేసుకున్నారంటే సిగ్గు పడాలి.

(అంతరాయం)

అందుకని, అసత్య ప్రచారం చెయ్యొద్దు, తప్పుడు ప్రచారం చెయ్యొద్దని మంత్రి గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు ఏ ఎంక్వయిరీ చేసినా తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భయపడే ప్రసక్తే లేదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: I have called Rosaiah garu.

(అంతరాయం)

డీవియేట్ చెయ్యొదు, డీవియేట్ చెయ్యొద్దని మీరే డీవియేట్ చేస్తున్నారు. ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

I am sorry.

(అంతరాయం)

I will come to you. After that I am closing this issue.

(అంతరాయం)

What is this? I am calling Rosaiah garu.

(అంతరాయం)

It is very unfortunate. మీరు కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

ఇప్పటివరకు మీ లీడర్ మాట్లాడారు, మళ్లీ ఒక్కొక్కరూ మాట్లాతాం అంటే ఎట్లా అండి. What is this? Please go and take your seats. I will not allow anybody. చాలా మంది చాలా పేర్లు చెబుతారు. అందరూ రిస్ట్రెయిన్‌గా ఉండాలి. అందరూ వెళ్లి కూర్చోండి. సుబ్బారాయుడు గారు వెళ్లి కూర్చోండి. మీ లీడర్ మాట్లాడారు కదా. వారు వేరే మాట్లాడారు, మేము వేరే మాట్లాడుతాం అంటే ఎట్లా? This is not the correct way. Please take your seats. మేము మాట్లాడేదే కరెక్ట్, వేరే వాళ్లు మాట్లాడేది కరెక్ట్ కాదు అంటే ఎట్లా అండి? సీనియర్ మెంబర్స్ అయి ఉండె మీరు ఈ విధంగా చేయడం మంచిది కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు చేపట్టినటువంటి చర్యలను గురించి క్లుప్తంగా వివరించారు, ఇంకా చాలా ఉండి ఉండవచ్చు. వారిని నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే, ఇంత ఆందోళనగా ఉంది కాబట్టి ఏ రకమైన విచారణ అయినా వేసుకోండని అన్నారు, చాలా సంతోషం. ప్రభుత్వం తొందర పడి సమగ్రమైన విషయం తెలుసుకోకుండా టక్‌మని విచారణ వేయడం, ఎత్తివేస్తాం అనడం కరెక్ట్ కాదు. అధ్యక్షా చర్చ చాలా......

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్ల నాయకుడ్ని పొగడడం వాళ్లకు ఇష్టం లేదేమో! ఇది ఎక్కడి గోల? నేను వారిని అభినందిస్తుంటే ఎందుకు తెలుగుదేశం పార్టీ వారు ఇబ్బంది పడుతున్నారో నాకు తెలియడం లేదు.

శ్రీ ఇ. దయాకర్ రావు : తమరి అభినందనలు మాకు అక్కర లేదు.

శ్రీ కె. రోశయ్య: మీకు ఇష్టంలేకపోతే మీరు వినకండి. మీకు చాలా మాటలు ఇష్టం ఉండవు. చెవులో ఇట్లా పెట్టుకుంటే సరిపోతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, మంత్రి గారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇప్పుడు చాలా చర్చ జరిగింది. విషయం వివరణను అందరం అర్థం చేసుకున్నాం. మామూలుగా తోసి వేస్తే కాదు, సమగ్రమైన సమాచారం సేకరించకుండా తొందర పడి చర్య తీసుకోవడం ప్రభుత్వానికి ఇష్టం లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, మేము ఫైనల్‌గా పంచాయితీ రాజ్ మినిస్టర్ సమాధానం విని ఈ చర్చకు స్వస్తి చెబుదాం. ఎందుకంటే, ఇప్పటికే చాలా మంది మాట్లాడడం, చాలా సీరియస్ అలిగేషన్స్ రావడం, కౌంటర్ అలిగేషన్స్ రావడం జరుగుతున్నాయి. సభను నడపడానికి వారి సమాధానం విన్న తరువాత నెక్స్ట్ ఎజెండాకు వెళ్దాం.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రత్యేకంగా వాయిదా వేసినటువంటి ప్రశ్న ఇంత గందరగోళానికి దారి తీసే పరిస్థితికి వచ్చినందుకు నేను విచారిస్తున్నాను. దీనికి అనేక రకాల కారణాలున్నాయి. వీటిని మీ వైపు నుండి, మా వైపు నుండి రెవ్యూ చేసుకోవాలి. ఇప్పుడు ఫుడ్ ఫర్ వర్క్ గురించి, అవకతవకల గురించి అనేక విషయాలు చర్చించబడ్డాయి. డి.ఎఫ్.ఐ.డి కూడా అనేక రకాల విషయాల మీద ఒక సీరియస్ రిపోర్ట్ గతంలో ఇచ్చింది. ఆ రిపోర్ట్ మనకు దూరంగా లేదు, ప్రభుత్వానికి అందుబాటులోనే ఉంది కాబట్టి దానిని తెప్పించుకోండి. ప్రతిపక్షనాయకులు ఏ రకమైన ఎంక్వయిరీ అయినా పెట్టించండని అన్నారు. నేను మాసీవ్‌గా వచ్చినటువంటి ఏవైనా కొన్ని తప్పిదాలు ఉంటే ఎక్కడో కొద్దిగొప్పో దొరికితే దాని గురించి కాకుండా లారీలలో బియ్యం అక్రమంగా తరలించిన విషయం వాస్తవం. డబ్బులు తినే దగ్గర ఎవరెవరి చేతులు ఉంటాయో, తమరికి బాగా తెలుసు. దీనికి సమగ్రమైన విచారణ అవసరం. మంత్రి గారేమో ఈ విషయంలో ఉత్తిగా కూర్చున్నారు. ఆయన ఆలోచన ఏమిటో నాకు అర్థం కాలేదు. వారు ఎందుకు ఆ విధంగా కూర్చున్నారు? ఇక్కడ పెద్ద లాజిక్ ఉంది.

మిస్టర్ స్పీకర్: వేరియస్ లెవల్‌లో ఎంక్వయిరీ నడుస్తుందని అనే మాట చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య: కాంట్రవర్సీగా ఉండేటువంటి విచారణ కాదు, మెటీరియల్ ఫ్యాక్ట్స్ ఉన్నాయి. వాటి మీద ఒక స్పష్టమైన డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ కావచ్చు మరో ఎంక్వయిరీ కావొచ్చు It is going. దానిని నేను డిస్ట్రబ్ చేయమనడం లేదు. ఇంకా స్పీడప్ చేయమని అంటున్నాను. 54 లక్షల పైచిలుకు పనులు ఇవి.
ఉ 11.50

అది ఎవరు బొక్కారు, ఎట్లా బొక్కారు, ఆ బొక్కిన దాని విషయం తేల్చడానికి ఇంత పంచాయతీ ఎందుకు? తిన్నది అరగక ఒకరు, ఎప్పుడు తిందామా అని ఇంకొకరు. అందుకని అది సరైనది కాదు. దాని మీద సమగ్రమైన విచారణ జరగాలి. దోషుల మీద చర్య తీసుకోవాలి. డి.ఎఫ్.ఐ.డి స్పష్టమైన నివేదిక ఇచ్చింది. మనం ఎవరమూ ఇచ్చింది కాదు. పనులు మెషీన్స్ చేశాయి. కొంతమందే చేశారు. ఒక వర్గం వారే చేశారు అని డి.ఎఫ్.ఐ.డి నివేదిక ఉంది. దానిని పూర్తిగా పరిశీలన చేయించండి. దయచేసి మమ్మలను ప్రేక్షకులుగా చూడకుండా, మమ్ములను కూడా మెంబర్స్‌గా చూడాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం విచారణకు సిద్ధం కావాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి:- అధ్యక్షా, పనికి ఆహారం పథకం విషయంలో అవకతవకలు జరిగాయి అన్నది యదార్థం. అందరూ ఒప్పుకున్నారు. వాస్తవంగా అవకతవకలు జరిగాయి. ఎందుకు జరిగాయి? ఎవరు బాధ్యులు అన్న విషయం పైన ఈ రోజు ప్రశ్న సందర్భంగా చాలా సుదీర్ఘంగా చర్చ జరుగుతోంది. పనికి ఆహారం పథకంలో పని వారీగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. వాస్తవంగా చాలామంది అప్పుడు అధికారంలో ఉన్నవాళ్ళు, లేదా పలుకుబడి ఉన్నవాళ్ల పనికి ఆహారం పథకం ఉపయోగించుకుని కూలీల ద్వారా చేయవలసిన పనిని మెషీన్స్ ద్వారా చేయించి ఎక్కువ లాభాలు గడించి, బ్లాక్‌మెయిల్ చేసి, పని చేయకపోయినా చేసినట్లు రాసి, దొంగలెక్కలు రాసుకుని, ఇంజనీరింగ్ సిబ్బంది మీద కూడా వత్తిడులు తెచ్చి, బెదిరించి చేసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అందువల్ల అప్పుడున్న తెలుగు దేశం ప్రభుత్వం పైన, అధికారంలో ఉన్న వారిపైన బాధ్యత ఉంటుంది అన్న విషయం కూడా గమనించవలసిన అవసరం ఉంది. లోకాయుక్తలో కూడా ముగ్గురు ఎమ్.ఎల్.ఏల మీద, ఇద్దరు మంత్రుల మీద విచారణ ఉంది అన్న సమాచారం ఉంది. అది నిజమా, కాదా? ఇప్పటిదాకా మేము కరీంనగర్ జిల్లాలో సమీక్షించినా పూర్తి సమాచారం రాలేదు. మండలాల్లో రు.1.50, 2.00 కోట్ల పనులు జరిగాయి. అధికారంలో ఉన్న మంత్రుల దగ్గర చాలా అవకతవకలు జరిగాయి అంటున్నారు. అవకతవకలు జరిగాయి అని ప్రతిపక్ష నాయకులు కూడా అంటున్నారు. దీని పైన సమగ్రంగా దర్యాప్తు చేసి దీనిని ఏ ప్రాతపదికన చేస్తే బాగుంటుందో సుదీర్ఘంగా చర్చించి ఫ్లోర్ లీడర్స్ సమావేశం ఏర్పాటు

చేసి సమీక్ష చేస్తే బాగుంటుంది. భవిష్యత్తులో అవినీతికి తావులేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. లోకాయుక్త ద్వారా దీని పైన పరిశీలన చేయించండి. నర్సింహయ్య గారు చెప్పినట్లు ఇంతకు ముందు కూడా రిపోర్టు ఉంది అంటున్నారు, దానిమీద అధ్యయనం చేసి దీనిలో ఎవరు ఎంత తిన్నారు, ఎందుకు తిన్నారు అన్న దాని మీద సమగ్ర దర్యాప్తు చేయాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, నా పర్సనల్ ఎక్సప్లనేషన్ ఉంది. నా మీద బురద జల్లారు.

MR. SPEAKER: I have expunged if there are any unparliamentary words.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా మంచి పథకం. కాని అవకతవకలు జరిగిన విషయం మన అందరికీ కూడా తెలుసు. దీని పైన ఎందుకు ప్రభుత్వం విచారణ చేయడానికి వెనుకంజ వేస్తున్నదో తెలియడం లేదు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పనికి ఆహారం పథకం మీద అనేక మంది ఆరోపణలు చేశారు. దర్యాప్తు జరగాలని, విచారణ జరగాలని కోరారు. ఈ రోజు ప్రభుత్వం మీ చేతులలో ఉంది. కనీసం మూడు గంటల నుంచి ఈ చర్చ జరుగుతున్నది. కనుక దయచేసి విచారణకు ఆదేశించాలి. ఈ రోజు సుమారు ఐదు వేల కోట్లరూపాయలి విలువ గల బియ్యం ఈరాష్ట్రానికి వస్తే కాంగ్రెస్ పార్టీ వారు రు.1000 కోట్లకు పైగా అవనీతి జరిగింది అని అన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత కూడా అనేక గ్రామాలలో జరగని విషయాన్ని ఈ పథకం ద్వారా జరుగుతుంటే మంచి ఉద్దేశ్యంతో చేస్తుంటే దీనిలో అవినీతి జరుగుతుంటే ఎవరినీ క్షమించవలసిన అవసరం లేదు. ఒక చిన్న విషయం. వాజ్‌పేయి గారు ఇచ్చిన ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో కొద్దో గొప్పో పని జరిగింది. అవినీతి జరిగిన దానిని దర్యాప్తు జరపాలి. కానీ మంచిని కూడా తీసుకోవాలి. వాజ్‌పేయి గారిని అభినందించాలి. రు.5000 కోట్ల విలువ బియ్యం ఈ రాష్ట్రానికి ఇచ్చారు. అనేక మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు, సర్పంచులు ఉన్న గ్రామాలలో కూడా పని జరిగిన విషయం, ఆ గ్రామాలు అభివృద్ధి జరిగిన విషయం మనకు తెలుసు. అవినీతి విషయంలో తప్పకుండా దర్యాప్తు జరపాలి. ఈ మంచి ఉద్దేశ్యాన్ని కూడా సభ్యులందరూ ఈ రోజు పాజిటివ్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి న్యాయ విచారణ జరిపిస్తారా? సభా సంఘం వేస్తారా? దర్యాప్తు చేయించడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది అని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రాములు(మెట్‌పల్లి):- అధ్యక్షా, ఒక సంప్రదాయం సభలో ఉంది. ఎవరైనా పోడియం దగ్గరకు పోవడాన్ని, స్పీకర్ గారిని ఫోర్స్ చేయడాన్ని మనం ఖండించాలి. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో దాదాపు అన్ని పక్షాల నుంచి విచారణ జరిపించమని డిమాండ్ వస్తున్నది. రోశయ్య గారు విచారణ జరుపుతాము, జరపము అనుకుంటే పొరపాటు అని సెలవిచ్చారు. మెజారిటీ సభ్యులు అన్ని పక్షాలకు సంబంధించిన వారు విచారణ జరపాలి అంటున్నారు. జుడిషియరీ ఎంక్వయిరీ కాని, సభా సంఘం కానీ లేదా ఏదైనా కమిటీ ద్వారా కానీ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించి, ఇలాంటి విషయాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి డి. కె. అరుణ(గద్వాల్):- అధ్యక్షా, పనికి ఆహారం పథకం లో జరిగిన అవకతవకలపైన ఇంతసేపు సభా సమయం వృధా అయింది. టిడిపి కార్యకర్తలు ఈ పథకం ద్వారా ఎంతో మంది లాభం పొందారు. సైకిలు కూడా లేని వారు కార్లు కొన్నారు. గుడిసెలు కూడా లేని వారు బంగళాలు కట్టారు. అటువంటి వారిపైన సమగ్ర విచారణ జరపడానికి హౌస్ కమిటీ ద్వారా ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవింద్‌నాయక్(ఖానాపూర్):- అధ్యక్షా, ఫుడ్ ఫర్ వర్క్ గురించి రెండవ థింకింగ్ వద్దు. ప్రతి గ్రామంలో అవసరం లేని చోట కూడా మెషిన్స్ ద్వారా పని చేయించి తెలుగు దేశం కార్యకర్తలు సైకిల్ లేని వారు కార్లు తీసుకున్నారు అన్న సంగతి అందరికీ తెలుసు. దీని పైన సమగ్ర విచారణ చేయవలసిన అవసరం ఉంది. వేరే ఆలోచన వద్దు.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్):- అధ్యక్షా, పనికి ఆహారం పథకంలో ఆర్ అండ్ బి ఎ.ఇ., కిష్టయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యలు రెండు రకాలు ఉంటాయి. ఒకటి – రైతుల ఆత్మహత్యలు. అప్పులు చేసి ఆ సమస్యల వల్ల ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇంకొకటి – కోడలు ఆత్మహత్య చేసుకుందంటే అత్తమామల వేధింపులు కారణం. కిష్టయ్య, ఏ. ఇ., ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్, నాగర్ కర్నూల్ నియోజక వర్గం, ముష్టిపల్లి నుంచి మర్‌కల్ గ్రామానికి సిసి రోడ్ వేయాలని రు.16 లక్షలు మంత్రిగారు శాంక్షన్ ఇస్తే సిసి రోడ్ వేయకుండా దానికి సంబంధించిన రు.10 లక్షల బియ్యాన్ని టిడిపి మండల మాజీ అధ్యక్షులు వారంతా స్వాహా చేసి, ఆ పని చేయకుండా అక్కడున్న మెటీరియల్ ఇంకొక రోడ్డుకు తరలించారు. ఎ.ఇ పైన విపరీతమైన వత్తిడి తెచ్చి, అధికారులపైన రాజకీయ వత్తిడి తెచ్చి బలవంతంగా సంతకాలు చేయమంటే ఆ వత్తిడి భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. అంతే కాకుండా ఆ 10 లక్షల రూపాయలు ఎ.ఇ ద్వారా రాబట్టడానికి అతనికి నోటీసులు ఇచ్చారు. సొమ్ము ఒకడిది, సోకు ఒకడిది అన్నట్లు స్వాహా చేసినది నాయకులు – కానీ ఆ డబ్బు ఎ.ఇ దగ్గర బలవంతంగా రికవరీ చేయాలనుకోవడం వల్ల అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అది ఆత్మహత్య కాదు. హత్యగా ఫైల్ చేసి దానికి సంబంధించిన వ్యక్తుల పైన క్రిమినల్ కేసులు వేసి శాంక్షన్ చేసిన మాజీ మంత్రి గారిపైన చర్య తీసుకోవాలని, వారిని అరెస్టు చేయాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:- ఇప్పుడు కూడా నా పేరు తెచ్చారు. నా కాన్‌స్టిట్యుయన్సీ పేరు తెచ్చారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(డా. జనార్ధన రెడ్డి, శ్రీ ఇ. దయాకర రావు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా అంటూ డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ ఆరోపణలు, ప్రతి ఆరోపణలు జరిగాయి. మీరు పోయి కూర్చోండి. What is your demand? పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అక్కర్లేదు. Allegations are made from all the sides. Please take your seats. ఇటు ఆరోణలపైన, అము ఆరోపణల పైన మినిస్టర్ గారు జవాబు చెబుతారు. I made it very clear. All the allegations made by political parties have been expunged. Nothing will go on record.

(డా. ఎన్. జనార్ధన రెడ్డి గారు పోడియం వద్ద నుంచి మాట్లాడుతూ టివి ఛానల్స్‌లో జనం అంతా చూస్తున్నారు. నాకు కూడా చెప్పడానికి అవకాశం ఇవ్వండి అన్నారు)

మిస్టర్ స్పీకర్:- నేను టి.వి లను స్టాప్ చేయలేను కదా? I am sorry Janardhan Reddy garu. Please. మీరు వెళ్లి కూర్చోండి. There is no personal explanation. Nobody made any allegation. Any allegations and counter-allegations which are not substantiated are all expunged.

(అంతరాయం)

Members made sweeping remarks. You cannot treat it as rule 284. They have been expunged. You need not quote rule 284. I made myself very clear.

DR. N.JANARDHAN REDDY: "A member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise."
మ 12.00

(ఈ సమయంలో శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు గారు శ్రీ కె. అచ్చన్నాయుడు గారు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

మిస్టర్ స్పీకర్:- మీరు వెళ్లి కూర్చోండి. మీకు కొన్ని ప్రొసీజర్స్ తెలియాలి. దయాకరరావు గారు మీరు వారిని పంపి కూర్చోబెట్టండి. మీకు కొన్ని ప్రొసీజర్స్ తెలియాలి. నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. మీరు వెళ్లండి.

(అంతరాయం)

(సర్వశ్రీ జనార్ధన రెడ్డి గారు, దయాకర రావు గారు, అచ్చన్నాయుడు గారు, సుబ్బారాయుడు గార్లు తమ తమ స్థానాలకు వెళ్లారు)

ఈ ఇష్యూ మీద లీడర్ ఆఫ్ అపోజిషన్ అడిగారు. మిగతా సభ్యులు అడిగారు. Don't misinterpret the rule. There are so many allegations that have come up. All have been expunged. I cannot start giving opportunity to all. I made myself very clear. You have to be restrained. నేను ఎక్స్‌పంజ్ చేశాను. ఈ చర్చలో మాట్లాడినప్పుడు ఎలిగేషన్స్ కౌంటర్ ఎలిగేషన్స్ జరిగాయి. వారు చెప్పారు. వీరు చెప్పారు. Both have been expunged.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, నా మీద రామనారాయణ రెడ్డి గారు డైరెక్టుగా అన్నారు.

మిస్టర్ స్పీకర్:- లేదని చెప్పాను. Nothing should go on record.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- నేను కూడా 20 సంవత్సరాలు ఈ హౌస్‌లో ఉన్నాను. నా పేరు తీసుకున్నప్పుడు రూలు ప్రకారం మేము అడిగినప్పుడు మాకు అవకాశం ఇవ్వాలి. దానికి కూడా మేము పోడియం వద్దకు రావాలా? నేను సీనియర్ మెంబర్‌ని అయి ఉండి --

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- నా హంబుల్ సబ్మిషన్ సర్. సభ్యులు మాట్లాడుతూ చాలా ఇరిటేట్ చేశారు. మా మీద దుమ్ము చల్లారు. ఆ మెసేజ్ దేశం మొత్తం పోయింది. నేను ఎక్స్‌పంజ్ చేశాను అని మీరు అంటే ఎట్లా?

MR.SPEAKER: I cannot start giving chance to all the people.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- నేను సవినయంగా మనవి చేస్తున్నాను. You have to protect the interests of the opposition party members first. ఎందుకంటే వారికి అవకాశాలు మస్తుగా ఉంటాయి. ఆనాడు ఉన్న అపోజిషన్ పార్టీ నాయకుడు ఈనాటి ముఖ్యమంత్రి నా పైన అవినీతి ఆరోపణలు చేశారని అన్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఏది సబ్మిషన్ అన్నారో దానిని గురించి చెప్పండి. Don't get into a debate.

డా. ఎన్. జనార్థన రెడ్డి:- మీరు నన్ను మాట్లాడ వద్దు అంటారా?

MR.SPEAKER: When you raise a personal explanation, it should not be debatable.

డా. ఎన్.జనార్థన రెడ్డి:- ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు గవర్నరు గారికి ఇచ్చామంటే వారే ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నా కాన్‌స్టిట్యుయన్సీ తిరిగారు. కావాలంటే గ్రామ, గ్రామం తిరగమనండి. ఊరు, ఊరు తిరగమనండి. ఒక్కో వర్క్ నుంచి విజిట్ చేసుకోమనండి. పొరపాటు జరిగితే నేను రాజీనామా చేస్తాను. లేకపోతే ఆయన రాజీనామా చేస్తారా?

శ్రీ గాదె. వెంకట రెడ్డి(బాపట్ల):- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

MR.SPEAKER: What is your point of order Venkata Reddy Garu?

డా. ఎన్. జనార్థన రెడ్డి:- నన్ను మాట్లాడనివ్వండి. కృష్ణారావు గారు మాట్లాడుతూ నా కాన్‌స్టిట్యుయన్సీ గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి జనార్థన రెడ్డి గారు.

(అంతరాయం)

శ్రీ గాదె. వెంకట రెడ్డి:- పనికి ఆహారం పథకంలో లక్షలాది టన్నుల బియ్యం ఈ రాష్ట్రంలో కరవు తాండవిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అన్న విషయం అందరికీ తెలుసు. ఎందుకు ఇచ్చారు వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వ్యవసాయం మీద ఆధారపడిన కార్మికులకు పని కల్పించాలని ఇచ్చిన బియ్యం. పేదవారు, దళితులు, హరిజనులుబడుగు బలహీన వర్గాల వారు ఉన్నారు. వారికి పనికి ఆహారం పథకం క్రింద ఈ బియ్యం ఇస్తే దీనిని దుర్వినియోగం చేశారు. ప్రొక్లెయినర్స్‌తో పని చేయించారు. ఈ పనులు చేయించిన వారిలో పెద్ద పెద్ద వారు ఉన్నారు. భారత దేశంలో ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఈ పనికి ఆహారం పథకంలో జరిగిన కుంభ కోణం ఎక్కడా జరగలేదు. అందువల్ల నేను మనవి చేస్తున్నాను. ఏదైతే ఎంక్వయిరీ చేయించారో పోయిన గవర్నమెంట్‌లో దాని మీద తిరిగి ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉంది. దీనికి బాధ్యులైన వారిని శిక్షించవలసిన అవసరం ఉంది.

డా. ఎన్. జనార్థన రెడ్డి:- అధ్యక్షా,

MR.SPEAKER: You made your point clear Janardhana Reddy Garu. I called the Minister. Let the Minister reply. After that if you want, I will allow you. If you are not satisfied, I will allow you.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, నేను అనుకున్నాను. ఇది ఏదో రెండు నిముషాలలో అయిపోయే వ్యవహారం అనుకున్నాను. అందువల్ల అన్ని జిల్లాల నుంచి సమాచారం రాలేదు. ఇప్పుడైతే అన్ని జిల్లాల సమాచారం కావాలి అంటున్నారు. ఇప్పటికే కొంత విచారణ జరిగింది. చిన్న చిన్న ఆఫీసర్స్ మీద, స్టోర్ ఫుడ్ గ్రెయిన్స్ షాప్ డీలర్స్ ఎవరైతే ఉన్నారో వారిని ఒకరిని,

ఇద్దరినీ సస్పెండ్ చేయడం జరిగింది. ఇప్పుడు చూస్తుంటే ఎలిగేషన్స్ పైన ఎలిగేషన్స్ వస్తున్నాయి. ప్రతి జిల్లా నుంచి ఎలిగేషన్స్ వస్తున్నాయి. అంతే కాదు ప్రత్యేకంగా ఆనాడు మంత్రులైన చంద్రమోహన్ రెడ్డి, జనార్థన రెడ్డి, సుబ్బారాయుడు పైన ఇంకా కొంత మంది ఎమ్.ఎల్.ఏల పైన ఎలిగేషన్స్ వచ్చాయి.

మ.12.10

నేను అనుకున్నాను ఇదేదో చిన్న చిన్న వాళ్లపైన వచ్చిన ఆరోపణలు అయి ఉంటాయి, వాటి మీద విచారణ జరిగిపోయింది, కాబట్టి ఎంక్వయిరీ వేయవలసిన అవసరం లేదనే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప, మేము ఏదో భయపడిపోయి చెప్పలేదు ఎంక్వయిరీ అక్కర్లేదని. సభలోని పెద్దలందరూ హై లెవల్ ఎంక్వయిరీ జరిపించాలని, సమగ్రమైన ఎంక్వయిరీ జరిపి, అవకతవకలన్నింటిని బయటకు తీయాలని అన్నారు. కాబట్టి సభ అభీష్టం మేరకు వెంటనే రేపు గాని మరునాడు గాని హైకోర్టుకు ఒక లెటర్ వ్రాస్తాం ఒక సిట్టింగ్ జడ్జిని ఇవ్వమని, దీని మీద సమగ్రమైన విచారణ జరపండని అడుగుతాము. ఒకవేళ అక్కడి నుండి సిట్టింగ్ జడ్జిని ఇవ్వడం అవకాశం లేదని వస్తే, ఒక రిటైర్డ్ జడ్జి ద్వారానైనా విచారణ జరిపేందుకు వారికి కావలసిన టెక్నికల్ సహాయం కూడా అందిస్తాము. అంతేకాకుండా పాపం జనార్ధనరెడ్డిగారు చాలా ఆవేదనతో, ఆందోళనతో ఉన్నారు కాబట్టి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ప్రత్యేకంగా వారి పేరు కూడా మెన్షన్ చేసి దీనిపైన సమగ్రమైన విచారణ జరిపించమని కోరుకుంటాము సార్.

(Interruptions)

MR. SPEAKER : Let me make an announcement. It was decided that from tomorrow onwards, each question would be given certain time. After that I will not allow anything more on that question. Now, with regard to further questions which are listed in the agenda today....

(ఈ దశలో శ్రీ కె.సుబ్బారాయుడు మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చి అడగసాగారు )

డా.ఎన్. జనార్ధనరెడ్డి : నా పేరు తీశారు అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

స్పీకర్ : చెప్పండి జనార్ధనరెడ్డిగారు.

(శ్రీ కె.సుబ్బారాయుడు నుండి అంతరాయం )

What is this ? వారు ఎంక్వయిరీకి ఒప్పుకున్నారండీ ! హైకోర్టు జడ్జి చేత చేయిస్తామంటున్నారు.

(అంతరాయం )

ప్లీజ్ మీరు కూర్చోండి. సుబ్బారాయుడుగారూ, this is not proper. జనార్ధనరెడ్డిగారిని అలౌ చేశాను. మీరు ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారు. మీరు వెళ్లి కూర్చోండి. అక్కడ మీ సభ్యులే మాట్లాడుతారు, ఇక్కడా మీరే మాట్లాడుతున్నారు. మళ్లీ స్పీకర్ అవకాశం ఇవ్వలేదని చెపుతారు. Kindly advise your Members.

(శ్రీ కె.సుబ్బారాయుడు తిరిగి తన స్థానం వద్దకు వెళ్లిపోయారు )

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను ఏదో వర్క్స్ శాంక్షన్ చేశానని చెపుతున్నారు. ముష్టిపల్లి నుండి మరకపల్లి వరకు రోడ్డు వేయించానని అంటున్నారు. నేను ఆ రోజునే కలెక్టరుతో ఎంక్వయిరీ జరిపించి, చట్ట ప్రకారం చర్య తీసుకోమని నేను కోరడం జరిగింది. మంత్రిగారు ఇప్పుడు సమాధానం చెపుతూ నా పేరు కూడా ఇన్క్లూడ్ చేసి, కోర్టుకు ఇస్తామంటున్నారు. అధ్యక్షా, నేను ఒకటే మనవి చేస్తున్నాను ఆనాడు జంగిల్ క్లియరెన్స్ పేరుతో ఎం.పి. నిధుల నుండి అయిదు లక్షలకు బదులు ఇరవై లక్షలు ముఖ్యమంత్రి నియోజకవర్గమైన పులివెందలలో ...........

( మైక్ కట్ చేయబడింది )

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : It is ok. మీరు అడిగారు, వారు చెప్పారు. Once enquiry on Food for Work Programme is instituted, whatever comes under that programme will be covered by the enquiry. వారికి వ్రాస్తానని మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. మళ్లీ అది, ఇది ఏమిటండీ?

(అంతరాయం )

Entire Food for Work Programme will be covered by the sitting High Court Judge. The Minister told like that. Now, it is not proper to continue the debate on this subject. Kindly resume your seats.

All the questions, which are further listed on the agenda of today, have been postponed. Remaining SNQs have been postponed. Now, Tea-Break for ten minutes.

**( The House then adjourned for Tea-Break at 12-17 AM for ten minutes)**

( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి మ.12.40 గం.లకు సమావేశమైనది. )
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

MR. SPEAKER: All papers are deemed have been laid on the table of the House.

1. A copy of the Annual Report and Accounts of Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2001-2002, in compliance with Sections 617, 619 (A) and 619 (B) of the Companies Act, 1956.

2. A copy of the Finance Accounts and Appropriation Accounts for the year ended 31st March, 2003, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

(INTERRUPTIONS)

## సభా కార్యక్రమము

Now, we will get on to the Demands. మంగళవారం, గురువారం మొదట డిమాండ్సు టేకప్ చేసి, తర్వాత 304లు తీసుకుందామని బి.ఎ.సి.లో డిసైడ్ చేయడం జరిగింది. We will take it up after completing the debate on demands.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఇది మా ఆరోగ్యాలకు సంబంధించిన విషయం. లాబీల్లో 'స్మోకింగ్ జోన్' అని 'నాన్ స్మోకింగ్ జోన్' అని పెడితే బాగుంటుంది . లాబీల్లో గౌరవ సభ్యులు సిగరెట్టు త్రాగడం వల్ల మహిళా శాసనసభ్యులు, పొగ తాగని మా వంటి వారికి ఆరోగ్యం దెబ్బ తింటోంది. బాత్రూముల్లోనూ, లాబీల్లోనూ పొగ తాగకుండా చేసి మాకు రక్షణ కల్పించాలి, మా ఆరోగ్యం కాపాడాలి.

MR. SPEAKER: It is definitely bad for every body's health. I will take care of that.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, మంగళ వారం గాని, గురువారం గాని అలా ఉంటుందని అన్నారు. ప్రతి రోజూ 304 ఉండాలని, తర్వాత డిమాండ్సు ఉండాలని మా తరపున కోరుతున్నాం. దాదాపు 10 రోజులు జరిగింది. ఇప్పటికి ప్రతిపక్షాలకు చెందిన 304 రాలేదు. ఈ రోజు క్వశ్చనవర్ కాలక్షేపం అయ్యింది. మేము 304 అంటే మీరు డిమాండ్సు అంటున్నారు. మాకు ఎప్పుడు అవకాశం వస్తుంది? రేపు కూడా ఎస్.ఎన్.క్యు. పోస్టు చేశారు. రేపు 304 వచ్చే అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్ : సభ్యులందరూ సహకరిస్తే ఎజెండా పూర్తి చేయవచ్చును.

శ్రీ వై. రామకృష్ణుడు : మా మెంబర్సు యొక్క బిజినెస్ జరగకుండా ఎన్ని రోజులు చూడమంటారు? ప్రతిపక్షాలు స్పందించాల్సిన అంశాలకు పాలకపక్షం స్పందించి ఎక్కువ సమయం తీసుకుంటే, మేమెందుకు ఇక్కడ? మా బిజినెస్ లేకుండా ఉంటే మేమెందుకు ఉండాలిక్కడ?

శ్రీ ఎ. గోవిందనాయక్ : అధ్యక్షా, మా టి.ఆర్.ఎస్. వేసిన క్వశ్చన్సు చాలా ఉన్నాయి. ఈ రోజు క్వశ్చన్సులో మావి ఏవీ పోస్టు చేయలేదు. చాలా క్వశ్చన్సు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : సమయం ప్రకారం ఎజెండా పూర్తి కాకపోతే పోస్టుపోన్ చేయడం తప్ప వేరే అవకాశం లేదు. ఎక్కువ సమయం ఒక్క ప్రశ్న మీదే జరిగింది. మిగతా ప్రశ్నలు పోస్టుపోన్ చేయడం జరిగింది. సమయం చూసి మిగతావి పోస్టు చేస్తాము.

SRI Y. RAMAKRISHNUDU: We want the chair to take up 304.

MR. SPEAKER: You have made your request Ramakrishnudu garu. ఈ చర్చ తర్వాత 304 will also be taken up. The agenda for the day is very clear. We have to take up Demands for Grants.

శ్రీ వై. రామకృష్ణుడు : ఈ రోజు ఒక్క క్వశ్చన్‌తో టైము పూర్తి అయిపోయింది. ఇది చాలా బాధాకరం. 304 కి, 74కి టైము లేదు. మాకు దేనికి ఉంటుంది?

శ్రీ ఇ. దయాకరరావు : రామకృష్ణుడు గారికి మైకు కట్ చేస్తే ఎలాగండీ?

MR. SPEAKER: When I call a Member, the mike will be given. When I say the mike is withdrawn, the mike will be withdrawn. జాగ్రత్తగా వినాలి. మైకు కట్ చేస్తున్నారనకండి. I am making it very clear. జాగ్రత్తగా వినాలి. మైకు విత్‌డ్రాన్ అంటే it will be withdrawn.

SRI Y. RAMAKRISHNUDU: I have no objection for withdrawing my mike. కనీసం మేము చెప్పుకునేది అయినా చెప్పుకోనివ్వండి.

MR. SPEAKER: I do not like to withdraw the mike. Definitely, I would like to listen to what you say. But when you go beyond the scope........

(INTERRUPTIONS)

శ్రీ వై. రామకృష్ణుడు : ఇంతవరకూ ఈ హౌసులో మాకు వచ్చే 74 రాలేదు, 304 రాలేదు. పోస్టుపోన్ అవుతూ వస్తున్నాయి. పాలకపక్షం వారివి వస్తే పోస్టు చేస్తున్నారు. ఈ రోజు ఏం జరిగిందో మీకు తెలుసు. మా హక్కులను రక్షించండి. 304 తీసుకోండి. తీసుకునే ముందు సుబ్బారాయుడు గారి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఉంది. వారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి అవకాశం లేకపోతే ఇక బుక్‌లో 284 స్క్రాప్ చేయండి. బుక్‌లో ఇక 284 పెట్టుకోవడం ఎందుకు?

MR. SPEAKER: What is your personal explanation? Please take your seat Ramakrishnudu garu. Two 304s have been listed. లిస్టయ్యాయి. నిన్న ఒకటి పూర్తి చేశారు. ఈరోజు మంగళ వారం. డిమాండు తర్వాత దీనిని టేకప్ చేయాలి. చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు. వాళ్లందరూ బడ్జెటులో మాట్లాడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాము. ఈ డిమాండు మీద మొదట మీ పార్టీ నుంచి నరేంద్ర కుమార్ గారు ఇనీషియేట్ చేయాలి. వారిని చేయనివ్వండి. తర్వాత 304 తీసుకోవచ్చును. అవకాశం నరేంద్ర కుమార్ గారికి ఇస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : డిమాండ్సు తీసుకున్నా, బిల్సు తీసుకున్నా గవర్నమెంటు బిజినెస్‌కు మేము కోఆపరేట్ చేస్తాము. ఈ హౌస్ రూలింగ్ పార్టీ వారికే కాదు. మా బిజినెస్ కూడా ఉంది. అది కూడా చేయాలి.

మిస్టర్ స్పీకర్ : వాళ్ల బిజినెస్సు, మీ బిజినెస్సు అని ఉండదు. The business listed in the agenda will be taken up.

శ్రీ వై. రామకృష్ణుడు : ఈ రోజు వాళ్ల షార్టునోటీస్ క్వశ్చను, మా 304 అవుతుందని ఆశించాము. మాకు ఎప్పుడు వస్తుంది? మా 304 ఇప్పుడు లేకపోతే మాకు అన్యాయం చేసినట్లు కాదా? రేపూ ఎస్ఎన్‌క్యు పెట్టారు. రేపు కూడా రాదు.

మిస్టర్ స్పీకర్ : రేపు కూడా రాదని ఎట్లా చెబుతారు? రేపు వస్తుందని అనుకుందాం.

SRI Y. RAMAKRUSHNUDU: I am requesting the chair, I am not attributing to the chair. ఇప్పటికి ప్రతిపక్షాలకు సంబంధించింది ఒక్క 304 కూడా రాకపోతే, ఒక్క 74 కూడా రాకపోతే మేమేం చేయాలి?

MR. SPEAKER: 304s have been listed. ఫస్టుది అయిపోయింది. The second one will be taken up after completing the debate on Demands for Grants. ఎజెండా ఫిక్సు అయింది. డిమాండ్సు మీద నరేంద్రకుమార్ మాట్లాడాలి. వారు మాట్లాడేక టైము పర్మిట్ చేస్తే ఈ రోజు టేకప్ చేద్దాం. లేకపోతే రేపు ఫస్టు 304 మీదే.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఉదయం నుంచి సభ నడవడం గురించి చూస్తే మొత్తం సభ జరపాల్సిన బాధ్యత అంతా మీదే అయినట్లు, సభ్యులకు ఏ మాత్రం లేనట్లు మాట్లాడుతున్నారు. మీరు నిర్దేశించిన ప్రకారం మేమందరం నడచుకున్నపుడు సభను సక్రమంగా నడిపించడానికి అవకాశం ఉంటుంది.

మ. 12 . 50

రెండవది సభాసమయాన్ని ఎవరు ఎక్కువ వృధా చేస్తున్నారనేది చాలా స్పష్టంగా కనిపిస్తున్నది . ఏదైనా ఇష్యూ, రోజుకు అరగంట, గంట, రెండుగంటలు కాలాన్ని , సభా సమయాన్ని వృధా చేసి వారి పనంతా వారు చేసి ఇంకా మీరే చూడాలి, మాకు 304 రావాలి, 74 రావాలి అని, ఇంతకుముందు మీరు బిఏసిలో ఒక నిర్ణయం తీసుకున్న తరువాత ఆ రోజు బిఏసికి రమ్మని వారికి చెప్పారు . వారు నిరసన చెప్పడానికి రాలేదు . 10 రాజకీయపార్టీలు ఉంటే 9 రాజకీయపార్టీలు మాతో కలిసి యునానిమస్‌గా ఒక నిర్ణయం తీసుకున్న తరువాత it cannot be questioned . అంతే కాదు అధ్యక్షా . ఉదయం అపోజిషన్ నుండి వారు ఒక ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు సీడ్ గురించి, రైతాంగానికి ఉన్న ఇబ్బందుల గురించి ఇచ్చారు . మీరు కూడా డిమాండ్స్ మీద వస్తుంది అన్నారు . మరి నా మిత్రుడు నరేంద్రకుమార్‌గారు బాగా తయారై వచ్చినట్లు వున్నారు . నేను రైతాంగానికి సంబంధించిన విషయాలు రానీ, చాలా ప్రధానమైన ని ఆ విధంగా వారు ఇచ్చే సూచనలు తీసుకుని ప్రభుత్వంలో మేము స్పందించాలని అనుకున్నాము . ఫైనల్‌గా రైతులకు ఉపయోగపడే ఏదన్నా కార్యక్రమాలు ఈ సభద్వారా తీసుకోడానికి ఉపయోగపడుతుందని భావించాము . వారి పని ఎట్లా ఉందంటే ప్రొద్దస్తమానం ఛైర్‌ను తప్పు పట్టడమే పనిగా ఉంది . ఇది మంచిది కాదు . ఇంకా రామకృష్ణుడు గారు అతను ఏదో స్పీకర్‌ను అనుకుని, లేకపోతే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిని అనుకొని, ప్రవర్తిస్తున్నారు . అపోజిషన్ లీడర్ వారు ఏదో ముఖ్యమంత్రి అనే రీతిలో ప్రవర్తిస్తున్నారు . ఇది

మానుకోవాలి . మార్చుకోవాలి . మీకు గౌరవం ఇచినపుడే ఈ సభకు గౌరవం . అధ్యక్షస్థానాన్ని అగౌరవపరిచే ఈ విధంగా, తమరు కూడా కొంత లీనియెంట్‌గా వున్నారు . దయచేసి మా అపీల్ ఏమిటంటే, ఈ విధంగా ఉండడం ఈ సభకు మంచిది కాదు . దీనిని ఎక్కడో ఒకచోట కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది . ఏది ఏమైనా నా రిక్వెస్ట్ ఏమిటంటే, నా మిత్రుడు ఏమన్నా మంచి సూచనలు చేస్తారని నేను ఇక్కడ కూర్చున్నాను . నా రిక్వెస్ట్ అర్థం చేసుకుని వారు కూడా డిమాండ్స్ మీద మాట్లాడుతారని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ఎక్కువ టైం మాట్లాడను . ఒక విషయం చెబుతున్నాను . రామకృష్ణుడుగారు మాట్లాడుతున్నప్పుడు మీరు ఎన్నిసార్లు ఇంటర్‌వీన్ అయ్యారు . అదే రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతుంటే చాలా ఫ్రీగా ఎలౌ చేశారు . దానిని మీరే ఎనలైజ్ చేసుకోండి . ఇంకేమీ అవసరం లేదు . మీరు మా హక్కులను ఏ రకంగా కాపాడుతారనేది మీరే నిర్ణయించుకోండి . ఈ హౌస్‌లో ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్నది . మేము చైల్డ్ లేబర్ ఇష్యూమీద ఉదయం ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చి, ఒక రోజంతా గొడవ చేసి దానిపై మీరు 304 గా ఎడ్మిట్ చేయండి అంటే మేము వచ్చాము . 304 వచ్చిన తరువాత దానిని ఏ రకంగా ఎవాయిడ్ చేయాలి, ఏ రకంగా పోస్ట్‌పోన్ చేయాలి అని సక్సెస్‌ఫుల్‌గా ఈ హౌస్‌లో జరుగుతున్నది . దీనికి కారణం ఎవరో చెప్పను . అందుకే అడుగుతున్నాను . మీరుమ హక్కులను కాపాడుతారా? వన్‌సైడ్‌గా వారికే అవకాశం ఇచ్చిమాకు ఇవ్వడు అని నిర్ణయించుకుంటే , మీరు మేము ఎట్లా చెబితే అట్లా వింటాము . మేము చేయగలిగిందల్లా మిమ్ముల‌ను మైక్ ఇవ్వమని ప్రార్థించడం తప్ప ఇంకొకటి చేయలేము . ఎందుకంటే మైక్ ఇవ్వకపోతే మాట్లాడే పరిస్థితే లేదు . కాబట్టి మీరు నిర్ణయించుకోండి . మీరు మాకు సమానావకాశాలు ఇచ్చి ఈ హౌస్‌ను హుందాగా నడుపుతాను ఉంటే మాకేమీ అభ్యంతరం లేదు . అట్లా కాకుండా వాళ్లకు మైక్ ఇచ్చి మాకు ఇవ్వకుండా, ప్రతిసారి కట్ చేస్తుంటే మేము మౌనం పాటించడం లేకపోతే బయట చెప్పుకోవడం, మీరు శాశ్వతంగా హౌస్‌కు రాద్దు అంటే మేము బయటే ఉండడం ఏదో నిర్ణయించితే బాగుంటుంది అధ్యక్షా .

శ్రీ కె రోశయ్య : గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఉద్దేశ్యపూరకంగా గానీ , మరొకరకంగా గానీ ఛైర్‌మీద ఇన్‌డైరెక్ట్‌గా యాస్పిరేషన్స్ పాస్ చేయడం న్యాయం కాదు . మీరు చాలా అనుభవం కలిగిన వారు . ఛైర్ పాక్షికంగా ఉంటుంది అనే భావన వచ్చేట్లు మాట్లాడడం మంచిది కాదు . మాకు సంబంధించినంతవరకు ఒకటే మనవి చేస్తున్నాను . ఈ 304 ను ఎవాయిడ్ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు . మనం లిస్ట్ చేసుకుని అనుకున్న మాట ప్రకారం గానే డిమాండ్స్ మీద చర్చ ఎంత ఆలస్యం అయినా కూర్చుని , ఆ తరువాత 304 పూర్తి చేద్దాము.. దీనిపై మాకేమీ అభ్యంతరం లేదు . మనం బిఏసిలో కూర్చుని స్పష్టంగా ఒక అంగీకారానికి వచ్చాము.. అయితే వారు లేకపోవచ్చు . వారికి ఇష్టం లేకపోవచ్చు.. అది వేరే విషయం . వారు చెప్పినట్లు నేను చెప్పనట్లు బిఏసిలో నడవదు . బిఏసి తీర్మానం ప్రకారంగా ఈ రోజు డిమాండ్స్ మీద చర్చ జరిగిన తరువాత 304 తీసుకుందామని అనుకున్నాము . మేము దానిని తప్పకుండా గౌరవిస్తాము . మీరు కూడా గౌరవించండి . ఇప్పటికి బహుశా నేను అనుకుంటాను ఒక సబ్జక్టు మాట్లాడడానికి అవకాశం వచ్చి ఉంటే ఒక ప్రసంగం అయి వుండేది , వేరేవారికి అవకాశం వచ్చి ఉండేది . ఇప్పటికయినా బిఏసిలో మనం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ గౌరవించి చర్చ ప్రారంభించండి . తరువాత 304 పూర్తయే వరకు మీరు ఆదేశించిన విధంగా ఎవరం వెళ్లము . కూర్చుని పూర్తి చేద్దాము .

శ్రీ పై రామకృష్ణుడు : అధ్యక్షా, లెజిస్లేచర్ ఎఫైర్స్ మినిస్టరుగారు మాట్లాడుతూ బిఏసిలో నిర్ణయం అయింది అంటున్నారు . బిఏసి ఫస్ట్ మీటింగ్‌లో వారు కూర్చున్నారు . మేము రాలేదు .

శ్రీ కె రోశయ్య : మీరు రాకపోతే మమ్ములను అంటారా ?

శ్రీ పై రామకృష్ణుడు : అధ్యక్షా, మేము ఒక కారణం వలన రాలేదు . బిఏసిలో వారే కూర్చున్నారు . లెఫ్ట్ మిగతా పార్టీల వారు కూర్చుని నిర్ణయం తీసుకున్నారు . రెండవసారి బిఏసికి మేము వచ్చాము . ఈ హౌస్ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు కూడా సభా సంప్రదాయాల ప్రకారం 304 తరువాత డిమాండ్స్ తీసుకోవాలి అనే సంప్రదాయం ఉంది . దానిని మార్చడానికి వీలులేదని మేము చాలా స్పష్టంగా చెప్పాము . మేము మార్చాము అన్నారు మార్చితే మేము ఒప్పుకోము అన్నాము . అదే చెబుతున్నాము . రోశయ్యగారు చెపినట్లు ఆడాలంటే మేము ఆడే పరిస్థితి లేదు . మాకున్న హక్కులను వినియోగించుకుంటాము . తమరిని అడుగుతున్నాము . ఈ శాసనసభలో ఉండే సంప్రదాయాలను మార్చడం ఎంతవరకు సబబు ? 304 అనేది ప్రతిపక్ష హక్కు . తరువాత సాయంత్రం వరకు కూర్చుని డిమాండ్స్ చేసుకోవచ్చు . దానిపై మాకు అభ్యంతరం లేదు . ముందు 304 తీసుకోవాలి అధ్యక్షా . తరువాత డిమాండ్స్ తీసుకోమనండి, మేము కోపరేట్ చేస్తాము . ఇప్పు సుబ్బారాయుడుగారు వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, నేను మీద్వారా వారికి మనవి చేసేది ఏమిటంటే, వారి అభిప్రాయాలు వారికి ఉన్నాయి . నేను కాదని అనడం లేదు . మరి ఒక నిర్ణయం జరిగిన తరువాత మీరు వచ్చినరోజు చెప్పిన మాట నిజమే . కానీ మీ మాట ప్రకారం బిఏసిలో నిర్ణయం జరగలేదు . మొట్టమొదట ఇకముందు జరిగేదానికి మేము కట్టుబడి ఉన్నామని చెప్పారు తప్ప మీరు సలహా చెప్పినదానికి మార్చుకుని మీరు చెప్పినట్లు వెళదామనే నిర్ణయం జరగలేదు . దయచేసి ఒకటి గమనించండి . మా అభిప్రాయాలు మాకుంటాయి, మీ అభిప్రాయాలు మీకుంటాయి . మేము మిమ్ములను అండర్‌మైన్ చేయడానికి ప్రయత్నం చేయడంలేదు . అలాగే గవర్నమెంట్ రెస్పాన్సిబిలిటీని మీరు గుర్తించాలి తప్ప ఇది న్యాయం కాదు . మాట పట్టుదల దగ్గర 9 పార్టీలు ఒకచోట కూర్చుని నిర్ణయించిన దానిని కాదని అంటే, మేము రాలేదని అంటే మీరు ఒక్కరే కాదు . టిఆర్ఎస్, టిజెపి, సిపి ఐ, సిప్డిం, ఎం ఐ ఎం, జనతా ఇ క్కడ సభ్యులుగా వచ్చినవారందరికీ సమాన గౌరవం ఉంటుంది .

MR. SPEAKER: Let me clarify Ramakrishnudu garu. BAC is a Body which decides the business of the House. సభ్యులు బిఏసిలో ఎవరు ఉన్నారు అనడం పద్ధతి కాదు . అందులో కూర్చుని చర్చించి మనం ఒక నిర్ణయానికి వచ్చాము . నిర్ణయం తీసుకున్న సమయంలో టిడిపి నుండి మీరు రాలేకపోయారు . సెకండ్ మీటింగ్‌లో వచ్చినపుడు , ఈ విధంగా జరిగిందని చెబితే దానికి మీ అభ్యంతరాలు చెప్పారు . చెపిన తరువాత చాలామంది కొత్తసభ్యులు వచ్చారు , డిమాండ్స్‌పైన మాట్లాడితే వారందరికీ అవకాశం వస్తుంది . ఈ రెండు రోజులు మంగళవారం, గురువారం వారానికి రెండు రోజులు డిమాండ్స్ మీద చర్చ పెడితే కొత్తసభ్యులు అందరికీ అవకాశం వస్తుందని ఈ నిర్ణయం తీసుకున్నాము . It was very clear.

శ్రీ పై రామకృష్ణుడు : నేను బిఏసి డెసిషన్ క్వశ్చన్ చేయడంలేదు . మేము చెప్పేది మేము చెప్పాము . మీరు తీసుకునే నిర్ణయం మీరు తీసుకున్నారు . ఇటువంటి సమయంలో బిఏసిలో మేము కూర్చున్నాము, ఏ రూల్స్ అక్కరలేదు, సంప్రదాయాలు అక్కరలేదు హౌస్ నడుపుతాము అంటే ఆ విధంగా చేస్తామని రోశయ్యగారిని చెప్పమనండి . బిఏసిలో మాకు మెజారిటీ ఉంది కాబట్టి అన్నిపార్టీలు మాకు సపోర్ట్ చేస్తునాయి కాబట్టి , ఈ హౌస్‌లో పోరాడి తెచ్చుకునే అవసరం, అవకాశం మాకు ఉంది . రోశయ్యగారు చెప్పినట్లు ఆడడానికి లేదు . మిగతావాళ్లు అక్కరలేదు అనుకున్నారు, వాళ్లను వదిలివేయండి . మేము కావాలని అనుకుంటున్నాము . బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము, బుక్ అక్కరలేదు . సంప్రదాయాలు అక్కరలేదు, పక్కనపెట్టండి ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు జరుపుకుంటాము అంటే మేము ఏమీ చెప్పలేము .
మ.1.00

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారు ఒక మాట అన్నారు. మా ఇష్టం వచ్చినట్లుగా హౌజ్‌ను నడుపుకునే సాంప్రదాయం మాది కాదు. రూల్స్‌తో సంబంధం లేకుండా అవతల పారేసే పద్ధతి అని వారు అన్నారు. గతంలో జరిగింది అట్లా. ఇప్పుడు మాత్రం

అట్లా జరగదు. నిర్ణయాలు చేసేటపుడు మీకు సముచితమైన గౌరవం ఇచ్చి, ఏదైనా సందర్భం వస్తే వారితో మాట్లాడవలసిన రీతిలో మాట్లాడుతున్నాము. వారిని ఎక్కడా అగౌరవపరిచే ప్రయత్నం చేయలేదు. మేము అంగీకరించలేదు కాబట్టి పాలక పక్షంలో ఎవరైనా కాని, మిగతా ప్రతిపక్షాలు కాని ఎవరు ఏమి మాట్లాడినా, అదంతా లెక్క లేదు, మేము ఒక్కరమే చెప్పినట్లుగా జరగాలనే భావన మీకు వుండకూడదు, అది న్యాయం కాదు.

ప్రభుత్వం వైపు నుంచి స్పష్టంగా చేస్తున్నాము. అందరినీ గౌరవించి, కలుపుకు పోవడానికే శత విధాలా ప్రయత్నిస్తున్నాము, ముందు కూడా ప్రయత్నిస్తాము. మాకు ఎవరి పట్లా చులకన భావం లేదు. అయితే సభలో కార్యక్రమాలు నడుపుకుందామని కోరుతున్నాను. ఎన్ని అనుకున్నప్పటికీ కూడా క్వశ్చన్ అవర్‌తో ప్రారంభించాలి. అట్లా చేయగలుగుతున్నామా ? ఎడ్జర్నమెంట్ మోషన్ పేరుతో ఎవరైతే ఆశక్తి వున్న వారు వున్నారో, వారు ఎంతో సమయం తీసుకుంటున్నారు. అది ఎక్కడ నిర్ణయం జరిగింది ? అది జరుగుతోందా లేదా ? సభలో అటువంటివి జరుగుతున్నప్పటికీ కూడా సర్దుకుని సభను నిర్వహిద్దామనే భావనతో వున్నాము.

ఉదయం రైతుల సమస్యల గురించి, సీడ్స్ సప్లయ్ గురించి ఎంతో ఆందోళన వెలిబుచ్చారు. ఇప్పుడు సమయం వచ్చేసరికి దానిని ప్రక్కన పెట్టి మిగతావి మాట్లాడడం ధర్మం కాదు. దయచేసి సహకరించండి. డిమాండ్స్ మీద చర్చ మొదలు పెట్టండి. అసలు ఈ పాటికి ఒక సభ్యుని ప్రసంగం అయిపోయి వుండేది. ఇప్పటికైనా డిమాండ్స్ మీద చర్చించి, అటు తరువాత 304లోకి వెళదాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు వారి హక్కులను ఒదులు కోవాలి అనేటటువంటి ఆలోచన లేదు. కాకపోతే డిమాండ్స్ వున్నాయి కాబట్టి మంగళవారం, గురువారం డిమాండ్స్ మీద మాట్లాడిన తరువాత 304 ల మీద మాట్లాడాలనే అభిప్రాయానికి వచ్చాము. అంతే కాని హక్కులను కోల్పోవాలనో లేకపోతే మా పాత్రను తక్కువ చేసుకోవాలనో ఆలోచన మాకు లేదు. మేము కూడా ప్రజల సమస్యలను గురించి చర్చించడానికే ఇక్కడ వున్నాము. అందువల్ల దయచేసి సభను నడపాలని కోరుతున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER: It should be with concensus. It is not binding. We have flexibility అనేటటువంటిది వుంది. అందరి అభిప్రాయాల మేరకు ఒక నిర్ణయానికి వచ్చాము. వారానికి కనీసం రెండు రోజులైనా డిమాండ్స్‌పై చర్చ చేస్తే, మిగతా 3 రోజులు రెగ్యులర్‌గా 304లు కాని, 74 లు కాని టేకప్ చేయాలి కాబట్టి ఆ ప్రకారం నడపాలనే నిర్ణయానికి వచ్చాము. Let us go accordingly. బైండింగ్ అనేటువంటిది ఏమీ లేదు. ఫ్లెక్జిబిలిటీ వుంటుంది. We can always change. But the fact is that we have come to concensus and concluded.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు : అధ్యక్షా, వన్ సబ్మిషన్. గౌరవ శాసన సభా వ్యవహారాల మంత్రిగారు ఇచ్చిన వివరణ, దానిపైన మీరు కూడా ఒక వివరణ ఇచ్చారు. రామకృష్ణుడు గారు స్పష్టంగా చెప్పిన విషయం నేను విన్న తరువాత, ఈవాళ బి.ఎ.సి.లో, నేను చూచిన మేరకు, ఇన్ని దశాబ్దాలలో ప్రధాన ప్రతిపక్షం యొక్క ఆమోదాన్ని పొందడం, అది షరతు అని కాని, డెమాక్రటిక్‌గా ఓటు అని కాని అనడం లేదు. నిర్ణయం కాన్‌సెన్సస్‌గా వుండాలి. ఫ్లెక్జిబిలిటీగా కొంత కనపడుతున్నారు. కాని రామకృష్ణుడు గారు రెండవ బి.ఎ.సి.లో, మొదటి నిర్ణయం పట్ల తమ అభ్యంతరాన్ని తెలియజేసిన తరువాత, గౌరవ శాసన సభ అధ్యక్షులుగా తమరు తప్పనిసరిగా ప్రధాన ప్రతిపక్షం యొక్క అభిప్రాయాన్ని గౌరవించడానికి, అవతలి పక్షంలో మెజారిటీగా వున్న వారి సంఖ్యా బలం ఎక్కువగా వున్నా, సభను జరపాలంటే, వారి అభిప్రాయాన్ని కూడా కూడగట్టుకోవడం ప్రథమ కర్తవ్యం.

టెక్నికల్‌గా మైనారిటీ, మెజారిటీ అనేది కాదు.  బి.ఎ.సి.లో కాని, హౌజ్ ప్రాంగణంలో కాని, అందులో ప్రధాన ప్రతిపక్షంలో వున్న ఈ పక్షాన్ని తమ విశ్వాసంలోకి తీసుకోకుండా, కార్యక్రమాన్ని నలుగురు చెప్పారని, మెజారిటీ అని ఒక సాంప్రదాయంగా నడిపించడం మంచి సాంప్రదాయం కాదని సవినయంగా తమకు మనవి చేస్తున్నాను.  ఎట్టి పరిసితులలోనూ శాసన సభ అధ్యక్షుల పట్ల యాస్పర్షన్స్ అనేవి లేవు.  ఈవాళ మేము మాట్లాడినవన్నీ యాస్పర్షన్స్ కానే కాదు.  యాస్పర్షన్స్ చేయడానికి తమరు ఒక వ్యక్తి కాదు, ఒక సంస్థ, ఒక వ్యవస్థ, ఈ రాష్ట్రానికి ప్రతినిధి అని మనం మొదటి రోజునే మాట్లాడుకున్నాము.

అందువల్ల యాస్పర్షన్స్‌కు ఆస్కారము లేనే లేదు.  ఏమైనా శాసన సభలో ప్రజాస్వామ్యంలో వున్న పలు పక్షాల యొక్క సమైక్య, సమగ్ర, ఏకాభిప్రాయంతో కార్యక్రమాలు నిర్వహించే ప్రధాన కర్తవ్యం, బాధ్యత మీమీద వుంది కాబట్టి, దానిని నిర్వర్తించేందుకు మా వైపు నుంచి సహకరించడం మా విద్యుక్త కర్తవ్యంగా భావిస్తూ, మా కోరికను మన్నించి, కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, బి.ఎ.సి.లో డిసైడ్ చేసారు.  Today is not the last date of the Assembly. 304 రేపు వస్తుంది.  ఒకవేళ లేట్ అయ్యేలా వుంటే, అగ్రికల్చర్ పైన డిమాండ్స్ మీకు ఎంత ఇష్టం లేకున్నా ఇట్లా డిలే చేస్తూ పోతే మంచిది కాదు.  It will send wrong signals.  I request you all to kindly participate in the debate.  Today is not the last day.  You may get first 304 tomorrow.

( శ్రీ జి.ముద్దు కృష్ణమ నాయుడుచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు సమయం 1.05 అవుతోంది.  ఇప్పుడు 304 టేకప్ చేసినా, you wanted ample time. ఫస్ట్ 304 మీదే వుంది కాబట్టి, let us take it tomorrow.  Tomorrow I will take it up after Question Hour.  It comprises of three components. Thereafter 304 I will take up.  Now, let us go to Demands. I am now calling Narendra Kumar.

శ్రీ జి.ముద్దు కృష్ణమ నాయుడు : సర్, ఇంతకు ముందు కూడా గత 2 శాసన సభలలో సభా నాయకులుగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు వున్నారు, రామకృష్ణుడు గారు 5 సంవత్సరాలు స్పీకర్‌గా వున్నారు.  వారు 'ఎథిక్స్ కమిటీ' వేసారు, కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి.  పార్లమెంట్‌లో వున్న ప్రొసీజర్స్, వివిధ రాష్ట్రాలలో వుండే ప్రొసీజర్స్‌ను వారు అబ్‌జర్వ్ చేసి, 'ఎథిక్స్ కమిటీ' లో కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఫార్మ్ చేసి, వాటిని సభచేత ఆమోదింపజేసారు.  దానిని పార్ట్ ఆఫ్ ప్రొసీజర్ క్రింద పెట్టారు.

పోడియం వద్దకు వస్తే ఆటోమేటిక్‌గా సస్పెండ్ చేయాలని అన్నారు.  పోడియం వద్దకు రాకుండా పోతే ఈ బాధే లేదు. పోడియం వద్దకు వచ్చి, టైమ్ అంతా వృధా చేస్తున్నారు కాబట్టే ఈ రోజు ఏ విషయం అనుకున్న రీతిలో జరగడం లేదు.  అందుకు రూలింగ్ పార్టీ వారి బాధ్యత లేదు.  ఎందుకంటే, వారు పోడియం వద్దకు రావడం లేదు.  వారు పదే పదే పోడియం వద్దకు వచ్చి స్పీకర్‌ను ఇబ్బంది పెట్టి, టైమ్ అంతా వృధా చేస్తున్నారు.  వివేకానంద రెడ్డిగారు, రామనారాయణ రెడ్డిగారు మాట్లాడుతున్నారు, కొన్ని విషయాలను చెబుతున్నారు.  మీకు మైకు వచ్చినపుడు మాట్లాడుకోవచ్చు.  ప్రతిదానికీ అభ్యంతర పెట్టి, సమయమంతా వృ ధా చేసింది తెలుగుదేశం పార్టీ వారే.  ఈ 'ఎథిక్స్ కమిటీ' ఏమైంది ?  దానికి అంత డబ్బు ఖర్చు పెట్టారు.  ఎవరైతే కమిటీ వేసారో, ఎవరైతే నియమాలు పెట్టారో, వారు ఎందుకు పాటించడం లేదు ?  ఎందుకు పోడియం వద్దకు వస్తున్నారు ?  There is Ethics Committee which is constituted by the Assembly.

మీరు ఎందుకు పదే పదే పోడియం వద్దకు వస్తున్న వారిపై యాక్షన్ తీసుకోవడం లేదు ? మీ అధికారాలను, మీ అథారిటీని క్వశ్చన్ చేస్తున్నారు, మిమ్మల్ని డిజ్-రెస్పెక్ట్ చేస్తూ మాట్లాడుతున్నారు. మీరు వారిని ఎందుకు సస్పెండ్ చెయ్యరు ? కొత్తగా వచ్చిన సభ్యులు ఇంకా నోరు కూడా విప్పలేదు. వారికి అవకాశం ఇవ్వకుండా, కేవలం ఆ 10 మందే మాట్లాడుకుంటూ వుంటే, మిగతా శాసన సభ్యులు ఏమవుతారు ? మా సీనియర్ మెంబర్స్‌కు కూడా అవకాశం ఇవ్వడం లేదు. మేము ఎవరికి చెప్పుకోవాలి ? కొత్త సభ్యులకు అసలే ఇవ్వడం లేదు. మీరు మా రైట్స్‌ను ప్రొటెక్ట్ చేయాలి. Every one of us is MLA. ప్రతిపక్షంలో వున్న వారికి ఎక్కువ టైమ్ ఇవ్వడం, రూలింగ్ పార్టీ వారికి తక్కువ టైమ్ ఇవ్వడం కరెక్ట్ కాదు. మేము తప్పులు చేస్తే క్వశ్చన్ చేయాలి. మేము ఏమీ తప్పులు చేయలేదు, మంచే చేస్తున్నాము. దానికి కూడా తొందర పడిపోతే ఎట్లా అవుతుందండి ?
మ.1.10

ఎథిక్స్ కమిటి అమలులో ఉందా, లేదా చెప్పమనండి. ఇక నుండి పోడియం వద్దకు వస్తే ఏమి చర్య తీసుకుంటారు.

( అంతరాయం )

Mr. SPEAKER: I will explain. Please resume your seat.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: వారు మాట్లాడింది అందరూ వినాలి. మేము మాట్లాడితే మైక్ ఇవ్వరా? ఒక్కసారి మైక్ ఇవ్వండి.

Mr. SPEAKER: Let us not get into the technicalities. Mr Narendra Kumar garu ......

( అంతరాయం )

ప్రతి ఒక్కరూ లేచి మాట్లాడితే ఎలా ఇవ్వాలి. నేను నరేంద్రకుమార్‌గారిని పిలిచాను, మనం ఇప్పుడు డిమాండ్స్‌లోకి వెళదాము. రేపు 304 తీసుకుందాము.

Mr. SPEAKER: Everybody wants clarification. I am sorry please resume your seats.

SRI T.DEVENDER GOUD: This kind of attitude of the Chair is not proper. That is why we are forced to rush to the Podium.

Mr. SPEAKER: Everybody wants mike. I cannot satisfy everybody. Please let us go to the demands.

( అంతరాయం )

Nobody is supposed to come to the Podium. I can only advise the Members to be restraint. Please don't waste the time of the House. అందరూ సహకరించాలి. అప్పుడే హౌజ్‌లో లిస్టెడ్ అజెండా పూర్తి అవుతుంది. ప్రతిసారి పోడియం దగ్గర రావడం సభా సమయం దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఆ విధంగా రాకుండా చూడండి.

( అంతరాయం )

I am only saying that we will have to follow certain procedures to conduct the business of the House.

( సభ్యులు శ్రీ కె. సుబ్బారాయుడు, శ్రీ ఇ. దయాకరరావు లేచి మాట్లాడసాగారు )

ఎందుకంటే ఆల్‌రెడి ఇప్పుడు టైమ్ ఎక్కువ లేదు. రేపు 304 తీసుకుందాం. వ్యవసాయం మీద డిమాండ్స్ గురించి చర్చిద్దాం అందుకే నరేంద్రకుమార్‌గారిని పిలిచాను. మాట్లాడతారు. విద్యుచ్ఛక్తి డిమాండ్స్ మీద వారు మాట్లాడతారు. రేపు 304 ఉంటుంది. సభ్యులందరూ కూర్చోవాలి. మీరు కోఆపరేట్ చేయను అంటే ఎలా?

(అంతరాయం )

నేను మీ అందరికి అవకాశం ఇచ్చే ప్రయత్నంలో ఉన్నాను. చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు. మాట్లాడడానికి వారికి అవకాశం ఇవ్వాలి. డిమాండ్స్‌లో మాట్లాడడానికి వారికి అవకాశాలు వస్తాయి. అప్పుడు వారి వారి అభిప్రాయాలు తెలపడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి సుబ్బారాయుడుగారూ మీరు కూర్చోండి. నరేంద్రకుమార్‌గారిని పిలిచాను. వారు మాట్లాడతారు....

(అంతరాయం )

మీకంతా రూల్స్ తెలుసు. మళ్లీ వారిని అంటారు. సుబ్బారాయుడుగారూ కూర్చోండి...

. (అంతరాయం )

I am sorry. I gave you ample time ఇది చాలా తప్పు. రాంగ్ యాటిట్యూడ్. Old subjects were closed. వ్యవసాయం మీద నరేంద్రకుమార్‌గారు మాట్లాడాలి. వారు మాట్లాడతారు. వారిని డిస్టబ్ చేయకండి.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, నాకు 1.15కి అవకాశం ఇచ్చారు.....

(అంతరాయం )

శ్రీ నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా.....

Mr. SPEAKER: Everybody wants mike. I cannot satisfy everybody. Please let us go to the demands. You have to advise your Members. I have Called Mr. D. Narednra Kumar.

(అంతరాయం )

:Whatever the personal allegations were there, all they were expunged from the records. Again and again, I cannot reopen the issue. I request you to please resume your seats. పర్సనల్‌గా ఏమన్నా కూడా ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ నా మీద, నామీద అన్నారని అంటే, ఇటు వీరి వైపు అటు వారి వైపు ఎవరు కూడా పర్సనల్ అలిగేషన్స్‌కానీ, పార్టీల పైన అలిగేషన్స్ all those have been expunged from the records. ఎక్స్‌పంజ్ అన్న తరువాత మళ్లీ మాట్లాడితే ఎలా? సుబ్బారాయుడుగారూ కూర్చోండి. నరేంద్రకుమార్‌గారిని పిలిచాను. మీరు నేను మాట్లాడతాను అంటే ఎలా? మీరు మళ్లీ అవకాశం కావాలంటే అవకాశం ఇస్తే మాట్లాడారు. ఇది ప్రాపర్ కాదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్: వారు అందరూ ఆవేదనతో ఉన్నారు. వారికి రెండు నిమిషాలు సమయం ఇస్తే మాట్లాడతారు...

(అంతరాయం )

Mr. SPEAKER: Nothing unparliamentary went on record. If anything went on record, they were expunged. ఎక్స్‌పంజ్ చేశాను. సుబ్బారాయుడుగారూ కూర్చోండి. డిమాండ్స్ తీసుకోవాలి. మీరు మైక్ ఇస్తే మాట్లాడడానికి అవకాశం ఉంటుందని అనడం unfortunate. It is very unfortunate.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కొందరు లేచి తమ తమ స్థానాలలో నిలబడి అవకాశం ఇవ్వాలని అనసాగారు )
It is very bad. You are all senior members. I have already made it clear.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఇటువైపు అటువైపు నుండి పార్టీలపైన చేసే ఆరోపణలు, పర్సనల్ అలిగేషన్స్ ఎక్స్‌పంజ్ చేసాను. Whether this side or that side, the personal allegations were expunged from the records. కాబట్టి వినాలి. నేను, నేను అని అంటే ఎలా? ఇది కాదు. మేము చెప్పిందే కరెక్ట్ అనిడం మంచి సంప్రదాయం కాదు. I have already made it clear. We have to go by the records.

(అంతరాయం )

ఇది సంప్రదాయం కాదు. ఇటు, అటు ఆరోపణలు చేస్తే, రికార్డ్‌లో పోయినా, పార్టీలపైన అలిగేషన్స్ ఇటు, అటూ కూడా చేసినవన్నీ ఎక్స్‌పంజ్ అయ్యాయి. మీరు ఇలా మాట్లాడడం బాగుండదు. I am telling you that nothing has gone on record. Why are you feeling bad. మీ సభ్యులకు చెప్పండి.

(అంతరాయం )

వారిని ప్రతిసారి పిలవడం బాగుండదు. సుబ్బారాయుడుగారిని కూర్చో మనండి. రికార్డ్‌లో పోనప్పుడు మీకు ఫీలింగ్ ఏమిటి? How can I help you, if this is the way of your behaviour. ఆ సబ్జక్ట్ క్లోజ్ అయింది. ఇప్పుడు వ్యవసాయం మీద మాట్లాడాలి. నరేంద్రకుమార్‌గారిని పిలిచాను. I am going on to the Demands.

(అంతరాయం )

మ.1.20

మిస్టర్ స్పీకర్ :- మీరు ఛైయిర్‌తో సహకరించండి. Please take your seats. I told you that once the ఇష్యూ క్లోజ్ అయిన తరువాత మళ్లీ, దాన్నే రెయిజ్ చేయడం మంచి సాంప్రదాయం కాదు. I have said it very clearly ఇటు వైపు నుండి కానీ, అటు వైపు నుండి కానీ వచ్చిన ఆరోపణలను I have expunged it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, సభా సాంప్రదాయల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడైనా ఒకరొకరిపైన ఆరోపణలు చేసేప్పుడు, రూల్ 281 క్రింద నోటీసు ఇవ్వాలి. అటు పిమ్మట ఆరోపణలు చేయాలి. ఏదైనా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పుకోవాలంటే, రూల్ 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకొనే అవకాశం ఉంటుంది. ఆహార పథకం క్రింద, సుబ్బరాయుడు గారి పేరుని ప్రస్తావిస్తూ చాలా క్లియర్‌గా, ఆరోపణలు చేశారు. ఈ రోజు మీరు ఎక్స్‌పంజ్ చేశామని అన్నారు. మీరు ఇక్కడ ఎక్స్‌పంజ్ చేశారు. కానీ, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రాష్ట్రమంతటా ట్రాన్స్‌మిషన్ జరిగిపోయింది. మీరేమి ఎక్స్‌పంజ్

చేశారో వారికి తెలియదు. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సభా కార్యక్రమాలు, లైవ్ టెలికాస్ట్ కాకపోతే, మీరు ఎక్స్‌పంజ్ చేస్తే, మీనింగ్ ఉండేది. కానీ, లైవ్ ఉన్న తరువాత, మీరు ఎక్స్‌పంజ్ చేస్తే దానికి మీనింగ్ ఉండదు. కేవలం రికార్డులకు మాత్రమే ఎక్స్‌పంజ్ ఉంటుంది. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, ముందుగానే ప్రజల వద్దకు లైవ్ వెళుతున్న దృష్ట్యా సుబ్బరాయడు గార్కి, తన స్టాండ్ చెప్పుకోడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- హౌజ్ అర్డర్‌లో లేనప్పుడు ఇటువైపు, అటువైపు ఆరోపణలు చేస్తూ వచ్చారు. I clarified very clearly. వారి పైన మీరు, మీపైన వారు ఆరోపణలు చేస్తున్నప్పుడు I have expunged whatever the personal allegations were there in the records. టి.వి.లో టెలికాస్ట్ జరిగింది, కాబట్టి, he needs personal explanation అంటున్నారు. ఈ వైపు అవకాశం ఇస్తే, వారు అడుగుతున్నారు. My stand is very clear. నేను మెంబర్స్‌ని మాట్లాడమని పిలిచినప్పుడు, వారు మాట్లాడుతున్నప్పుడు ఆరోపణలు చేస్తే పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి నేను అవకాశం ఇస్తాను. సభలో సభ్యుని పేరు పిలవనప్పుడు వారు ఆరోపణలు చేశారని, వాటి మీద, మీ వైపు నుండి ఎక్స్‌ప్లనేషన్ అడగడం, this is not the right procedure. సభా సమయం వృధాగా పోతోంది. నేను అందుకనే, ఎవరూ ఎక్స్‌ప్లనేషన్ అడగకుండా ఉండాలని ఎక్స్‌పంజ్ చేశాను. I have explained it very clearly, time is very important. ప్రతి ఒక్క దానికి ఎక్స్‌ప్లనేషన్ నిమిత్తం అవకాశం ఇస్తూ పోతే, ఎజండా ప్రకారంగా వెళ్లడానికి వీలు ఉండదు. ఈ రోజు చాలా ముఖ్యమైన అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి. మీరు రూల్ 284 క్రింద అడుగుతున్నారు. You are entitled to it. I am not denying it.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, తమరు ఇంతకు ముందు చెప్పిన విషయాల్లో చిన్న సందేహం ఉంది. మీరు ఎక్స్‌పంజ్ చేసింది, కొన్ని ప్రత్యేకమైన అన్ పార్లమెంటరీ పదాలు మాత్రమే. ఎలిగేషన్స్‌ని ఎక్స్‌పంజ్ చేస్తే పోయేవి కావు. మా గౌరవ సభ్యుని పేరు ప్రస్తావించి ఎలిగేషన్స్ చేశారు. దానికి సంబంధించి ఆయన నిర్దోషి అని చెప్పుకోవద్దా. ఎలిగేషన్స్‌కి సంబంధించే మాట్లాడతారు. ఎక్స్‌పంజ్ చేసిన విషయాలను పునరుద్ధరించే సమస్య లేదు. మా సభ్యునికి అవకాశం ఇస్తే ఎంత వరకు సమాధానం చెపుతారు.

మిస్టర్ స్పీకర్ :- నేను ఈ సభ సమావేశాలు ప్రారంభించినప్పడే చెప్పాను. మెయిన్ డిస్కషన్స్ వచ్చినప్పుడు, సభ్యులు రిస్ట్రేయింట్ గా ఉండాలి. ఇటు వైపు, అటు వైపు నుండి ఆరోపణలు చేస్తూ పోతే టైమ్ వేస్ట్ ఔతుందని చెప్పాను. ఎక్స్‌ప్లనేషన్స్‌కే సమయం ఎక్కువ గా పోతుంది. ఎవరైనా ఆరోపణలు చేయదలచుకొంటే, you are eligible under rule. నోటీస్ ఇచ్చి చేయవచ్చు. అది కూడా రూల్స్‌లో ఉంది. ఏదైనా సభ్యునిపై ఆరోపణలు చేయాలంటే, మొదట నోటీస్ ఇవ్వాలి. Basing on the notice you are supposed to make an allegation. ఈ చర్చ జరిగినప్పుడు ఎంత వరకు రిస్ట్రేంట్‌గా ఉన్నా కొన్ని రికార్డుల్లో వచ్చాయి. సభ అల్లరిలో ఉన్నప్పుడు, ఇటువైపు అటు వైపు నుండి ఎలిగేషన్స్ చేసుకొంటూ వచ్చారు. Those words are already expunged. I have already made it clear. ఇటువైపు అటువైపు నుండి ఆరోపణలు వచ్చినా I will not allow. Ramanarayana Reddy, Vivakananada Reddy I will not allow you. సమయం ఇప్పుడు మ. 1.30ని. అయింది. It will not be proper. Kindly cooperate with the Chair. Personal explanation should not be a debatable matter.

శ్రీ కె. సుబ్బరాయుడు(నరసాపూర్) :- అధ్యక్షా, నాపైన గౌరవ సభ్యులు రామనారాయణరెడ్డి గారు స్పెసిఫిక్‌గా ఎలిగేషన్స్ చేశారు. దాని విషయమై ఇన్ని గంటల సేపు అవకాశం ఇవ్వమని కోరగా, మాట్లాడాలంటే కూడ నా గొంతు పనికిరాకుండా పోయే సమయానికి ఇచ్చారు. ఇది సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను. ఈ సభలో, సభ్యునిపై పర్సనల్ ఎలిగేషన్స్ ఎవరైనా చేస్తే, దాని విషయమై ఎలిగేషన్ మోపబడ్డ సభ్యుడు, అవి వాస్తవం కాదని పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకొనే

హక్కు ఆ సభ్యునికి ఉంది. లేని హక్కుల గురించి అవకాశం తీసుకొనే ఉద్దేశ్యం లేదు. మా హక్కులను కాపాడాలని నమస్కరించి కోరుతున్నాను. స్పీకర్ అంటే నాకు అభిమానం ఉంది.

మిస్టర్ స్పీకర్ :– మీరు సబ్జెక్టుపై చెప్పండి.

శ్రీ కె. సుబ్బరాయుడు :– అధ్యక్షా, గౌరవ స్పీకర్ గారంటే మాకు అభిమానం ఉంది. మీరు మా హక్కులను కాపాడాలి. ఫుడ్ ఫర్ వర్క్ విషయంలో రామనారాయణరెడ్డి గారు నాపై ఎలిగేషన్స్ చేశారు. దాని విషయమై నేను క్లియర్‌గా చెప్పాలి. నా గురించి రెండు, మూడు విషయాలు ముందుగా చెప్పాలి. నేను ఒక రైతు కుటుంబంలో పుట్టాను. వీలైతే ఎవరైనా సహాయం కోరితే, వారికి సహాయం చేశాను. మా నియోజకవర్గంలో రెండు, మూడు అభివృద్ధి పనులు చేయడం తప్ప, వేరేవిధమైన అలవాట్లు, విధానాలు మాకు లేవు. కావాలంటే మీరు ఎంక్వైరీ చేసుకోవచ్చు. ప్రత్యేకంగా ఒక కమిటి వేసి తెలుసుకోవచ్చని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈనాడు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద లాభం చూసుకొనో, లేక, ఏదో చేసుకొనో, నా జీవన విధానాన్ని గడుపుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నాకు లేదని మనవి చేస్తున్నాను. ఒక మంచి రైతు కుటుంబం నుండి వచ్చాను. ఈనాడు నేను రాజకీయాల్లో లేకపోతే, ఇక్కడ ఉండే అవకాశం రాకపోతే, నేను వెళ్లి నాగలి పట్టి, పొలం దున్ని, వ్యవసాయం చేసుకొనే జీవన విధానాన్ని సాగిస్తుండేవాణ్ణి. అంతేకానీ, మీ లాగా ఇటువంటి పరిస్థితి చేసి హీనమైన, దుర్భరపరిస్థితి నాకు భగవంతుడు నా అదృ ష్టం కొద్ది కలుగజేయలేదు. ఉన్నతమైన రైతు కుటుంబంలో నాకు జన్మ ఇవ్వడం జరిగింది.

మ. 1.30

భగవంతుడు మంచి జన్మను ఒక మంచి కుటుంబంలో ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, నాకు ఉన్న గౌరవాన్ని కాపాడుకుంటూ నేను ముందుకు పోతున్నాను. పనికి ఆహార పథకంలో వేరే విధంగా ఏదో చేసే దుర్భర పరిస్థితి నాకు దైవం కలుగజేయలేదు. అటువంటి దానిలోకి వెళ్లే మనస్తత్వం నాకు లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఆ నాడు కాంగ్రెసు పార్టీనించి ఒక పిటిషను హైకోర్టులో వేయడం జరిగింది. క్లియర్‌గా అది ప్రజలు వేసింది కాదు. డైరెక్టుగా కాంగ్రెసు పార్టీ నించి నన్ను ఫిఫ్త్ రెస్పాండెంట్‌గా చేస్తూ, పిటిషనులో చేర్చి హైకోర్టులో వేయడం జరిగింది. హైకోర్టు బెంచి వారు పూర్తిగా అన్ని వివరాలనూ పరిశీలించారు. గౌరవ సభ్యులు ఎవరైతే పిటిషను వేశారో వారు కూడా మంచి లాయరును పెట్టడం జరిగింది. ఒక పెద్ద లాయరును పెట్టారు. నా మీద చేసిన ఎలిగేషనుకి అన్ని రకాలుగా వారికి ఉన్న సమాచారాన్ని అంతటినీ కుప్పలు తెప్పలుగా, బండిల్సు బండిల్సుగా పెట్టి, ఆ రోజు నన్ను రకరకాలుగా ఇరికించాలని ప్రయత్నం చేశారు. కోర్టులో గౌరవ జడ్జి గారు అన్ని రకాలుగా ఎవరైతే కాంగ్రెసు పార్టీ తరపున పిటిషను దాఖలు చేశారో వారిచ్చిన సమాచారాన్ని అంతటిని, క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని విధాలా పరిశీలించి, ఎక్కడా కూడా ఎటువంటి దాపరికం లేకుండా పరిశీలించిన తర్వాత, ఫైనల్‌గా హైకోర్టు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. నాకు ఎటువంటి సంబంధం లేదని హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చింది.

ఈనాడు మంత్రి గారు మాట్లాడుతూ ఎంక్వయిరీ చేస్తామని ఫైనల్‌గా చెప్పారు. హైకోర్టు సిటింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేస్తామని అన్నారు. అంటే హైకోర్టు బెంచే నా మీద ఏ విధమైన ఆరోపణా లేదని క్లియర్‌గా జడ్జిమెంటు ఇచ్చినపుడు ఈ రోజు గౌరవ సభ్యులు రామనారాయణరెడ్డి గారు ఆ విధంగా నా మీద ఎందుకు ఆరోపణ చేశారని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. నాకెప్పుడూ అటూ ఇటూ అనే మనస్తత్వం లేదు. అలాగే అవకాశాలను బట్టి వెళ్లే మనస్తత్వం కూడా లేదు. నాలుగు సార్లు

అసెంబ్లీలో శాసనసభ్యుడిగా, రెండు సార్లు పార్లమెంటు సభ్యుడిగా ప్రజల చేత ఎన్నుకోబడి ఇక్కడకు రావడం జరిగింది. నా వయసును గురించి మీరు ఆలోచన చేయండి. నేను 7 సార్లు ప్రజల చేత ఎన్నుకోబడ్డాను. నేనెప్పుడూ నీళ్లిస్తామని చెప్పి, ప్రాజెక్టులు కడతామని చెప్పి ప్రజలను మోసం చేసి, ఎన్నిక కాలేదు. నా మీద ఉన్న విశ్వాసం తో ప్రజలు నన్ను ఎన్నుకున్నారని తెలియజేస్తున్నాను. నేనెప్పుడూ పార్టీ మారిపోలేదు. టీడీపీలో ఒక గంట, కాంగ్రెసు పార్టీలో రెండు గంటలూ ఉండటం కూడా మనం కొంత మందిని చూశాము. మొన్న క్యాబినెట్ జరిగిన తర్వాత గౌరవ సభ్యురాలు రాజ్యలక్ష్మి గారు మంత్రి పదవిని తీసుకోకపోతే ఆమెను రెచ్చగొట్టి, ఆమె రాజీనామా చేస్తే ఆ పదవి తమకు దక్కుతుందని ప్రయత్నం చేసిన వారు కూడా ఉన్నారు. నేను రెండు సార్లు మంత్రిగా చేశాను. ఆనాడు ఎన్‌టి రామారావు గారు గానీ, చంద్రబాబు నాయుడు గారు గానీ వాళ్లకు వాళ్లే ఫోను చేసి, మంత్రి పదవి ఇచ్చారు. కాని నేను వారితో డ్రామాలు జరిపి గాని, అక్కడ ఇక్కడ జుబిల్ చేసి గాని, పదవులు తెచ్చుకోలేదు.

ఎంక్వయిరీలో జనార్దనరెడ్డి గారి పేరు ఇరికిస్తామని చెప్పారు. మరి పులివెందుల లో జరిగిన విషయాన్ని కూడా ...

(అంతరాయం)

MR.SPEAKER: Please Subbarayudu Garu, take your seat. I have called Ramnarayana Reddy. What is this? Ramnarayana Reddy Garu what is your personal explanation? Please be brief.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి (రాపూర్): అధ్యక్షా, గత రెండు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో దాదాపు వెయ్యికోట్ల రూపాయల విలువ గలిగిన బియ్యం కుంభకోణం జరిగింది. అది వాస్తవం. జరిగినటువంటి దానిలో ఆనాడు ప్రభుత్వంలో ఉన్నటువంటి చాలా మంది మీద ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు అన్నీ కూడా పత్రికలలో రావడం జరిగింది. ఆ వచ్చినటువంటి ప్రకటనలు, పత్రికలలో వచ్చిన మాటలనే నేను ఈ సభలో ప్రస్తావన చేశాను తప్ప, ఏదో స్వంతంగా కల్పించి ఎవరి మీదా చెప్పలేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో 47 మంది సభ్యులున్నారు. నేను ఆ 47 మంది మీద చెప్పలేదు. పత్రికలలో ఎవరి పేర్లు అయితే వచ్చాయో, రామకృష్ణయ్య గారి కమిటీ ఏ పేర్లు అయితే చెప్పిందో, అలాగే పత్రికలలో విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు, పోలీసు అధికారులు, డిఎస్‌పిలు ఎవరి పేర్లు ప్రస్తావించారో వారి పేర్లే నేను ప్రస్తావన చేశాను. అంతే తప్ప, ప్రత్యేకించి నేను స్వంతంగా ఎవరి పేర్లూ చెప్పలేదు.

ఈ సందర్భంగా ఒక విషయం తమ దృష్టికి తెస్తున్నాను. పాపం, సుబ్బారాయుడు గారు చాలా ఆవేదనతో చెప్పారు. ఆయన పాపం ఈ రాష్ట్ర మంత్రి వర్గం గురించి కూడా చెప్పారు. అధ్యక్షా, నేను కూడా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో ఎవరు మంత్రిగా ఉండాలో ఎవరు ఉండకూడదో అనే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి ఉంటుంది. పూర్తిగా ఆయన ఇష్టానుసారంగా ఇచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంలో ఆయనను వత్తిడి చేయడం గాని, మెప్పు పొందడానికి ప్రయత్నం చేయడం గాని ఎక్కడా జరిగింది లేదు. అధ్యక్షా, ఒక్కసారి వెనక్కి తిరిగి ఆలోచన చేయండి. ఎన్‌టి రామారావు గారిని చెప్పులతో కొట్టి అవమానం చేసింది ఎవరు?

(అంతరాయం)

MR.SPEAKER: No more on this. Nothing goes on record. రామనారాయణ రెడ్డి గారూ, సుబ్బారాయుడు గారూ మీరు కూర్చోండి. Now we have to close this. Members are requested to take their seats. Subbaryudu Garu, please take your seat. Ramnarayna Reddy Garu, no more personal explanations. What is this? Please take your seat. This is bad. I am not allowing anymore. Government Bill has to be

taken up. I am taking up the Government Bill. It has been pending for a while. It is to be cleared. Subbarayudu Garu, I am not allowing. I am not allowing any more. Nobody will get an opportunity. I am getting on to the Government Bill. We have to take up the Statutory Resolution. I cannot allow personal explanations like this in the Question Hour. Definitely, I am going to review the question hour and zero hour and I will announce my decision shortly. Other wise, we cannot function like this. There are so many issues to be discussed here. I am sorry. It is unfortunate. No, I am not allowing anybody on this.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 1.38 p.m. to meet again at 8.30 a.m. tomorrow, i.e. 7th July, 2004)